

మాగుంట సుబ్బరామి రెడ్డి

నిష్పక్షపాతం.. సత్యనిష్ఠ..
అంకితభావం..
ప్రజల మేలు కోసం చూపే తెగువ
పత్రికలకు అవశ్యం.

# ఆంధ్రపత్రిక


స్వాతంత్ర్య సమరానికి అక్షరాయుధాలు అందించిన ఏకైక దినపత్రిక - స్థాపితం 1914

విజయవాడ సంపుటి : 60 సంచిక : 248 • పేజీలు : 8 • శుక్రవారం 31 మే 2024 • వెల : రూ. 5.00 Published from : Vijayawada | Visakhapatnam | Srikakulam | Rajahmundry | Kurnool | Guntur | Ongole | Nellore Tirupati


## జమ్ము-కశ్మీర్‌లో ఘోర ప్రమాదం

- 150 అడుగుల లోయలో పడిపోయిన బస్సు..!
- 22 మంది మృతి, 40 మందికి తీవ్ర గాయాలు
- రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, ప్రధాని మోదీ దిగ్భ్రాంతి



7లో

## టోల్ ఛార్జీల బాదుడు తప్పదు

- ఐదు నుండి ఏడు శాతం పెంచడానికి కసరత్తు
- జూన్ నెలలోనే సిద్ధంగా ఉన్న మోదీ సర్కార్



న్యూఢిల్లీ,మే 30 : దేశంలో రోడ్ల కనెక్టివిటీని బాగా పెంచామని, జాతీయరహదారులను విస్తరించామని బిజెపి పదేపదే మిగతా 7లో

## ఇండియా కూటమిదే అధికారం

- ఫలితాలు రాగానే 48 గంటల్లో ప్రధానిని తేల్చేస్తాం..
- కాంగ్రెస్ నాయకుడు జైరామ్ రమేశ్ వెల్లడి



7లో

# ముగిసిన ఎన్నికల ప్రచారం

- దశాబ్దాల తరవాత పూర్తి మెజార్టీ ప్రభుత్వం
- ఆధ్యాత్మిక గురువు రవిదాస్ తనకు ప్రేరణ
- జూన్ 1న తుదిదశ పోలింగ్..అదేరోజు ఎగ్జిట్ పోల్స్..
- ప్రధాన ప్రచారాస్త్రంగా రాజ్యాంగం
- కీలకంగా మారిన రిజర్వేషన్ల అంశం
- పేద ప్రజల సంక్షేమం కోసం పనిచేయడానికి ఆయనే స్ఫూర్తిదాయం
- పేదల సంక్షేమమే మా ప్రభుత్వ ప్రధాన ప్రాధాన్యత
- కాంగ్రెస్, ఇండియా కూటమిపై ప్రధాని ఆరోపణలు
- సైన్యం గురించి ఇండియా కూటమి ఏనాడూ ఆలోచించలేదు
- పరిశ్రమలు, వ్యవసాయాన్ని కాంగ్రెస్ నాశనం చేసింది..







పంజాబ్ హోషియార్‌పూర్ ప్రచారంలో ప్రధాని మోదీ

చండీఘడ్,మే 30 : దశాబ్దాల తర్వాత కేంద్రంలో పూర్తి మెజారిటీతో ప్రభుత్వం ఏర్పాటుకు సమయం ఆసన్నమైందని ప్రధాని నరేంద్ర మోదీ ప్రకటించారు. ఆధ్యాత్మిక గురువు రవిదాస్‌ను స్మరిస్తూ పేద ప్రజల సంక్షేమం కోసం పనిచేయడానికి తనకు ఆయనే స్ఫూర్తిదాయకుడని మోదీ తెలిపారు. ఏడు దశల ఎన్నికల ప్రచారం ముగింపు రోజున ఒక ఎన్నికల ప్రచార మిగతా 7లో

# యథావిధిగా జవాన్ల నియామకం

- అగ్నివీర్ పథకం రద్దు చేస్తాం..
- ఒడిశాలో బీజెడీ, బీజేపీ కలిసే పనిచేస్తున్నాం
- నాపై 24 పరువు నష్టం,క్రిమినల్ కేసులు
- కాషాయ పార్టీకి వ్యతిరేకంగా పోరాడుతున్నాం
- రోజు కూలీని రూ.250 నుంచి రూ.400కి పెంచుతాం
- ఒడిషా ప్రచారంలో రాహుల్ గాంధీ వెల్లడి





భువనేశ్వర్,మే 30 : అగ్నివీర్ పథకంతో జవాన్లను మజ్దూర్‌గా ప్రధాని మోదీ మార్చారని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ అన్నారు. ఇండియా కూటమి అధికారంలోకి వస్తే.. ఈ అగ్నివీర్ పథకాన్ని రద్దు చేస్తామని, జవాన్లను మళ్లీ సైనికులుగా మారుస్తామని ఆయన మిగతా 7లో



## ప్రచారంలో మోదీ అనేక ఉల్లంఘనలు

- 421సార్లు మతపరమైన, విభజనవాద వ్యాఖ్యలు
- ధ్యానం చేస్తే జ్ఞానం రాదంటూ ఎద్దేవా
- జూన్ 4న ప్రత్యామ్నాయ ప్రభుత్వానికి తీర్పు
- మీడియా సమావేశంలో మల్లికార్జున ఖర్గే

న్యూఢిల్లీ,మే 30 : ప్రధాని నరేంద్ర మోదీ తన ప్రసంగాల్లో 421 సార్లు మతపర, విభజనవాద వ్యాఖ్యలు చేశారని కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే ఆరోపించారు. కులమతాల ఆధారంగా ఓట్లు అభ్యర్థించకూడదని ఎన్నికల సంఘం స్పష్టమైన ఆదేశాలు మిగతా 7లో

## మళ్లీ మాదే అధికారం

ఇదేరోజు అధికారంలోకి వచ్చాం

సీఎం జగన్ ఆసక్తికర ట్వీట్



అమరావతి, మే 30 (ఆంధ్రపత్రిక): 2019 ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికల్లో వైస్సార్సీపీ ప్రభంజనం సృష్టించిన విషయం మిగతా 7లో



## రాజధాని సామగ్రిని తరలించడం దారుణం..!

- ఎట్టకేలకు అడ్డుకున్న సిఆర్‌డిఏ అధికారులు..- గుత్తేదారు సంస్థకు నోటీసులు జారీ..

అమరావతి, మే 30 (ఆంధ్రపత్రిక): రాజధాని ప్రాంతం నుంచి నిర్మాణ సామగ్రి తరలింపు వ్యవహారంపై ఎట్టకేలకు సీఆర్‌డీఏ స్పందించింది. గురువారం అమరావతి నుంచి తరలిస్తున్న సామగ్రిని సీఆర్‌డీఏ అధికారులు అడ్డుకున్నారు. అమరావతిలోని తాళ్లాయిపాలెం మిగతా 7లో

## పిన్నెల్లి అనుచరులతో ప్రాణభయం



- దాడిలో గాయపడ్డ టిడిపి పోలింగ్ ఏజెంట్
- హైదరాబాద్‌లో చంద్రబాబును కలిసి వివరణ..

7లో

## సచివాలయంలో మంత్రుల ఛాంబర్ల ఖాళీ..

జీఏడీ ఆదేశాల ప్రకారం మంత్రులపై తగు చర్యలు




అమరావతి,మే 30 (ఆంధ్రపత్రిక): ఏపీలో సార్వత్రిక ఎన్నికల ఓట్ల లెక్కింపుకు రంగం సిద్ధమవుతోంది. వచ్చే నెల 4న ఓట్లు లెక్కించి ఫలితాలు ప్రకటిస్తారు. అయితే అనంతరం ఏర్పడే కొత్త ప్రభుత్వం కొలువు దీరేందుకు వీలుగా అధికారులు ఏర్పాట్లు మిగతా 7లో

## చల్లని కబురు..

- కేరళతో పాటు ఈశాన్యంలో నైరుతి ప్రవేశం
- కేరళలో మొదలైన వర్షాలు...14 జిల్లాల్లో ఎల్లో అలర్ట్
- వారంలోగా తెలుగు రాష్ట్రాల్లో ప్రవేశించే ఛాన్స్..
- నైరుతి రుతుపవనాలు కేరళను తాకినట్లు ఐఎండీ ప్రకటన



కేరళ, మే 30 : నైరుతి వచ్చేసింది. కేరళ తీరాన్ని గురువారం తాకింది. ఎండలతో అల్లాడుతున్న వేళ దేశ ప్రజలకు భారత వాతావరణ శాఖ చల్లటి వార్త అందించింది. నైరుతి రుతుపవనాలు గురువారం ఉదయం కేరళను తాకినట్లు ఐఎండీ అధికారికంగా ప్రకటించింది. కేరళ మిగతా 7లో

## పోస్టల్ బ్యాలెట్లపై ఈసీ స్పష్టత




- అటెస్టేషన్ ఉంటే సరిపోతుందని వెల్లడి
- వైసిపి అభ్యంతరాలు తోసిపుచ్చిన ఈసి

అమరావతి,మే 30 (ఆంధ్రపత్రిక): ఏపీలో పోస్టల్ బ్యాలెట్ల వ్యవహారంపై కేంద్ర ఎన్నికల సంఘం మరోమారు స్పష్టత ఇచ్చింది. 13ఏ ఫాంపై అటెస్టేషన్ అధికారి సంతకం మిగతా 7లో

## ఐపీఎస్ అధికారి ఏబీవికి భారీ ఊరట



- క్యాట్ ఉత్తర్వులను రద్దుచేయలేమన్న హైకోర్టు
- పోస్టింగ్ ఇవ్వాలంటూ సిఎస్‌కు హైకోర్టు వినతి
- సచివాలయంలో సీఎస్‌ని కలిసిన ఏబీ

అమరావతి,మే 30 (ఆంధ్రపత్రిక): సీనియర్ ఐపీఎస్ అధికారి ఏబీ వెంకటేశ్వరరావుకు హైకోర్టులో ఊరట లభించింది. కేంద్ర పరిపాలన ట్రిబ్యునల్ క్యాట్ ఉత్తర్వులను సస్పెండ్ చేసేందుకు ఉన్నత న్యాయస్థానం నిరాకరించింది. ఏబీవీ సస్పెన్షన్‌ను ఎత్తివేస్తూ మిగతా 7లో



## తెలంగాణ రాజముద్ర విడుదల వాయిదా

- మార్పులతో కొత్త లోగో తయారు చేసిన ప్రభుత్వం
- 2న విడుదల చేసేందుకు ఏర్పాట్లు
- చివరి నిముషంలో వాయిదా వేస్తూ ప్రకటన
- హడావిడి నిర్ణయం తీసుకోరాదని రేవంత్ ఆలోచన..

7లో

ఒరులేయవి యొనరించిన నరవర యప్రియము తన మనంబున కగు దా
నొరులకు నవి సేయకునికి పరాయణము పరమ ధర్మపథముల కెల్లన్

ఆంధ్రపత్రిక

వ్యవస్థాపకులు: దేశోద్ధారక విశ్వదాత శ్రీ కాశీనాథుని నాగేశ్వరరావు పంతులు

# జీవరాసులకు సవాళ్లు?

భస్మాసురుడు అనేవాడు అసలు చరిత్రలో ఉన్నాడో,లేడో అనే అంశం అలా ఉంచితే,వాడికి ప్రతినిధిగా మానవాళి సజీవంగా ఉంది. వాడి లక్షణాలను పుణికి పుచ్చుకొని, ప్రపంచాన్ని శాసించాలనుకుంటున్న మనిషి,తన మానసిక ప్రకృతికి తానే భస్మమైపోతున్నాడు.తనతోపాటు తన చుట్టూ ఉన్న ప్రకృతిని, కోట్ల జీవరాశులను భస్మం చేస్తున్నాడు.అందుకే, కంటికి కనిపించని కరోనా వంటి సూక్ష్మ జీవులు,మంకీ పాక్స్ వంటివి పుట్టుకొస్తున్నాయి.మనిషి స్థాయి, భవిత ఏంటో తెలియజేస్తున్నాయి.. భూకంపాలు, సునామీలు, బీభత్సమైన తుపానులు, ప్రకృతి వైపరీత్యాలన్నింటికీ మానవ తప్పిదాలే మూలం.ఈ భూమిపై కోట్లాది జీవరాసు లున్నాయి. అందులో మానవజాతి ఒకటి.మిగిలిన జీవులన్నీ తమపని తాము చేసుకుంటూ పోతున్నాయి. తమ బతుకులు తాము బతుకుతున్నాయి.కానీ,మనిషి ఒక్కడే వాటిని కుదురుగా ఉండనివ్వడం లేదు.తన అభివృద్ధి కోసం జీవరాశులను, ప్రకృతిని ధ్వంసం చేసుకుంటూ వెళ్తున్నాడు. తిరిగి ప్రకృతి కోపానికి తానే బలి అవుతున్నాడు.ఈ సమస్త సృష్టిలో జీవవైవిధ్యమే ఒక అందమైన అమరిక.కోట్ల జీవరాశుల్లో ఏ ప్రయోజనం లేనిది ఒక్కటీ ఉండదు. గడ్డిపరక నుంచి గద్ద దాక, తూతువుపిట్ట నుంచి తుమ్మ చెట్టుదాకా అన్నీ అవసరమైనవి.ప్రతిదానికి ఇంకో దానితో సంబంధం ఉంది. ఇవ్వన్నీ కలిసి,ఈ జీవవ్యవస్థ నడుస్తోంది. చెరువుల్లో ఉండే కీటకాలను తిని కప్పలు జీవిస్తాయి. ఆ కప్పలను తిని పాములు జీవిస్తాయి. ఆ పాములను తిని గద్దలు జీవిస్తాయి.గద్దలు చచ్చిపోయిన తర్వాత వాటిని క్రిములు తింటాయి. తిని పూరుకోవు.వాటిని భూమిలో కలిపేస్తాయి.అవి మొక్కలకు ఎరువుగా మారుతాయి.అవి మనిషిని,మనిషితో పాటు మిగిలిన జీవవ్యవస్థలను బతికిస్తాయి. ప్రతి జీవికి,ఇంకొక జీవితో ఇంత అవసరం, ఇంత అనుబంధం ఉంది. ఇదంతా ఒక గొలుసుకట్టు విధానం. ఈ జీవవైవిధ్యంలో ఉన్న సత్యాన్ని, అవసరాన్ని,అనుబంధాన్ని మనిషి మెల్లగా మరిచిపోతూ ఈ బంధాలను తెంచేస్తున్నాడు. ఈ కోట్ల జీవరాశుల్లో ఒక్క ప్రాణి నశించినా,దాని ప్రభావం మిగిలిన వాటిపై ఉంటుంది. వీటన్నింటిలో మనిషి జోక్యం ఎక్కువై పోతోంది.వీటి వినాశనానికి కారణమవుతున్నాడు.ప్రస్తుతం, ప్రతి ఏటా సుమారు 10,000 జీవరాశులు అంతరించి పోతున్నాయి.ఏ ఒక్క జీవి అంతరించినా,అది మానవ మనుగడకు ప్రశ్నగా మిగులుతోంది. జీవవైవిధ్యాన్ని క్షిద్రం చేస్తున్న సంధియుగంలో మనం ఉన్నాం. వీటన్నింటికీ కారణం మనిషిలో పెరిగిపోతున్న మితిమీరిన స్వార్థం. లక్షల సంవత్సరాల మనిషి మనుగడలో జీవనశైలి మారుతూ వస్తోంది.అనాగరికత నుంచి నవీన నాగరికత వైపు మనిషి పయనించాడు. ఆకులు అలములు తింటూ, చెట్టు బెరడ్లు కట్టుకొని, రాళ్లు కొట్టుకుంటూ, నిప్పును సృష్టించుకుంటూ జీవించిన దశ నుంచి అంతరిక్షంలో అడుగుపెట్టే వరకూ ఎదిగాడు.అంతటితో ఆగడం లేదు. అక్కడ కూడా మేడలు, మిద్దెలు కట్టాలనుకుంటున్నాడు.నేలవిడిచి సాము చేస్తున్నాడు. ఈ క్రమంలో, ఈ పరిణామంలో ఆధునిక జీవనశైలిలోకి వచ్చాడు. పరిశ్రమలు పేరుతో పర్యావరణ కాలుష్యం సృష్టించుకున్నాడు.దీంతో భూగోళం మొత్తం వేడెక్కిపోయింది. ఋతువులు మారిపోతున్నాయి. జీవవైవిధ్యం మొత్తం దెబ్బతిం టోంది.మహాజీవ వైవిధ్యాలున్న ప్రాంతాల్లో భారతదేశం ప్రధానమైన దేశం. సుమారు 45వేల వృక్ష జాతులు, 77వేల జంతుజాతులు ఒకప్పుడు ఉండేవి. వీటిల్లో పదిశాతం పైగా ప్రమాదంలో పడ్డాయి. అడవులు దాదాపు యాభై శాతం అంతరించిపోయాయి. నీటి వనరులు డెబ్భై శాతం కోల్పోయాం. పచ్చిక బైళ్ళు రూపుమాసిపోయాయి.వేట పేరుతో వన్యప్రాణులను చంపేస్తున్నాం. సముద్రతీ రాలన్నీ అతలాకుతలం అయిపోయాయి. పిచ్చుకలు, కాకులు, రాబందులు, ఖడ్గ మృగాల వంటి అరుదైన జాతుల మనుగడ ప్రమాదంలో ఉంది. ఇవ్వన్నీ జీవవైవి ధ్యానికి గొడ్డలిపెట్టులు.ఆరోగ్యానికి పునాదుల్లో ఒకటైన ఆహారం కాలుష్య కాసారమయ్యింది. ప్రకృతివ్యవసాయం నుంచి రసాయానికి వ్యవసాయంలోకి వచ్చాం. ఈ విధానంలో చేస్తున్న ఆహార ఉత్పత్తిలో మనిషికి శక్తి చేరడం లేదు. నిస్సత్తువ, నిస్సారంలోకి వెళ్తున్నాడు. "కొంతమంది కుర్రవాళ్ళు పుట్టుకతో వృద్ధులు", అని శ్రీశ్రీ అన్నట్లు, చిన్న వయస్సులోనే మనిషి వృద్ధుడవుతున్నాడు. రసాయన మందులతో ఉత్పత్తి చేసిన ఆహారం తింటూ, అనారోగ్యం పాలై, తాను కూడా మందులతోనే బతుకు సాగిస్తున్నాడు. ఒక్కమాటలో చెప్పా లంటే, ప్రకృతికి దూరమై, మందులకు దగ్గరయ్యాడు. మొన్నమొన్నటి వరకూ ప్రకృతి హితుడుగా ఉండే భారతీయుడు కూడా ప్రకృతిహతుడుగా మారిపోయాడు. జీవ వైవిధ్య సంరక్షణ అంశంగా ప్రతి సంవత్సరం అంతర్జాతీయ సదస్సులు జరుగు తూనే ఉన్నాయి. కానీ,ఆచరణలో వేడి పుంజు కోవడం లేదు.పర్యావరణ విధ్వంసం-జీవవైవిధ్యంలో ఎదుర్కొంటున్న సవాళ్లు చర్చనీయాంశాలుగానే మిగిలి పోతున్నాయి. కాలుష్యం, వాతావరణ మార్పులు, ఆవాసాల నష్టం మొదలైన అంశాలు ఇప్పటికే ముసాయిదా ప్రతిపాదనలో చేర్చారు. మానవజీవన పరిణామ క్రమంలో, ప్రగతి మాటున మహానగరాలు, నగరాలు,పట్టణాలు పూర్తిగా జీవవ్యతిరేక వాతావరణంలోకి వెళ్లిపోయాయి. ఆదివాసులు జీవించే కొండలు,కోనల్లోనే జీవవైవిధ్యం ఇంకా పది లంగా ఉంది. కనీసం, వాటినైనా పచ్చగా కాపాడు కుందాం. మిగిలిన దేశాలతో పోలిస్తే, భారతీయులు ప్రకృతిని ప్రేమిస్తారు. పూజిస్తారు. ఇంకా, ఇక్కడ జీవ వైవిధ్యానికి అనువైన భౌగోళిక పరిస్థితులు ఉన్నాయి. జీవవైవిధ్య సంరక్షణకు అంతర్జాతీయంగా అనేక ఒప్పందాలు కుదుర్చుకున్నారు. చట్టాలు చేసుకున్నారు. కానీ,అవి ఆశించిన స్థాయిలో అమలుకు నోచుకోవడం లేదు.ప్రభుత్వాలు క్షేత్రస్థా యిలో అమలయ్యే చర్యలు చేపట్టడం అత్యంత ఆవశ్యకం. జీవవైవిధ్యాన్ని మనిషి ఎంత కాపాడు కుంటే? అంత మనుగడ సాగిస్తాడు. లేకపోతే, మిగిలిన జీవుల్లా, వాడూ ఏదో ఒకనాడు అంతరిస్తాడు. అశోకుడు చెట్లు నాటించెను. వృక్షో రక్షతి రక్షితః.. అనే వాక్యాలు కాగితాలకే పరిమితం చెయ్యకుండా, జీవితాలకూ అన్వ యించుకుందాం. బతుకుదాం, బతికిద్దాం.

# స్వరకల్ప నాథుడు పాలగుమ్మి విశ్వనాథం



పదివేల పాటలకు సంగీతం సమకూర్చారు. పదిహేను వేల పాటలకు రాగాలు కూర్చారు. 'సరిగమపదనిస'లతో సంగీత సిరులు వెదజల్లారు. భారత ప్రథమ ప్రధాని పండిట్ జవహర్ లాల్ నెహ్రూకు తన గానం వినిపించి వారిని తన్మయుల్ని చేశారు. ఆకాశవాణి ఉపేంద్రునిగా కీర్తినార్జించారు. 'రాగ-అనురాగా'లకు ప్రతీకగా నిలిచారు పాలగుమ్మి విశ్వనాథం. విశ్వనాథం 1919 జూన్ 1న జన్మించారు. పశ్చిమ గోదావరి జిల్లా అత్తిలికి సమీపంలోని తిరుపతిపురం వీరి జన్మస్థలం. తల్లి సీతమ్మ, తండ్రి సుబ్రహ్మణ్యం. తల్లి సీతమ్మగారి పుట్టిల్లు తిరుపతిపురం. వీరిది సనాతన, సంప్రదాయ, సంపన్న కుటుంబం. వీరి తండ్రి మరణించటం, ఆస్తులను వారసులు ఆక్రమించటం, కుటుంబీకులు బీదవారుగా మారటం వీరి బాల్యంలోనే జరిగిపోయాయి. సీతమ్మ, సుబ్రహ్మణ్యంల సంతానమంతా చిన్నవాళ్ళు కావటం వల్ల నిలువనీడ లేని పరిస్థితి ఏర్పడింది. ఆ కుటుంబం అవస్థలు చూడలేక ఆదుకోవ టానికి ప్రయత్నించిన వారిని కూడా ఆస్తిని ఆక్రమించుకున్న వారసులు బెదిరించటంతో తల్లీపిల్లలు అనాథలుగా మారారు. గత్యంతరం లేని స్థితిలో పుట్టిలయిన తిరుపతిపురం చేరుకున్నారు. సీతమ్మ తండ్రి సంపన్నుల్లో సంపన్నుడు. అభాగ్యులుగా మారిన కూతురును చేరదీసే ప్రయత్నం చేయలేక పోవటంతో దిక్కు తోచని స్థితి ఏర్పడింది. సీతమ్మ పెద్ద కుమారుడు పద్మరాజు అప్పటికి హైస్కూలు విద్య చదువుతున్నారు. తండ్రి ద్వారా సంక్రమించిన ఆత్మాభిమానం పద్మరాజుకు మెండుగా ఉండేది. తాత ముత్తాతల ఇంటికి వెళ్లి అర్థించటానికి ఆ బాలుడు ఇష్టపడలేదు. సీతమ్మ తనకి మిగిలిన నగలు అమ్మి, అలా వచ్చిన సొమ్ముతో పిల్లల్ని పోషించింది. సీతమ్మ అయిదుగురి సంతానంలో విశ్వనాథం చివరివాడు కావటం వల్ల కుటుంబం యొక్క ఈతి బాధలు అర్థమయ్యేవి కావు. పెద్దన్న తమ్ముళ్ళను చదివించాలానే తాపత్రయంలో ఉండేవారు. ఆర్థిక ఇబ్బందుల నుంచి కుటుంబాన్ని బయట వేయటం కోసం బడి నుంచి వచ్చాక ఒకరి దగ్గర కుట్టుపని నేర్చుకొని, కొద్దిరోజుల తర్వాత వారిచ్చిన చిన్నపాటి మొత్తాలను తెచ్చి తల్లికి ఇచ్చి కుటుంబ పోషణలో చేదోడు వాదోడుగా ఉండటం వల్ల, విశ్వనాథంకు కుటుంబ పరిస్థితులు అంతగా అవగతమయ్యేవి కావు. అన్న పద్మరాజు రచనా వ్యాసంగంలోకి అడుగు పెట్టారని విన్న విశ్వనాథం తాను కూడా ఏదో రంగంలో కాలుమోపి కుటుంబ పోషణకు సహాయ పడటంతో పాటు, సమాజం చేత గుర్తింపు పొందాలని అభిప్రాయపడేవారు. బాల్యం నుంచి సంగీతప్రియుడు విశ్వనాథం. దానితోనే గుర్తింపు పొందాలనుకున్నారు. కాకినాడలోని మర్ల సూర్యనారాయణ మూర్తి, డా యస్. రామనాథన్ వద్ద కర్ణాటక సంగీతం నేర్చుకున్నారు. అటు తర్వాత మహామహోపాధ్యాయునిగా కీర్తింపబడిన ఈమని శంకరశాస్త్రి వద్ద చేరి ఆయనకీ ప్రియ శిష్యుడుగా మారి పరిణితి చెందారు. ఈమని శంకరశాస్త్రి శిష్యరికం వీరి జీవన గమనానికి, అభివృద్ధికి సోపానాలు వేసింది. ఒక సంగీత కళాకారునిగా గుర్తింపు తెచ్చింది. శంకర శాస్త్రికి మద్రాసు నుంచి పిలుపు రావటంతో, వారు విశ్వనాథాన్ని వెంటబెట్టుకొని బయలుదేరటం జరిగింది. జెమినీ స్టూడియోలో ఈమని వీణా వాయిద్యం హృద్యంగా వాయిస్తూ గడించు కొన్న అనుభవాలు విశ్వనాథం భావిజీవితానికి సరికొత్త బాటలు వేశాయి. వైణికుడిగా అవకాశాలు విశ్వనాథంకు అందిరాగా, ఆ తర్వాత సంగీత దర్శకునిగా గుర్తింపు పొందారు. ఒకవైపు సినీ పరిశ్రమ ద్వారా, మరో వైపు ప్రముఖ నర్తకులు ఉదయశంకర్ వాద్య బృందం ద్వారా విశ్వనాథం మంచి విద్వాంసునిగా గుర్తింపు పొందారు. వారి వీణా వాయిద్యం హృదయ తంత్రులను మీటేవని వారి అనుయాయులు చెపుతుండేవారు. సినిమాలకు సంగీతం అందిస్తూనే ఆకాశవాణిలో కూడా తన బాణీని వినిపించటం 1950లో ప్రారంభించారు. వారిలోని సంగీత ప్రతిభాపాటవాలను గుర్తించి విశ్వనాథంను ఆకాశవాణి సంగీత విద్వాంసునిగా చేర్చుకుంది. 1975లో ఆకాశవాణి సంగీత విద్వాంసునిగా నియమితులయ్యారు. అలా కొనసాగుతూనే 1970 నుంచి దూరదర్శన్ నుంచి కూడా తన గాత్రం వినిపించేవారు. 1979లో ఆకాశవాణి నుంచి పదవీవిరమణ చేశారు. శాస్త్రీయ సంగీతం ద్వారా గుర్తింపు పొందిన విశ్వనాథం లలిత సంగీతంలో కూడా ప్రతిభ కనబరచారు. అందుకు ఎంతో కృషి సల్పారు. మోహన, ఆనందభైరవి లాంటి 15 రాగాలతో మాత్రమే లలిత సంగీతాన్ని వినిపించాలని 1940 వరకు ఉన్న అభిప్రాయాన్ని తొలగించి, ఎన్నో రాగాలతో స్వరకల్పన చేసి శ్రోతలను మంత్రముగ్ధుల్ని చేశారు. మిశ్రమ రాగాల ద్వారా స్వరాలు సమకూర్చారు. తెలుగు నాట వారు స్వరపరచిన "అమ్మదొంగా! నిను చూడకుంటే బెంగ, రామచరణం, పంట నేల, గట్టు మీద తిరగలి, శివ పాదము నుంచ నేను శిలనై పోరాదా, భూదరమో, సాగరమో, నేల నవ్వుతుందా, గాలి పూల రాగమా, మనసాయెరా మాధవా, నారాయణ, నారాయణ వంటి అజరామమైన లలిత బాణీ లెన్నింటినో అందించారు. వంద పాటలకు సంగీతం సమకూర్చి, 15 వేల పాటలకు రాగాలు అమర్చిన విశ్వనాథం సంగీత ప్రతిభాపాటవాలు ఢిల్లీ వరకూ చేరాయి. భారత ప్రధాని నెహ్రూ వారిని ఢిల్లీ పిలిపించుకొని, విశ్వనాథం సంగీత దర్శకత్వం వహించిన "తరలి రావమ్మా మల్లీనమ్మా మల్లినే" లాంటి లలితగీతాలు విన్న నెహ్రూ ప్రశంసించారని వారి అనుయాయులు చెబుతారు. వీరు సంగీతం కూర్చిన 'జేజి మావయ్య పాటలు, రంగుల మబ్బుల గంటలు' బహుళ ప్రజాదరణ పొందాయి. సంగీతం సమకూర్చటంతోనే ఆయన సరిపెట్టుకోలేదు. ఎందరో గాయనీ గాయకులకు మార్గదర్శకంగా నిలిచి వారిలోని ప్రజ్ఞాపాటవాలను బయటకు తీశారు. మరెందరో వారికి ఏకలవ్య శిష్యులుగా తయారయ్యారు. తన పేరులోనే 'నాదం' పదాన్ని ఇముడ్చుకొని సంగీత శిఖరాలనధిరోహించిన విశ్వనాథం తెలుగు విశ్వవిద్యాలయం ప్రవేశపెట్టిన లలిత సంగీతం డిప్లమో కోర్సుకు వారు ప్రధాన సలహాదారునిగా వ్యవహరించారు. రాగ, అనురాగాలకు ప్రతీకగా నిలిచిన విశ్వనాథం 2012 అక్టోబరు 25న స్వర్గస్తులయ్యారు.

- దాసరి ఆళ్వారస్వామి

# ధూమపానం.. ఆరోగ్యానికి హానికరం



సొలనేసి కుటుంబానికి చెందిన ఒక చిన్న మొక్క ద్వారా తయారీ వల్ల పొగ విడుదల అవుతున్నందు వలన దీనికి 'పొగాకు' అనే పేరు వచ్చింది. దీని ఆకుల నుండి సిగరెట్లు, చుట్టలు తయారు చేస్తారు. దీనిని కొన్ని రకాల తాంబూలాలలో కూడా ఉపయో గిస్తున్నారు. క్రీస్తు పూర్వం 1400 ఏళ్ల నాడే పొగాకు వాడకం మొదలైంది. ఉత్తర, దక్షిణ అమెరికా ప్రాంతాల్లోని స్థానిక తెగల వారు పొగాకును దేవుని కానుకగా పరిగణించేవారు. వేడుకల్లో పొగ తాగేవారు. పొగాకు చుట్టల నుంచి వెలువడే ధూమ మేఘాల ద్వారా తమ ప్రార్థనలు భగవంతుని చేరుకుంటాయని వారు నమ్మేవారు. యూరోపియన్లు అమెరికాలో అడుగు పెట్టడం ప్రారంభ మయ్యాక క్రీస్తుశకం 16వ శతాబ్దం నాటికి పొగాకు క్రమంగా యూరోపియన్ దేశాలకు, ఆ తర్వాత శరవేగంగా ప్రపంచంలోని ఇతర ప్రాంతాలకు విస్తరించింది. బ్రిటిష్ వారి ద్వారా పొగాకు భారత దేశానికి చేరుకుంది. పొగాకు పరిచయం కావడానికి ముందు భారత దేశంలో ఎక్కువగా గంజాయి తోనే పొగ తాగేవారు. ఆధునిక వైద్య పద్ధతులు అందుబాటులోకి వచ్చిన తొలినాళ్లలో పొగాకును ఔషధంగా పరిగణించేవారు. సిగరెట్ల కంపెనీలు వైద్యులతో వ్యాపార ప్రకటనలు ప్రచారం చేసుకునేవి. 20వ శతాబ్దిలో సగానికి సగం కాలం ఇలాగే గడిచింది. పొగాకు వల్ల క్యాన్సర్ వంటి అనర్థాలు తలెత్తు తున్నట్లు గుర్తించిన తర్వాత పరిస్థితిలో మార్పు వచ్చింది. ప్రపంచ ఆరోగ్య సంస్థ సహా పలు అంతర్జాతీయ ఆరోగ్య సంస్థలు పొగాకు వ్యతిరేక ప్రచారం ప్రారంభించాయి. పలు ప్రభుత్వాలు కూడా పొగాకు వాడకంపై ఆంక్షలు అమలులోకి తెచ్చాయి. బొలీవియా మరియు పెరూ పొగాకు జన్మస్థలంగా పరిగణించ బడతాయి. క్రిస్టోఫర్ కొలంబస్ యాత్రల ద్వారా ఐరోపాకు తీసుకు రాబడినట్లు, అలా పొగాకు సాగు క్రమంగా ఉత్తర అమెరికా, చైనా, భారతదేశం, పూర్వ యుఎస్ ఎస్ఆర్ భూభాగంలో, ట్రాన్స్‌కా కాసియా, ఉజ్బెకిస్తాన్, కజకిస్తాన్, మోల్డోవా, ఉక్రెయిన్, క్రిమియా మరియు క్రాస్నోదర్ భూభాగంలో పెంచడం క్రమానుగతంగా జరిగాయి.ప్రపంచ పొగాకు వ్యతిరేక దినోత్సవం మే 31న ప్రపంచ వ్యాప్తంగా ప్రతి ఏట నిర్వహిస్తారు. పొగాకు వినియోగం వల్ల ఎదురయ్యే అనర్థాలను వివరించేందుకు ప్రపంచ ఆరోగ్య సంస్థ 1988 నుంచి ఈ పొగాకు వ్యతిరేక దినోత్సవం నిర్వహిస్తోంది.ప్రపంచ వ్యాప్తంగా 110 కోట్ల మంది పొగ తాగుతున్నారని, ఏటా పొగాకు కారణంగా 70లక్షల మంది మరణిస్తున్నారని ప్రపంచ ఆరోగ్య సంస్థ చెబుతోంది.1987లో ప్రపంచ ఆరోగ్య సంస్థ నిర్వహించిన సమావేశంలో 1988, ఏప్రిల్ 7న ధూమపాన రహిత దినోత్సవంగా పిలుపు నిచ్చింది. ప్రపంచ వ్యాప్తంగా పొగాకు వినియోగ దారులను ఏప్రిల్ 7వ తేదీన 24 గంటలపాటు పొగాకు ఉత్పత్తులను వాడకుండా ఉండమని కోరింది. దానిని అనుసరించి 1988లో జరిగిన సమావేశంలో ప్రతి సంవత్సరం మే 31న ప్రపంచ పొగాకు వ్యతిరేక దినోత్సవం జరుపుకోవాలని ప్రకటించింది. ప్రపంచంలోనే అత్యధిక శాతం కిరిబాటి దీవిలో మూడులో రెండొంతుల మంది మగవాళ్లు ధూమపానానికి అలవాటు పడ్డారు. మూడొంతుల మంది ఆడవాళ్లు కూడా పొగ తాగుతున్నారు. యూరప్‌లోని మాంటెనెగ్రో దేశంలో 46శాతం మంది ప్రజలకు పొగతాగే అలవాటుంది. గ్రీస్‌లో 50శాతం మంది మగవాళ్లు, 35శాతం మంది ఆడవాళ్లు ధూమపానం చేస్తారు. ప్రపంచంలోనే అత్యధికంగా ఈస్ట్ తైమూర్‌లో 80శాతం మంది మగవాళ్లు పొగ తాగుతారు. కానీ 6శాతం మంది ఆడవాళ్లకు మాత్రమే ఆ అలవాటుంది. రష్యాలో 15ఏళ్లు పైబడిన మగవాళ్లలో 60శాతం మంది పొగ తాగుతున్నారు. 23శాతం మంది మహిళలకు ఆ అలవాటుంది. ఇక తక్కువగా పొగ తాగేవారు ఉండే దేశాలు...ఘనా, ఇథియోపియా, నైజీరియా, ఎరిత్రియా, పనామా... ఈ ఐదు దేశాలూ అతి తక్కువగా పొగ తాగే దేశాల జాబితాలో ముందు వరుసలో ఉన్నాయి. ఆఫ్రికాలో 14శాతం మంది మాత్రమే పొగ తాగుతారని ప్రపంచ ఆరోగ్య సంస్థ చెబుతోంది. ఇటీవలి కాలంలో అవగాహన కార్యక్రమాల ఫలితంగా భారత దేశంలో పొగతాగే వారి సంఖ్య 33.8 శాతం నుంచి 23 శాతానికి తగ్గినట్లు సర్వేలు వెల్లడిస్తున్నాయి. సిగరెట్లు, బీడీలు, సిగార్లు, హుక్కా వంటి ధూమపానం, గుట్కా నమలడం కోసం పొగాకును వివిధ రకాలుగా విక్రయిస్తారు. నికోటిన్ అనేది పొగాకులో ఉండే ప్రధాన విష పదార్థం. ఇది ధూమపానం వ్యసనానికి దారితీస్తుంది. పొగాకును ఏ రూపంలో తీసుకున్నా నష్టాలే అధికం. పొగాకు శరీర అవయవాలపై తీవ్ర ప్రభావాన్ని చూపిస్తుంది. ఊపిరి తిత్తులకు ముప్పు వాటిల్లి ఎంఫసియా, క్రానిక్ అబ్‌స్ట్రక్టివ్ ఫల్మనరీ డిసీజ్ లాంటి ప్రమాదకరమైన వ్యాధులు సోకుతాయి. మెదడులో రక్త ప్రసరణకు అంతరాయం ఏర్పడుతుంది. గొంతు కేన్సర్, గుండెపోటు వచ్చే అవకాశం ఉంది. అంతేకాకుండా పీల్చేవారికీ కూడా ప్రమాదమే. ప్రపంచ వ్యాప్తంగా అత్యధిక మరణాలకు కారణమవుతున్న కేన్సర్‌లు, గుండె జబ్బులు, నాన్-కమ్యూనికెబుల్ వ్యాధులు (ఎన్‌సిడిలు) వంటి దీర్ఘకాల శ్వాసకోశ వ్యాధులు ధూమపానం వలనే సంభవిస్తాయి. పొగాకు తాగేవారు శ్వాస సంబంధిత సమస్యలను కలిగి ఉంటారు ఎందుకంటే, పొగాకు ఊపిరి తిత్తులను పూర్తిగా ప్రమాదానికి గురి చేస్తుంది. అంతేకాకుండా, వీరిలో అధిక శ్లేష్మంతో కూడిన దగ్గు కూడా వస్తుంది. 80% కంటే ఎక్కువ ఊపిరితిత్తుల క్యాన్సర్ మరణాలకు ధూమపానం కారణమని తెలింది. సిగరెట్లలో 70కి పైగా హానికరమైన క్యాన్సర్ కలిగించే రసాయనాలు ఉంటాయి. ప్రస్తుత కోవిడ్ మహమ్మారి విజృంభిస్తున్న నేపథ్యంలో పొగ త్రాగడం చాలా వరకు తగ్గింది. పొగ తాగడం నేరుగా ఊపిరితిత్తుల పై ప్రభావం చూపే విషయం వల్ల భయం ప్రధాన కారణం అయి తే, లాక్ డౌన్ కట్టుదిట్టమైన చర్యల వల్ల షాపులు ఎక్కువ సమయం మూసి ఉండడం, ఇళ్లనుండి బయటికి వెళ్ళలేక పోవడం ధూమపానానికి ప్రతిబంధకాలుగా మారడం పొగాకు వాడకం తగ్గడానికి కొన్ని కారణాలు.

- రామ కిష్టయ్య సంగన భట్ల..

## స్వాతంత్ర్యోద్యమంలో జైలుకు వెళ్ళిన
# తొలి తెలుగు మహిళ దువ్వూరి సుబ్బమ్మ



శ్వేత జాతీయుల పాలనలో వారి అరాచకాలకు వ్యతిరేకంగా మహాత్మాగాంధీ ఇచ్చిన సందేశాలకు ప్రభావితమై ఎందరో వ్యక్తిగత ఇబ్బందులను అధిగమించి, బ్రిటీష్ పాలకులకు దేశం నుంచి వెళ్ల గొట్టాలనే ధృఢ సంకల్పంతో ముందుకు సాగారు. అలాంటి వారిలో, దువ్వూరి సుబ్బమ్మ గాంధీజీ ప్రశంసలు పొందిన వనిత. బ్రిటీష్ వారి బానిన సంకెళ్లను తెంచి భరత మాత దాస్య విముక్తి కోసం జరిగిన స్వతంత్ర పోరాటంలో ఎందరో మహిళలు స్ఫూర్తి దాయకంగా స్వాతంత్ర్యోద్య మంలో పాల్గొన్నారు. ఆ చారిత్రక ఉద్యమంలో పురుషులతో పాటు స్త్రీలు కూడా త్యాగాలకు సిద్ధ పడ్డారు. మహిళలు గడప దాటని కట్టుబాట్ల కాలంలో, భరతమాత దాస్య సంకెళ్లను తెంచేందుకు స్వతంత్ర పోరాటం చేస్తూ ఉద్యమానికి ఎందరో మహిళలు ఊపిరిగా నిలిచారు. అలనాటి మహిళలలో ప్రథమ వరసలో నిలిచే మహిళల్లో తొలి మహిళగాజైలుకు వెళ్ళిన ధీశాలి దువ్వూరి సుబ్బమ్మ. దేశ బాంధవి, సమాజ సేవకురాలు దువ్వూరి సుబ్బమ్మ 1880 - 31 మే, 1964) స్వాతంత్ర్యోద్య మంలో పాల్గొని జైలుకు వెళ్ళిన తొట్ట తొలి తెలుగు మహిళ. స్త్రీ జనోద్ధరణకు కృషి చేస్తూనే సహాయ నిరాకర ణోద్యమం, ఉప్పు సత్యాగ్రహం, క్విట్ ఇండియా ఉద్యమాల్లో ఆమె చురుకుగా పాల్గొన్నారు. రాజ మండ్రిలో స్త్రీలకు విద్య నేర్పించడం కోసం పాఠశాల, వసతిని ఏర్పాటు చేసారు. కాకినాడలో(1923) జరిగిన కాంగ్రెస్ సభలో సుబ్బమ్మ చేసిన సేవలకుగాను 'దేశ బాంధవి' అనే బిరుదు పొందారు. సుబ్బమ్మ తూర్పుగోదావరి జిల్లా రామచంద్రపురం మండలం ద్రాక్షారామం గ్రామంలో 1880 సంవత్సరం నవంబరు నెలలో మధ్యతరగతి వైదిక బ్రాహ్మణ కుటుంబంలో మల్లాది సుబ్బావ ధాని దంపతులకు జన్మించారు. దువ్వూరి వెంకయ్యతో బాల్య వివాహం జరగడం, భర్తను చిన్నతనంలోనే కోల్పోయి బాల్య వితంతువు కాగా, ఆ రోజుల ఆచారమును బట్టి ఆమెకు కేశములు తీసివేసినా, తలకు ముసుగు వేసినా, సంప్రదాయ కట్టుబాట్లను కాదని, వేషంకు సిగ్గు పడక, ఆధ్యాత్మిక చింతగల వారైనా, స్వాతంత్ర్య పోరాటంలోనికి పరుగులు తీసిన ధీశాలి. ఆమె ఎన్నో లాఠీ దెబ్బల కోర్చింది. జైలుకు పలుమార్లు వెళ్ళింది. సుబ్బమ్మ స్వాతంత్ర్యోద్యమంలో కాకినాడలో జరిగిన రాజకీయ సమావేశంలో పాల్గొని సంపూర్ణ స్వాతంత్ర్యాన్ని లక్ష్యంగా బలపరుస్తూ అనర్గళంగా ప్రసంగాలు చేశారు. 1922 లో సహాయ నిరాకరణోద్యమంలో ప్రముఖ పాత్ర వహించారు. ఉప్పు సత్యాగ్రహం, క్విట్ ఇండియా ఉద్యమాలలో పాల్గొన్నారు. ఒక సన్నివేశంలో ఈమెను ఆంగ్లేయులు నిర్బంధించి, క్షమాపణ చెబితే విడిచి పెడతామ నప్పుడు "నా కాలి గోరు కూడా అలా చేయదు" అని నిస్సంకోచంగా చెప్పిన ధైర్యవంతురాలు. సుబ్బమ్మ మహాత్మా గాంధీ ఆదేశాలపై ఖద్దరు ధరించారు. విరాళాలు సేకరించి స్త్రీలకు విద్య, నేర్పి, వసతి సౌకర్యాలు ఏర్పాటు చేశారు. రాజ మండ్రిలో సనాతన స్త్రీవిద్యాలయం అనే బాలికల పాఠశాలను స్థాపించారు. స్వాతంత్ర్యం వచ్చినప్పుడు ఈమె అందరికి మిఠాయిలు పంచారు. ఈమె 16 సంవత్సరాల పాటు ఏ.ఐ.సి. సి. సభ్యురాలిగా ఉన్నారు. కాకినాడలో 1923లో జరిగిన కాంగ్రేసు సభలో ఈమెకు 'దేశ బాంధవి' అనే గౌరవం ఇచ్చా రు. జవహర్ లాల్ నెహ్రూ మరణా నంతరం, 1964 మే 31న ఆమె పరమపదించారు.

# ప్రశాంత వాతావరణంలో ఎన్నికల కౌంటింగ్‌కు చర్యలు

## కౌంటింగ్ సెంటర్ చుట్టుపక్కల రెండు కిలోమీటర్ల మేర రెడ్ జోన్ గా పరిగణిస్తూ ఉత్తర్వులు -రెడ్ జోన్ పరిదిలో డ్రోన్‌లు ఎగురవేయటం నిషేధం -నిబంధనలు అతిక్రమించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటాం



**బాపట్ల మే 30 (ఆంధ్రపత్రిక) :** జూన్ 4 న సార్వత్రిక ఎన్నికల కౌంటింగ్ జరుగనున్న నేపథ్యంలో మంగళవారం జిల్లాలోని బాపట్ల ఇంజనీరింగ్ కళాశాల చుట్టూ రెండు కిలోమీటర్ల పరిధిలో రెడ్ జోన్ గా పరిగణిస్తూ జిల్లా కలెక్టర్ రంజిత్ బాషా ఐఏఎస్ ఉత్తర్వులు జారీచేయడం జరిగింది .ఆ ప్రదేశాలలో ప్రవేటు వ్యక్తులు, వివిధ రాజకీయ పార్టీలకు చెందిన వారు, ఇతరులు డ్రోన్లు ఎగరవేయటం నిషేధమని జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ తెలిపారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ జూన్ 4న జరుగనున్న సార్వత్రిక ఎన్నికల కౌంటింగ్ ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు ఇప్పటికే జిల్లాలో అనేక విధమైన ముందస్తు భద్రతాపరమైన చర్యలు తీసుకున్నామన్నారు. అందులో భాగంగానే ఓట్లు లెక్కింపు జరిగే బాపట్ల ఇంజనీరింగ్ కళాశాల ప్రాంగణం చుట్టూ రెండు కిలోమీటర్ల పరిధిని రెడ్ జోన్ గా పరిగణిస్తూ జిల్లా కలెక్టర్ ఉత్తర్వులు జారీచేయడం జరిగిందన్నారు. ఈ రెడ్ జోన్ పరిధిలో భద్రత కారణాల దృష్ట్యా డ్రోన్ లను ఎగరవేయడం నిషేధించమైనదని తెలిపారు. ఈ ఆజ్ఞలు ప్రతి ప్రైవేటు వ్యక్తికి, రాజకీయ నాయకులకి వర్తిస్తాయన్నారు. ఎవరైనా నిబంధనలు మీరి డ్రోన్ లను ఎగురవేస్తే సదరు డ్రోన్లను సీజ్ చేయటంతో పాటు ఎగురవేసిన వ్యక్తుల మీద క్రిమినల్ చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్పీ హెచ్చరించారు. ఎన్నికల కౌంటింగ్ ప్రశాంత వాతావరణంలో జరిగేందుకు జిల్లా ప్రజలు, రాజకీయ నాయకులు పోలీస్ శాఖకు సహకరించాలని ఎస్పీ కోరారు.

# రహదారులపై"పెట్రోల్ బంకులు" ప్రభుత్వ నిబంధనలు పాటిస్తున్నాయా!!

**కొరిశపాడు,మే30 (ఆంధ్రపత్రిక):** రాష్ట్రీయ రహదారి జాతీయరహదారులపై నిత్యం ప్రమాదాలు జరుగుతూ ఉంటాయి. ప్రమాదం జరిగినవెంటనే హాస్పిటల్ కి వెళ్లేముందు దగ్గరలో ఉన్న పెట్రోల్ బంకులలో ఉచితంగా ప్రథమ చికిత్స కు అవసరమైన ప్రథమచికిత్స కిట్లు ప్రతి పెట్రోల్ బంక్ లో ఉండాలని ప్రభుత్వ నిబంధనలు సూచిస్తున్నాయి. ప్రథమచికిత్సకు అవసరమైన దూది,బ్యాండేజ్ ఆయింట్మెంట్ పెయిన్ కిల్లర్ ప్రతి పెట్రోల్ బంకులలో ఎల్లప్పుడూ అందుబాటులో ఉంచాలని వీటితో పాటు రహదారులలో ప్రయాణించే ప్రయాణికులకు వాష్ రూమ్ లు పురుషులకి మహిళలకు ప్రత్యేకంగా ఉండాలని వినియోగించుకున్న వారు ఎలాంటి రుసుము చెల్లించనక్కర్లేదని ఉచితముగా మంచి నీటి వసతి కల్పించాలని వాహనాలకు టైర్లలో గాలి కూడా ఉచితముగా నింపాలని వీటికి దేనికీ రుసుము చెల్లించవలసిన అవసరం లేదని ప్రభుత్వ నిబంధనలు తెలియపరుస్తున్నాయి. ఈ వసతులు కల్పించవలసిన బాధ్యత పెట్రోల్ బంకు వారిదే దీనితోపాటు అగ్ని ప్రమాదాలు జరిగినప్పుడు ఫైర్ ఇంజన్ వచ్చేలోపు మంటలార్పడానికి కావాల్సిన సిలండర్లు కూడా అందుబాటులో ఉండాలని నిబంధనలు తెలియజేస్తున్నాయి ఏ పెట్రోల్ బంకు లో నైనా ఈ సేవలకు రుసుము అడిగిన ఈ వసతులు లేకున్నా pgportal.gov.in వెబ్ సైట్ కి ఫిర్యాదు చేయవచ్చు. ఈ ఫిర్యాదుగాని రుజువైనట్లయితే పెట్రోల్ బంక్ లైసెన్స్ రద్దు చేయవచ్చు. లేదా జరిమానా విధించవచ్చు. కాబట్టి వాహనదారులు ప్రయాణికులు పెట్రోల్ బంకులో ఈసేవలను ఎలాంటి రుసుము లేకుండా ఉచితముగా పొందవచ్చని ప్రభుత్వం నిబంధనలు తెలియపరుస్తున్నాయి.

# దర్శకరత్న దాసరి నారాయణరావుకు నివాళి



**బాపట్ల ,మే30 (ఆంధ్రపత్రిక):** చలనచిత్ర నిర్మాణంలో దర్శకుని పాత్ర ప్రాముఖ్యతల గురించి సామాన్య ప్రేక్షకునికి తెలియజేసిన ఘనత దాసరి నారాయణరావు ది అని మర్రి మల్యాద్రి రావు తెలియజేశారు.గురువారం సాహితీ భారతి ఆధ్వర్యంలో జరిగిన దాసరి నారాయణరావు ఏడవ వర్ధంతి సభకు సాహితీ భారతి ఉపాధ్యక్షులు మర్రి మాల్యాద్రి రావు అధ్యక్షత వహించారు. దాసరి నారాయణరావు తెలుగు సినిమా రంగంలో ఒక కొత్త ఒరవడిని సృష్టించారన్నారు .ముఖ్య అతిథిగా విచ్చేసిన ప్రజా కవి వైద్య విద్వాన్ డాక్టర్ శ్రీనివాసుల శ్రీనివాస్ మాట్లాడుతూ దాసరి నారాయణరావు చక్కటి సందేశాత్మక చిత్రాలు నిర్మించారన్నారు. దాసరి తన చిత్రాలలో ఎక్కడా అసభ్యత అశ్లీలతలకు తావివ్వక సభ్యత సంస్కార భరిత చిత్రాలను నిర్మించారు అన్నారు .సాహితీ భారతి అధ్యక్షులు రావూరి నరసింహ వర్మ మాట్లాడుతూ దాసరి 151 చిత్రాలకు దర్శకత్వం వహించి గిన్నిస్ బుక్ లో స్థానం సంపాదించారన్నారు. 53 చిత్రాలను నిర్మించారన్నారు. 250 చిత్రాలుకు పైగా కథ మాటలు పాటలు రచించారన్నారు .వారు రెండు జాతీయ చలనచిత్ర అవార్డులతో పాటు నాలుగు ఫిలింఫేర్ అవార్డులు, తొమ్మిది నంది అవార్డులతో సత్కరింపబడ్డారన్నారు. సాహితీ భారతి కోశాధికారి ఆదం షఫీ మాట్లాడుతూ దాసరి జననీ జన్మ భూమిశ్చ, రవివర్మకే అందని, ఆగదూ ఆగదు, గాలి వానలో వాన నీటిలో, ఇది తొలిరాత్రి, ఓ కాలమా, ఎవరు రాయగలరు వంటి అద్భుత గీతాలు రచించి తెలుగు సినీ సాహిత్యాన్ని సుసంపన్నం చేశారన్నారు .ఈ సభలో ఎం జాకబ్ కస్తూరి శ్రీనివాసరావు బొడ్డుపల్లి శ్రీరామ చంద్ర మూర్తి మున్నం మస్తాన్ రెడ్డి కీర్తి వెంకయ్య తదితరులు పాల్గొని దాసరి చిత్రపటానికి పూల మాలలు వేసి ఘన నివాళులర్పించారు.

# అవినీతి ఆరోపణలను ఎదుర్కొంటున్న చీఫ్ సెక్రటరీని ఎన్నికల విధుల నుండి తొలగించాలి

### - జన చైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు వల్లంరెడ్డి లక్ష్మణరెడ్డి




**గుంటూరు, మే 30 (ఆంధ్రపత్రిక):** ఎసైన్డ్ భూముల విషయంలో అవినీతి ఆరోపణలు ఎదుర్కొంటున్న రాష్ట్ర చీఫ్ సెక్రటరీ డాక్టర్ కె.ఎస్.జవహర్ రెడ్డిని ఎన్నికల విధుల నుండి తప్పించాలని జనచైతన్య వేదిక ఆంధ్రప్రదేశ్ కమిటీ ఎన్నికల కమిషన్ కు విజ్ఞప్తి చేసింది. ఈనెల 30వ తేదీ గుంటూరులోని జన చైతన్య వేదిక హాలులో వల్లంరెడ్డి లక్ష్మణ రెడ్డి తోపాటు ప్రోగ్రెసివ్ ఫోరమ్ కన్వీనర్ పి.వి. మల్లికా ర్జునరావు, అఖిల భారత పంచాయితీ పరిషత్ జాతీయ ఉపాధ్యక్షులు డాక్టర్ జాస్తి వీరాంజనేయులు తెలుగు భాషోద్యమ సమాఖ్య కన్వీనర్ డాక్టర్ వి. సింగారావు పాల్గొన్నారు. వల్లంరెడ్డి లక్ష్మణ రెడ్డి ప్రసంగిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఆరుగురు సీనియర్ ఐ.ఏ.ఎస్ అధికారులను విస్మరిస్తూ జూనియర్ గా ఉన్న కె.ఎస్ .జవహర్ రెడ్డిని చీఫ్ సెక్రటరీగా నియమించిందని పేర్కొన్నారు. ఓటర్ల జాబితాలో అవకతవకలు జరుగుతున్న, వృద్ధులకు పెన్షన్లు ఇంటి వద్ద ఇవ్వకుండా సచివాలయాలు, బ్యాంకుల చుట్టూ తిరగటానికి అవకాశం ఇవ్వడం, ఎసైన్డ్ భూముల వ్యవహారంలో అభియోగాలు ఎదుర్కోవడం వంటి కారణాల దృష్ట్యా జూన్ 4వ తేదీన ఎన్నికల కౌంటింగ్ సక్రమంగా జరగడం కోసం చీఫ్ సెక్రటరీ డాక్టర్ కె.ఎస్. జవహర్ రెడ్డిని ఎన్నికల విధులు నుండి తప్పించాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం ఎసైన్డ్ భూములను అమ్ముకోవటానికి అవకాశం కల్పించిన 596 జీవోను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. 1954 నుండి 2013 మధ్య 32 లక్షల ఎకరాల భూమిని పేదలు, దళితులకు ఎసైన్డ్ చేశారని ఈ భూములను రక్షించి, అభివృద్ధి చేసి, పేదల అభ్యున్నతికి తోడ్పాటును అందించాల్సిన రాష్ట్రప్రభుత్వం జీవో 596 ద్వారా లక్షలాది ఎకరాలు ఎసైన్డ్ భూమి అన్యాక్రాంతం కావటానికి దోహద పడిందన్నారు.

కేంద్ర ప్రభుత్వం భూ భాగోతాలపై సిబిఐ తో విచారణ జరిపించాలని లేదా ఆంధ్రప్రదేశ్ హైకోర్టు సిట్టింగ్ జడ్జితో విచారణ చేపట్టాలని కోరారు. ఎసైన్డ్ భూములకు హక్కు లు కల్పించ బోతున్నార నే విషయం ముందుగానే తెలుసుకున్న అవినీతిపరులైన అధికారులు, రాజకీయ నేతలు వేలాది ఎకరాలు కొనుగోలు చేశారని అన్నారు. ఒక అంచనా ప్రకారం 65 వేల ఎకరాల ఎసైన్డ్ భూమి పరాధీనమైందన్నారు. చీఫ్ మినిస్టర్ ఆఫీసులో ఉన్న ఒక ఉన్నతాధికారి కమీషన్ ద్వారా పొందిన వందలాది కోట్ల రూపాయలను వెచ్చించి, ఎసైన్డ్ భూముల్ని కొనుగోలు చేసినట్లు ఆరోపణలు వస్తున్న నేపథ్యంలో, రాష్ట్ర ప్రభుత్వం మౌనం వీడి, శ్వేత పత్రాన్ని విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

# నాగేంద్ర స్వామి పుట్ట హుండీ ఆదాయం 74 వేలు



**పొన్నూరు,మే30 (ఆంధ్రపత్రిక):** పొన్నూరు మండలం కట్టెంపూడి గ్రామం గుంటూరు రహదారి పై వేంచేసి ఉన్న శ్రీ నాగేంద్ర స్వామి (పుట్ట) దేవస్థానం హుండీ ఆదాయం రూ 74 వేలు ఆదాయం ఆదాయం వచ్చిందని ఆలయ మేనేజర్ మామిడాల శ్రీనివాసరావు ఒక ప్రకటనలో తెలియజేశారు. గత మూడు నెలల కాలంలో భక్తులు స్వామివారికి మొక్కుకొని హుండీలో సమర్పించిన కానుకల రూపంలో ఈ ఆదాయం వచ్చిందని పేర్కొన్నారు. దేవాదాయ శాఖ బాపట్ల వి శ్యామల పర్యవేక్షణలో రెండు హుండీలను లెక్కింపు జరిపినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ బోర్డు సభ్యులు అర్చకులు సిబ్బంది పాల్గొన్నారు.

# విద్యార్థులకు నీతి కథలు బోధనలు



**బాపట్ల ,మే30 (ఆంధ్రపత్రిక):** బాపట్ల జిల్లా కర్లపాలెం మండలం ఈరోజు కర్లపాలెం శాఖా గ్రంధాలయంలో విద్యార్థి విద్యార్థులకు ముందుగా నీతి కథలు జాతీయ నాయకుల జీవిత చరిత్ర లు మొదలగు పుస్తకాలు చదివించటం డ్రాయింగ్ కోకో మ్యూజికల్ చైర్స్ మొదలగు ఆటల పోటీలు నిర్వహించడం జరిగిందని గ్రంథాలయ అధికారిని టీవీ రమణమ్మ తెలియజేశారు .

# భక్త సమాజాల సామూహిక హనుమాన్ చాలీసా పారాయణం



**మైలవరం, మే 30: (ఆంధ్రపత్రిక):** ద్వారకా తిరుమలలోని శ్రీ వెంకటేశ్వర స్వామి వారి దేవస్థానానికి దత్తత దేవాలయమైన మైలవరంలో వేంచేసి ఉన్న శ్రీ వెంకటేశ్వరస్వామి వారి దేవాలయం ఆవరణలో ద్వారకాతిరుమల దేవస్థానం చైర్మెన్ ఎస్.వి. సుధాకరరావు, వంశపారపర్య ధర్మకర్త ఎస్వీ నివృతరావు అధ్వర్యంలో జూన్1వ తారీకు హనుమాన్ జయంతి సందర్భంగా జరుగుతున్న కార్యక్రమాలలో భాగంగా గురువారం నాడు హనుమాన్ చాలీసా పారాయణము జరిగింది.

ఈ కార్యక్రమంలో మైలవరం మరియు మైలవరం చుట్టు ప్రక్కల మండలాల నుండి 35 భక్త సమాజాలకు చెందిన సభ్యులు సుమారు 800 మంది భక్తులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఉమ్మడి కృష్ణాజిల్లా సభ్యులు వి.బాలాజీ ప్రసాద్, సుదాకరరెడ్డి పర్యవేక్షణలో దిగ్విజయంగా ముగించారు. భక్తులకు ద్వారక తిరుమల చైర్మెన్ ఎస్వీ సుధాకరరావు బోజన సదుపాయం కల్పించారు.

# సెయింట్ ఆన్స్ పాలిటెక్నిక్ కళాశాలలో ఘనంగా జాబ్ అచీవర్స్ డే వేడుకలు




**వేటపాలెం, మే 30 (ఆంధ్రపత్రిక):** సెయింట్ ఆన్స్ పాలిటెక్నిక్ చీరాల కళాశాలలో గురువారం పాలిటెక్నిక్ విద్యార్థులకు ఘనంగా జాబ్ అచీవర్స్ డే నిర్వహించారు. ఈ సందర్భంగా 2023-24 సంవత్సరంలో డిప్లమా ఫైనల్ ఇయర్ పూర్తి చేసుకున్న విద్యార్థులలో 73మందికి ప్రముఖ కంపెనీలైన వ్యలిఓయో ఫ్రిక్షన్ మెటీరియల్స్, గాడ్రెజ్ కన్స్యూమర్స్ ప్రైవేట్ లిమిటెడ్, హెచ్ ఎల్ మాండో, టీవీఎస్ సుందరం ఫార్చునర్స్ లిమిటెడ్, సూర్య ఎలక్ట్రానిక్స్, వివిధ సంస్థలకు ఎంపికయ్యారన్నారు. డిప్లొమాలో ఈసీఈ, ఈఈఈ, సివిల్, మెకానికల్ బ్రాంచీలకు చెందిన విద్యార్థినీ విద్యార్థులకు జాబ్ ఆఫర్ లెటర్స్ అందించడం జరిగిందని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె జగదీష్ బాబు తెలిపారు. ఉద్యోగాలు సాధించిన వారిలో కొందరికి అత్యధిక వార్షిక వేతనం 3,32,525/-, సరాసరి వార్షిక వేతనం 200000/- వరకు సాధించారన్నారు. వీరిలో కొందరు ఇప్పటికే ఉద్యోగాల్లో చేరారని తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిదిగా వ్యలియో ఫ్రిక్షన్ మెటీరియల్స్ హెచ్ఆర్ ఎగ్జిక్యూటివ్ పి ప్రకాష్ లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కళాశాల సెక్రటరీ వనమా రామకృష్ణారావు మాట్లాడుతూ తమ కళాశాలలో చదివే విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని ఉత్తమ ఉపాధ్యాయులచే ఉన్నత విద్యా బోధనతో పాటు, ఉద్యోగ అవకాశాలు పొందే విధంగా బోధన సరళిని ఏర్పాటు చేశామన్నారు. కళాశాలలో అత్యాధునిక ల్యాబరేటరీస్, ఏపీ స్కిల్ డెవలప్మెంట్ వారి సీమన్స్ సెంటర్ లలో విద్యార్థులు ప్రయోగాలు చేసే విధంగా అందుబాటులో ఉంచామన్నారు. తద్వారా విద్యార్థి బంగారు భవిష్యత్తును ఏర్పాటు చేసుకునే అవకాశం కల్పించామన్నారు. అనంతరం కరస్పాండెంట్ శ్రీమంతుల లక్ష్మణరావు మాట్లాడుతూ విద్యార్థుల పట్ల ప్రత్యేక శ్రద్ధ, అంకితభావం కనబరిచి వారి ఉన్నత భవిష్యత్తుకు కృషి చేసిన కళాశాల సిబ్బందిని అభినందించారు. కార్యక్రమంలో డిప్లమా డిప్యూటీ డైరెక్టర్ డాక్టర్ కె విజయభాస్కర్ రెడ్డి, డిపిఓ ఎన్ పూర్ణచంద్రరావు, తదితరులు పాల్గొన్నారు.

# శాంతి భద్రతలకు విఘాతం కలిగించే వారిపై కేసులు నమోదు: పెడన ఎస్ ఐ




**పెడన ,మే30 (ఆంధ్రపత్రిక):** పెడన పట్టణం పోలీస్ స్టేషన్ లో ఎస్ ఐ టి. సూర్య శ్రీనివాస్ బుధ వారం నాడు మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఎన్నికల కోడ్ సెక్షన్ 144 సీఆర్పీసి, పోలీస్ సెక్షన్ 30 అమల్లో ఉందని తెలిపారు. గ్రామాల్లో ఎవరైనా శాంతి భద్రతలకు విఘాతం కలిగించే వారిపై కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోబడతాయని హెచ్చరించారు.

# చౌరంపూడిలో 20 ఏళ్ళ తర్వాత పూర్వ విద్యార్థుల ఆత్మీయ కలయిక



**బంటుమిల్లి 30 మే (ఆంధ్రపత్రిక):** దాదాపు 20 ఏళ్ళ క్రితం 2004 - 05 సంవత్సరంలో పది పరీక్ష లు పూర్తి చేసుకొని అనంతరం వేర్వేరు గ్రామాల్లో మండలాల్లో జిల్లాలలో రాష్ట్రాలలో వివాహాలు చేసుకొని స్థిరపడ్డ బంటుమిల్లి మండలం చౌరంపూడి ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు అందరు బుధవారం పూర్వ విద్యార్థుల ఆత్మీయ కలయికలో పాల్గొని ఆనాటి మధుర స్మృతులు గుర్తు చేసుకొన్నారు. ఈ సందర్భంగా అప్పటి హెడ్ మాస్టర్ రాధా కృష్ణా కుమారికి అధ్యాపకులు రుక్మాంగద రెడ్డి, జల్లా అప్పారావు, లక్ష్మి నాంచారమ్మా, పద్మావతి, ఝన్సీ రాణి, వల్లబు ఏడుకొండలు, కొల్లాటి రామకృష్ణ, దాసరి నాంచారయ్య తదితరులకు ఘనంగా సన్మానం నిర్వహించడం జరిగింది.

కొస మెరుపు ఏంటంటే యిదే స్కూల్ లో విద్యార్థినిగా చదువుకొని, గొప్ప సంకల్పం తో యిదే స్కూల్ లో అధ్యాపకురాలిగా విధులు నిర్వహించిన ఒక టీచర్ ఈ విద్యార్థులకు పాఠాలు చెప్పి ఈ నాటి పూర్వ విద్యార్థుల ఆత్మీయ కలయికకు తన పిల్లల్ని తీసుకువచ్చి ఎంతో సంతోషం తో తన స్కూల్ ను తాను ఆడుకున్న ప్రాంగణం, తాను చదువు చెప్పిన విద్యార్థులను చూపించి హర్షం వ్యక్తం చేశారు.

# పెదతుమ్మిడి టు మల్లపరాజుగూడెం మెయిన్ మురుగు కాలవ పూడిక తీయుట పనులను ప్రారంభించిన మట్టా నాగబాబు



**బంటుమిల్లి 30 మే (ఆంధ్రపత్రిక):** ఎన్నో ఏళ్లుగా భ్రష్ట పడినటువంటి పెద్దతుమ్మిడి టు మల్లపరాజుగూడెం మెయిన్ మురుగు కాలువ డ్రైన్ పుడుకు పోవడంతో రైతులు చాలా కాలంగా ఇబ్బంది పడుతున్నారు. ఈ విషయాన్ని గ్రామ ప్రముఖులు మరియు హిమకర్ సి ఫుడ్స్ అధినేత అయినటువంటి మట్టా నాగబాబు దృష్టికి రైతులు తీసుకుని వెళ్ళగా వెనువెంటనే ఆ కాలువ పరిధిలో ఉన్నటువంటి రైతులతో మరియు చెరువు ఓనర్లతో మాట్లాడి చాలా కాలంగా ఉన్న ఈ సమస్యని వెనువెంటనే ఆ సమస్యను పరిష్కరించే దిశగా మాట్లాడారు. ఈరోజు మట్టా నాగబాబు ఆధ్వర్యంలో మరియు రైతుల సహకారాలతో ఈ పూడిక పనులకు కొబ్బరికాయ కొట్టి ప్రారంభించడం జరిగినది.

# జంక్ ఫుడ్స్ తిని అనారోగ్యాలకు గురి కావద్దు



**మైలవరం, మే 30: (ఆంధ్రపత్రిక):** వేసవి విజ్ఞాన శిబిరంలో భాగంగా మైలవరం శాఖ గ్రంధాలయం నందు గురువారం విద్యార్థిని, విద్యార్థులకు బొమ్మలాట, బాలల కథలు పుస్తకాలు చదివించి చెప్పిం చారు. అనంతరం వెల్వడం లోని శ్రీ లక్కిరెడ్డి పాపులమ్మ మెమోరియల్ జిల్లా పరిషత్ హై స్కూల్ భౌతికశాస్త్రం ఉపాధ్యాయులు జెడ్ నరసింహారెడ్డి మాట్లాడుతూ విద్యార్థులకు ఈరోజులో తినే ఆహారం (జంక్ ఫుడ్) వలన వచ్చు అనర్ధాలు మరియు వాటి వల్ల వచ్చు వ్యాధుల గురించి వివరించారు. ఈ కార్యక్రమ ంలో విద్యార్థిని, విద్యార్థులు పాఠకులు, గ్రంథాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# కౌంటింగ్ కేంద్రంలో అలజడులు సృష్టిస్తే జైలుకే...

### రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి



**మచిలీపట్నం ,మే 30 (ఆంధ్రపత్రిక):** కౌంటింగ్ కేంద్రం లో అలజడులు సృష్టిస్తే అరెస్టు చేసి జైలుకు పంపుతాం ఈసి. మచిలీపట్నం గురువారం ఆంధ్రప్రదేశ్ ఎన్నికల ప్రధాన అధికారి ముకేష్ కుమార్ మీనా కృష్ణా యూనివర్శిటీ లో స్ట్రాంగ్ రూమ్ లను పరిశీలించారు. ఎన్నికల ఏర్పాట్ల పై సంతృప్తి వ్యక్తం చేశారు.ఐతే జిల్లా ఎన్నికల అధికారి బాలాజీ ఇతర అధికారులకు కొన్ని సూచనలు చేశారు.కౌంటింగ్ కేంద్రంలో ఎవరైనా అలజడులు సృష్టిస్తే ఎన్నికల సంఘం ఎవరిని ఉపేక్షించేది లేదని అట్టి వారినీ అరెస్టు చేసి జైలుకు పంపిస్తామని స్ట్రాంగ్ హెచ్చరికలు జారీ చేశారు రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి.

# కౌంటింగ్ ఏర్పాట్లు సంతృప్తికరంగా ఉన్నాయి

## రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముఖేష్ కుమార్ మీనా



**మచిలీపట్నం ,మే 30, (ఆంధ్రపత్రిక) :** జిల్లాలో జూన్ 4న జరగనున్న ఓట్ల లెక్కింపుకు చేసిన ఏర్పాట్లన్నీ సంతృప్తికరంగా ఉన్నాయని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముఖేష్ కుమార్ మీనా పేర్కొన్నారు.గురువారం ఆయన ఓట్ల లెక్కింపు కేంద్రం కృష్ణా యూనివర్సిటీలోని మీడియా సెంటర్ లో జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ, జిల్లా ఎస్పీ అద్నాన్ నయీం అస్మీ లతో కలిసి పాత్రికేయుల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జూన్ 4వ తేదీన జరగబోవు కౌంటింగ్ కు సంబంధించి సదుపాయాలు, ఇంటర్నెట్ సౌకర్యం, బారికేడింగ్, సెక్యూరిటీ, సీసీటీవీల పనితీరు పట్ల సంతృప్తి వ్యక్తపరిచారు. కౌంటింగ్ హాల్లో ఓట్ల లెక్కింపు కోసం నియోజకవర్గాల వారీగా 14 టేబుల్ లను సక్రమంగా ఏర్పాటు చేశారన్నారు. స్ట్రాంగ్ రూమ్ వద్ద 24 గంటలు భద్రతా సిబ్బంది పర్యవేక్షణతో పాటు సీసీటీవీల పనితీరు సక్రమంగా ఉన్నట్లు తెలిపారు. ఓట్ల లెక్కింపు రోజున కౌంటింగ్ హాల్లో ఎవరైనా అవాంతరాలు లేదా గొడవలు చేసిన వారిని వెంటనే అరెస్టు చేసి జైలుకు పంపటం జరుగుతుందని హెచ్చరించారు. లెక్కింపు సమయంలో అభ్యర్థి లేదా వారి ఏజెంట్ నిబంధనలకు విరుద్ధంగా ప్రవర్తిస్తే వారిని కౌంటింగ్ హాల్ నుండి బయటకు పంపడం జరుగుతుందన్నారు.

కౌంటింగ్ కేంద్రం వెలుపల సైతం 144 సెక్షన్ అమల్లో ఉంటుందని, నిబంధనలను అతిక్రమించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. ఫలితాలు వెలువడిన అనంతరం ఎవరూ ఊరేగింపులు, ర్యాలీలు చేపట్టడానికి అనుమతులు లేవని, ఈ అంశాలపై జిల్లా ఎస్పీ ఇప్పటికే పలు సమావేశాల ద్వారా పోటీ చేసిన అభ్యర్థులకు అవగాహన కలిగించినట్లు గుర్తు చేశారు.ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ గీతాంజలి శర్మ, డిఆర్ఓ కె చంద్రశేఖర రావు ఇతర అధికారులు పాల్గొన్నారు.

# ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం గాంధీ నాగరాజన్ నిరాహారదీక్ష



**విజయవాడ పశ్చిమ,మే 30, (ఆంధ్రపత్రిక) :** ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించాలని కోరుతూ విజయవాడ పశ్చిమ నియోజకవర్గ పరిధిలోని భవానిపురం ఊర్మిళ నగర్ లోని గాంధిదేశం సోషల్ వెల్ఫేర్ ట్రస్ట్ వ్యవస్థాపకులు గాంధీ నాగరాజన్ గురువారం తన గాంధీ ఆశ్రమంలో నిరాహారదీక్ష చేశారు. జనవరి 30-1948 వ తారీఖున మహాత్మా గాంధీ ని అతిదారుణంగా గాడ్సే హత్య చేసిన ఈ తేదీన వివిధ రూపాలలో, కళ్ళకు గంతలతో ప్రతి నెల 30వ తేదీన గాంధీ నాగరాజన్ సత్యాగ్రహ పోరాటం చేస్తున్నారు. ఈ సందర్భంగా గాంధీ నాగరాజన్ విలేకరులతో మాట్లాడుతూ ఎన్నికల కమిషన్ కు మద్యాన్ని వెంటనే బ్యాన్ చేయమని, ముందస్తు జాగ్రత్తగా రౌడీషీటర్లని అరెస్టు చేయమని కోరినా పట్టించు కోలేదని ఆవేదన వ్యక్తం చేశారు.

ఎన్నికల కమిషన్ అంటే ఎన్నికల నిబంధనలు అమలు చేసి యావత్తు భారత దేశంలో అన్ని రాజకీయ పార్టీల నాయకులకు గడగడ లాడించిన మాజీ ఎన్నికల కమిషన్ టి ఎన్ శేషన్ గుర్తు వస్తారనీ,ఇప్పుడు వీళ్ళందరూ కమిషన్ ఏజెంట్లే అంటూ గాంధీ వ్యంగ్యాస్త్రాలు సంధించారు. కార్పొరేట్ పత్రిక వ్యవస్థ నశించాలని, అందుకై మనమందరం కృషి చెయ్యాలని ప్రజలకు ఈ నిరాహార దీక్షమూలం గా పిలుపునిస్తున్నానని చెప్పారు. బ్రతికితే దేశం కోసం - చస్తే దేశం కోసం అని గాంధీ నాగరాజన్ నినాదాలు చేశారు.

# మర్యాదపూర్వకంగా చంద్రబాబును కలిసిన బూరగడ్డ వేదవ్యాస్, బూరగడ్డ కిషన్ తేజ్....



**పెదన 30 మే (ఆంధ్రపత్రిక):** చంద్రబాబును కలిసిన పెదన మాజీ ఎం ఎల్ ఏ, మాజీ డిప్యూటీ స్పీకర్ బూరగడ్డ వేదవ్యాస్ టీడీపీ రాష్ట్ర కార్యదర్శి బూరగడ్డ కిషన్ తేజ్ తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు, నారా చంద్రబాబు నాయుడును హైదరాబాద్ లో వారి నివాసంలో బుధవారం మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వీరు ప్రస్తుత రాజకీయ అంశాలపై మాట్లాడుకున్నారు.

అలాగే మంచిలీపట్నం పార్లమెంట్ పరిధిలో కౌంటింగ్ కి సంబంధించి తీసుకుంటున్న జాగ్రత్తలు, అందుకు సంబంధించి జరుగుతున్న పనుల వివరాలు చంద్రబాబు అడిగి తెలుసుకోవటంతో పాటు, కొన్ని సలహాలు సూచనలు అందించారని బూరగడ్డ వేదవ్యాస్ మీడియాకి తెలిపారు.

# మండలంలో సిఐటియు ఆవిర్భావ దినోత్సవం




**ఆగిరిపల్లి, మే 30 (ఆంధ్రపత్రిక) :** ఆగిరిపల్లి మండలం లో ఈరోజు సిఐటియు 54 వ ఆవిర్భావ దినోత్సవం కార్మిక సంఘాల వారందరూ జరుపుకున్నారు. ఆగిరిపల్లి లో సిఐటియు కార్యాలయంలో ఆగిరిపల్లి మండల సిఐటియు కార్యదర్శి రాజులపాటి చంటి ఆధ్వర్యంలో 54వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఈ రోజు జెండా ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహిం చారు .ఈ సందర్భంగా చంటి మాట్లాడుతూ ఐక్యత పోరాటం నినాదం 1970 మే 30న ఏర్పడిన సిఐటియు దేశంలోనే అతిపెద్ద కార్మిక సంఘం కార్మిక హక్కుల పరిరక్షణకై ఉద్యమించే వేగుచుక్క అని, దేశంలో ఏ మూల ఏ కార్మికుడికైనా సమస్య ఉంటే స్పందించేది సిఐటియు మాత్రమే అని, ప్రభుత్వరంగ సంస్థల పరిరక్షణ, కనీస వేతనం అమలు, సమాన పనికి సమాన వేతనం, కార్మికులు తగ్గ ఫలితం వీటిపై సిఐటియు అనేక పోరాటాలు నిర్వహించిందని అలాగే ఇంకనూ కార్మికుల కోసం పోరాడుతుందని తెలిపారు . ఈ కార్యక్రమంలో మండల సిపిఎం నాయకులు చాకిరి శివ నాగరాజు, శుభాకర్, ఎస్ కే భాష, ముత్యాల నరేష్, జలసూత్రం రమేష్, సత్తు కోటేశ్వరరావు మొదలగు వారు పాల్గొన్నారు. అలాగే మండలంలోని నెక్కలం గొల్లగూడెం గ్రామంలో కుశలవ కంపెనీ వద్ద సిఐటియు కమిటీ ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరణ కార్యక్రమం జరిగింది.

ఈ కార్యక్రమానికి కుశలవ కంపెనీ గౌరవ అధ్యక్షుడు డివి కృష్ణ, ఏలూరు సిఐటియు కార్యదర్శి డివిన్విడి ప్రసాదు, జి రాజు, ఆర్ చంటి, కెవికె ప్రసాదు, మరియు శ్రీరామ మూర్తి మొదలగు వారు పాల్గొన్నారు.

# శాంతి భద్రతలపై ప్రజలకు అవగాహన



**ఆగిరిపల్లి, మే 30 (ఆంధ్రపత్రిక) :** ఆగిరిపల్లి మండలం ఈదర గ్రామంలో నూజివీడు గ్రామీణ సీఐ కె రామకృష్ణ ఆధ్వర్యంలో ప్రజలకు సార్వత్రిక ఎన్నికల ఓట్ల లెక్కింపు అనంతరం శాంతి భద్రతలపై ప్రజలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా రామకృష్ణ మాట్లాడుతూ ఎన్నికల ఓట్లు లెక్కింపు అనంతరం ఎటువంటి విఘాతం కలిగించవద్దని, ఫలితం అనేది ఏ పార్టీకి అనుకూలంగా వచ్చినా అందరూ సమయస్ఫూర్తితో వ్యవహరించాలని, లెక్కింపు అనంతరం నేరాలకు పాల్పడి కేసులతో జీవితాంతం ఇబ్బందులు పడవద్దు అని, గ్రామాలలో కూడా ప్రత్యేక నిఘా ఉంటుందని, లెక్కింపు అనంతరం 6 తేదీ వరకు విజయోత్సవాలు నిర్వహించేందుకు, బాణాసంచా కాల్చేందుకు అనుమతులు లేవని, 144వ సెక్షను అమలులో ఉన్నందున ప్రజలు గుముగూడి ఉండకూడదని తెలుపుతూ అలా కాని పక్షంలో ఎవరైనా హద్దు మీరితే ఏం మాత్రం ఉపేక్షించమని, కఠిన చర్యలు తీసుకుంటామని నూజివీడు గ్రామీణ సీఐ కె రామకృష్ణ హెచ్చరించారు.

ఈ అవగాహన కార్యక్రమంలో ఆగిరిపల్లి ఎస్సై సురేంద్ర కుమార్ మరియు వారి సిబ్బంది పాల్గొన్నారు .

### క్రైస్తవం ఓ మతం కాదు.... జీవన మార్గం....

**నూజివీడు,30 మే (ఆంధ్రపత్రిక):** చాట్రాయి మండలం పర్వతాపురం గ్రామానికి చెందిన కల్లేపల్లి రాజేష్ అనే యువకుడు గురువారం బైబిల్ ప్రచారంలో భాగంగా క్విజ్ పోటీలను నిర్వహించాడు. ఈ పోటీలలో గెలుపొందిన వారికి బహుమతులు కూడా అందిస్తున్నాడు. ద్వేషం, అసూయ వీడి ఎదుటివారిని ప్రేమించడమే బైబిల్ తత్వంగా ప్రచారం చేస్తున్నాడు. క్రైస్తవం ఒక మతం కాదని జీవన మార్గంగా గుర్తించాలన్నారు. ఇదే మార్గంలో ప్రపంచం పయనిస్తున్నట్లు చెప్పాడు.

# మిడ్ డే మీల్స్ సిబ్బందికి శిక్షణ

**నూజివీడు,30 మే (ఆంధ్రపత్రిక):** మండలంలోని ప్రభుత్వ పాఠశాలలో మధ్యాహ్న భోజన పథకాన్ని నిర్వహించు కుక్కు హెల్పర్స్ లకు మండల స్థాయిలో ఒకరోజు శిక్షణా కార్యక్రమం చిత్తపూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు చాట్రాయి మండల విద్యాశాఖ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగినది. శిక్షణ కార్యక్రమం తో పాటుగా సోమవారం నుండి శనివారం వరకు పాఠశాలలో పిల్లలకు వండి పెట్టే మెనూపై పోటీలను నిర్వహించడం జరిగినది ప్రభుత్వ పాఠశాలలో చేరిన విద్యార్థులకుమ ధ్యాహ్న భోజనంలో న్యూట్రిషన్ మైక్రోనెట్స్ కలిగిన భోజనాన్ని అందించాలని ఆశయంతో ఈశిక్షణ కార్యక్రమంలో తెలియజేయడం జరిగింది.ఈ ట్రైనింగ్ ప్రోగ్రాంలో చాట్రాయి మండలంలోని 7 హై స్కూల్, 7 ప్రైమరీ 49 ప్రైమరీ పాఠశాలలో పని చేస్తున్నటువంటి మధ్యాహ్న భోజన పథకం లో వంట చేసేటువంటి కుక్కలకు ఈ ట్రైనింగ్ ప్రోగ్రామ్ నిర్వహించడం జరిగింది.

ఈ శిక్షణ కార్యక్రమం కోఆర్డినేటర్ గా వ్యవహరించిన జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీ సిహెచ్ దామోదర్ రెడ్డి మాట్లాడుతూ పాఠశాలలకు వచ్చేటువంటి విద్యార్థులకు కార్బోహైడ్రేట్స్ ప్రోటీ న్స్ కొవ్వు విటమిన్స్ మినరల్స్ ఉండేటువంటి పదార్థాలను వివరిం చారు. శిక్షణా కార్యక్రమానికి చెల్లి జ్యోతిముసునూరు ఉన్నత పాఠ శాల ఎండిఎం నిర్వాహకురాలు వ్యవహరించగా, కార్యక్రమం లో ఏ వి వెంకటేశ్వరరావు, ఎంఈఓ కార్యాలయ ఎంఐఎస్ కోఆర్డినేటర్ దిలీప్ కుమార్ సిఆర్పీలు రమేషు రామారావు తదితరులు పాల్గొన్నా రని మండల విద్యాశాఖ అధికారి పిఎస్పీ బ్రహ్మచారి తెలియజేశారు.

### బంటుమిల్లి మండలంలో పోలీసుల కార్టన్ సెర్చ్...

**సరైన పత్రాలు లేని 16 ద్విచక్ర వాహనాల సీజ్**



**బంటుమిల్లి ,30 మే (ఆంధ్రపత్రిక):** కృష్ణాజిల్లా ఎస్పీ అద్నాన్ నయీమ్ అస్మి ఐపీఎస్ ఆదేశాల మేరకు బందరు డిఎస్పి అబ్దుల్ సుభాన్ పర్యవేక్షణలో పెడన సర్కిల్ ఇన్స్పెక్టర్ నాగేంద్ర ప్రసాద్, బంటుమిల్లి ఎస్ఐ జి . వాసు మరియు సర్కిల్ పరిధిలోని ఎస్ఐ లు మరియు సిబ్బంది కలసి బంటుమిల్లి మండలం అర్తమూరు గ్రామం లో ఈరోజు ఉదయం కార్డన్ సెర్చ్ నిర్వహించి సరైన పత్రములు లేని 16 వాహనములను సీజ్ చేశారు.

# ప్రియురాలని కిరతకంగా చంపిన ప్రియుడిది ముసునూరే నని నిర్ధారణ

**నూజివీడు,30 మే (ఆంధ్రపత్రిక):**ఏలూరు సత్రంపాడు సాయిబాబా టెంపుల్ వద్ద ప్రియురాలిని హతమార్చిన ప్రియుడు.. అనంతరం ప్రియుడు ఆత్మహత్యాయత్నం...ప్రియురాలు మృతి.. ప్రియుడు పరిస్థితి విషమం.. ఏలూరు జిల్లాప్రభుత్వ ఆసుపత్రికి తరలింపు.. వివరాలు సేకరిస్తున్న ఏలూరు త్రీ టౌన్ పోలీసులు. ప్రియుడు ముసునూరు మండలం ముసునూరు గ్రామానికి చెందిన వ్యక్తిగా గుర్తింపు.

# ఓట్ల లెక్కింపుకు సర్వం సిద్ధం

## జిల్లా ఎన్నికల అధికారి జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ



**మచిలీపట్నం ,మే 30, (ఆంధ్రపత్రిక) :**జిల్లాలో ఓట్ల లెక్కింపు కార్యక్రమానికి అన్ని ఏర్పాట్లు సిద్ధం చేశామని జిల్లా ఎన్నికల అధికారి జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ ఉన్నతాధికారులకు తెలిపారు. రాష్ట్రంలో వచ్చే నెల 4 వ తేదీన జరుగనున్న ఓట్ల లెక్కింపు కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించేందుకు చేస్తున్న ముందస్తు ఏర్పాట్లను న్యూ ఢిల్లీ నిర్వచన్ సదన్ నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సీనియర్ డిప్యూటీ ఎలక్షన్ కమిషనర్ నితీష్ వ్యాస్. భారత ఎన్నికల సంఘం మార్గదర్శకాలను పాటిస్తూ ఓట్ల లెక్కింపు కార్యక్రమానికి, త్వరితగతిన ఖచ్చితమైన ఫలితాల ప్రకటనకు, శాంతి భద్రతల పరిరక్షణకు నియోజకవర్గాల వారీగా ఇప్పటివరకు చేసిన ఏర్పాట్లను, తీసుకుంట్టున్న చర్యలను ఈ సమావేశంలో ఆయన సమీక్షించారు.రాష్ట్ర ఎన్నికల సంఘం కార్యాలయం నుండి రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముఖేష్ కుమార్ మీనా, స్టేట్ పోలీస్ నోడల్ ఆఫీసర్, అడిషనల్ డీజీ ఎస్. బాగ్చీ , అదనపు సీఈఓ ఎమ్ ఎన్ హరేంధిర ప్రసాద్ తోపాటు రాష్ట్రంలోని అన్ని నియోజకవర్గాల ఆర్వోలు, జిల్లా ఎన్నికల అధికారులు, పోలీస్ కమిషనర్లు, ఎస్పీలు వారి నియోజకవర్గాల నుండి ఈ వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా నుంచి నగరంలోని కలెక్టరేట్ విసీ హాల్ నుండి జిల్లా ఎన్నికల అధికారి మాట్లాడుతూ భారత ఎన్నికల సంఘం మార్గదర్శకాలు ప్రకారం ఓట్ల లెక్కింపు కోసం అన్ని సిద్ధం చేశామన్నారు. ఓట్ల లెక్కింపు కేంద్రమైన కృష్ణా విశ్వవిద్యాలయం వద్ద మూడంచెల భద్రత ఏర్పాట్లు చేశామన్నారు.కేంద్రంలో మీడియా సెంటర్, కమ్యూనికేషన్ రూము, పబ్లిక్ కమ్యూనికేషన్ రూము, వైద్య శిబిరాలు ఏర్పాటు చేశామన్నారు.అగ్నిప్రమాదాలు నివారించడానికి అన్ని భద్రత చర్యలు చేపట్టామన్నారు. ఓట్ల లెక్కింపు సిబ్బందికి మొదటి రాండమెంజేషన్ ద్వారా తొలి విడతగా శిక్షణ తరగతులు నిర్వహించామన్నారు. అలాగే వచ్చే జూన్ నెల 2వ తేదీన రెండవ సారి రాండమైజేషన్ చేసి రెండవ విడత శిక్షణ తరగతులు నిర్వహించేందుకు ప్రణాళిక రూపొందించామన్నారు.జిల్లాలో లూజు పెట్రోలు విక్రయాలు, బాణాసంచా విక్రయాలు, వాడకము లౌడ్ స్పీకర్లు, డ్రోన్ల వినియోగం నిషేధించామన్నారు.పోటీ చేస్తున్న అభ్యర్థులతో సమావేశం నిర్వహించి ఓట్ల లెక్కింపు కేంద్రంలో ఎన్ని టేబుళ్ళు ఉంటాయి, ఎంతమంది కౌంటింగ్ ఏజెంట్లు అవసరము, అక్కడ ఓట్ల లెక్కింపు ఎలా జరుగుతుంది, అనే విషయాలపైన అవగాహన కలిగించడంతోపాటు పాటించవలసిన నియమాలను వివరించామన్నారు. అన్ని నియోజకవర్గాల ఈవీఎంల ఓట్ల లెక్కింపు కార్యక్రమం సాయంత్రం 5 గంటలకు పూర్తవుతుందన్నారు.అలాగే అన్ని శాసనసభ నియోజకవర్గాల పోస్టల్ బ్యాలెట్ ల ఓట్ల లెక్కింపు మధ్యాహ్నం 3 గంటలకు పూర్తి అవుతుందన్నారు.పార్లమెంటు నియోజకవర్గం పోస్టల్ బ్యాలెట్ ల లెక్కింపు కార్యక్రమం సాయంత్రం 5 గంటలకు పూర్తవుతుందన్నారు.జిల్లా పోలీసు అధికారి అద్నాన్ నయీమ్ అస్మి మాట్లాడుతూ జిల్లాలో శాంతి భద్రతలు పరిరక్షించేందుకు గట్టి బందోబస్తు ఏర్పాట్లు చేశామన్నారు.ఎక్కడైనా గొడవలు అల్లర్లు జరిగితే తక్షణమే స్పందించి నియంత్రించేందుకు డ్రోన్లు, స్ట్రైకింగ్ ఫోర్సులు సిద్ధంగా ఉన్నాయన్నారు.ఈ వీడియో కాన్ఫరెన్స్ లో సంయుక్త కలెక్టర్ గన్నవరం నియోజకవర్గం రిటర్నింగ్ అధికారి గీతాంజలి శర్మ, డిఆర్ఓ కే చంద్రశేఖర రావు పెడన, అవనిగడ్డ, పెనమలూరు, పామర్రు, గుడివాడ, మచిలీపట్నం రిటర్నింగ్ అధికారులు పి వెంకటరమణ, జి బాలసుబ్రమణ్యం, శ్రీదేవి, పి పద్మావతి,ఎం వాణి తదితర ఎన్నికల అధికారులు పాల్గొన్నారు.

# సీఎం జగనన్న ప్రభుత్వంతోనే రాష్ట్ర సమగ్రాభివృద్ధి

## వైసీపీ సీనియర్ నాయకులు ఆకుల శ్రీనివాస్



**విజయవాడ పశ్చిమ, మే 30, (ఆంధ్రపత్రిక) :** ఆంధ్ర ప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి మే 30న తన పదవీకాలం ఐదేళ్లు సంపూర్ణంగా పూర్తి చేసుకున్నం దుకు వైసీపీ సీనియర్ నాయకులు ఆకుల శ్రీనివాస్ అభి నందనలు తెలిపారు. గతంలో వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి, తండ్రి వైఎస్ రాజశేఖరరెడ్డి ఇలాగే ఐదేళ్ల పదవీకాలం పూర్తి చేసుకున్నారన్నారు. ఈ మేరకు గురువారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. దేవుడి దయ, ప్రజలిచ్చిన చారిత్రాత్మక తీర్పుతో సరిగ్గా ఐదేళ్ల క్రితం ఇదే రోజన వైసీపీ అధికారంలోకి వచ్చిందని, కులం, మతం, ప్రాంతం, రాజకీ యాలు చూడకుండా ప్రతి కుటుంబానికీ మంచి చేసిందన్నారు. ప్రజలందరి దీవెనలతో మళ్లీ ఏర్పాటు కానున్న మన ప్రభుత్వం ఇదే మంచిని కొనసాగిస్తూ రాష్ట్ర సమగ్రాభివృద్ధి దిశగా మరిన్ని అడుగులు వేయాలని ఆకాంక్షించారు. ప్రత్యర్థులు ఎంతగా వేధించినా తొణకకుండా, బెణకకుండా ఐదేళ్లు పూర్తి చేసుకుని వైఎస్ జగన్‌మో హన్ రెడ్డి సగర్వంగా ప్రజల ముందు నిలబడ్డారలర్, అదే వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి భవిష్యత్తు విజయా నికి సంకేతంగా కనిపిస్తుందన్నారు.

# బంటుమిల్లిలో ఘనంగా 54వ సిఐటియు ఆవిర్భావ దినోత్సవం



**బంటుమిల్లి, మే 30, (ఆంధ్రపత్రిక) :** 54వ సిఐటియు ఆవిర్భావ దినోత్సవం కార్యక్రమం బంటుమిల్లి సిఐటియు ఆధ్వర్యంలో జరిగింది ముందుగా సిఐటియు జెండా ఆవిష్కరణ బిల్డింగ్ వర్కర్స్ యూని యన్ సీనియర్ నాయకులు గుత్తికొండ శ్రీనివాసరావు జెండా ఆవిష్కరణ చేశారు ఈ కార్యక్రమం ఉద్దేశించి సిఐటి యు మండల కార్యదర్శి మాజీ శివ శ్రీనివాసరావు మాట్లాడుతూ 1970 లో ఏర్పడిన సిఐటియు ఈరోజుకి లక్షలాది కార్మికులతో దేశంలోనే పెద్ద సంఘంగా ఏర్ప డిందని ఇప్పటివరకు కూడా కార్మికుల సమస్యలపై నికరంగా సమస్య పరిష్కారం అయ్యేంతవరకు పోరాడేది సిఐటియు ముందు బాగానే ఉందని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు గొల్ల శేషుబాబు కొమ్మలపాటి రవి రాజశేఖర్ శ్రీను ప్రభు మూర్తి రైతు సంఘం నాయకులు లంకదాసు అజయ్ ఘోస్ వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

# అల్లర్లు సృష్టిస్తే సాహించేది లేదు

## సమస్యాత్మక గ్రామాలపై ప్రత్యేక నిఘా నూజివీడు డీఎస్పీ లక్ష్మయ్య

**నూజివీడు,30 మే (ఆంధ్రపత్రిక):** ప్రజాస్వామ్యంలో ముఖ్యమైన ఎన్ని కల కౌంటింగ్ ప్రక్రియకు, శాంతి భద్రతలకు విఘాతం కలగ కుండా ప్రతి ఒక్కరూ విజయ వంతం చేయాలి. ఓట్ల లెక్కింపు 3 అనంతరం అనవసరంగా నేరా లకు పాల్పడి కేసులతో జీవి తాంతం ఇబ్బందులు పడొద్దు' అని నూజివీడు డీఎస్పీ జి. లక్ష్మయ్య సూచించారు. ఓట్ల లెక్కింపు ప్రక్రియ జూన్ 4న నిర్వ హించనున్న నేపథ్యంలో ఎక్కడ ఎటువంటి చిన్న ఘర్షణ చోటు చేసుకున్నా.. ఎవరైనా అసాంఘిక శక్తులు అల్లర్లకు పాల్పడే అవ కాశం ఉన్నా.. ఉక్కుపాదం మోపడానికి పోలీసులు సిద్ధంగా ఉన్నారన్నారు. ఎస్పీ ఆదేశాల మేరకు నూజివీడు సబ్ డివిజన్ లోని నూజివీడు, ఆగిరిపల్లి, ముసునూరు, చాట్రాయి, పెదపాడు, దెందులూరు, పెద వేగి, ఏలూరు రూరల్ పోలీస్ స్టేషన్ల పరి ధిలోని సీఐలు, ఎస్సైలు, ఏఎస్సైలతో పాటు పోలీసు సిబ్బంది కార్డన్ సెర్చ్ పేరుతో గ్రామాలను జల్లెడ పట్టామన్నారు. ఓట్ల లెక్కింపు నేపథ్యంలో డివిజన్లో చేప డుతున్న చర్యలపై 'న్యూస్టుడే' ముఖాము ఖిలో డీఎస్పీ పలు అంశాలను వెల్లడిం చారు. వివరాలు ఆయన మాటల్లోనే...

**గ్రామాల్లో ప్రత్యేక నిఘా:** సబ్ డివిజన్ లోని అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలోని గ్రామాల్లో ప్రత్యేక నిఘా పెట్టాం. సమస్యాత్మక గ్రామాల్లో పోలీస్ పికెట్ ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసు కుంటున్నాం. విజయోత్సవాలకు అనుమతుల్లేవు.ఓట్ల లెక్కింపు అనంతరం జూన్ 6వ తేదీ వరకు ఎవరు విజయోత్సవాలు,ర్యాలీలు, సంబరాలు చేసుకునేందుకు, 8309 సంచా కాల్చేందుకు అను మతులు లేవు. 144 సెక్షన్ అమలులో ఉన్నం దున ప్రజలు గుమికూడి ఉండకూడదు. నిబంధ నలు అతిక్రమిస్తే కేసులు నమోదు చేసి జైలుకు పంపిస్తాం. ఎవ రైనా ఘర్షణలు సృష్టించాలని చూస్తే సహించేది లేదు.నాయకులకు అవగాహన..నూజివీడు సబ్ డివిజన్ లోని పోలీస్ స్టేషన్ల పరిధిలో సమస్యాత్మక గ్రామాల్లోని నాయకులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాం. ఎన్నికల కమిషన్ నిబంధ నలు, వాటిని అతిక్రమిస్తే తీసుకునే చర్య లపై హెచ్చరికలు జారీ చేశాం.పత్రాలు లేని వాహనాలు సీజ్..డివిజన్ లోని మండలాల్లో విస్తృతంగా తనిఖీలు చేపట్టాం.

కార్డన్ సెర్చ్లు నిర్వ హించాం. సరైన పత్రాలు లేని ద్విచక్ర వాహనాలను, ఆటోలను సీజ్ చేస్తు న్నాం. ఇప్పటి వరకు 120 వాహనాలను సీజ్ చేశాం. అనుమానితుల బైండోవర్..పట్టణ శివారు ప్రాంతాలు, గ్రామీణ ప్రాంతాల్లో ఎవరైనా కొత్తగా అనుమా నంగా ఉన్న వారి వివరాలు సేకరి స్తున్నాం. అనుమానితులను బైండోవర్ చేస్తున్నాం. రౌడీషీటర్లు. పాత నేరస్థులపై ఎప్పటికప్పుడు నిఘా పెడు తున్నాం. డివిజన్ లో ఉన్న రౌడీ షీటర్లకు కౌన్సిలింగ్ ఇచ్చాం..

## పోస్టల్ బ్యాలెట్లను
# ఎస్కార్ట్‌ల సాయంతో తరలించాలి

### స్ట్రాంగ్ రూమ్‌లు, కౌంటింగ్ కేంద్రాలను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్



**విశాఖపట్టణం, మే 30 (ఆంధ్రపత్రిక):** పార్లమెంటు నియోజకవర్గ స్థానంలో పోలైన పోస్టల్ బ్యాలెట్లను జూన్ 02వ తేదీన పటిష్ట భద్రత నడుమ ఎస్కార్ట్‌ల సాయంతో మెయిన్ స్ట్రాంగ్ రూమ్‌కు తరలించాలని రెవెన్యూ, పోలీసు విభాగాల అధికారులను జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ డా.ఎ. మల్లికార్జున ఆదేశించారు. కమ్యు నికేషన్ ఇంజనీరింగ్ బిల్డింగ్ లో భద్రపరిచిన బ్యాలెట్లను ఈ.ఈ.ఈ. బ్లాక్ పరిధిలో ఏర్పాటు చేసిన పార్లమెంటు కౌంటింగ్ కేంద్రం సమీపం లోని మెయిన్ స్ట్రాంగ్ రూమ్‌కు తరలించాల్సి ఉంటుందని ఆ మేరకు ముందస్తు ఏర్పాట్లు చేసుకోవాలని సూచించారు. ఏయూ ఇంజనీ రింగ్ కళాశాల పరిధిలో ఏర్పాటు చేసిన ఈవీఎం, పోస్టల్ బ్యాలెట్ స్ట్రాంగ్ రూమ్‌లను జాయింట్ పోలీసు కమిషనర్ ఫక్కీరప్పతో కలిసి గురువారం ఆయన తనిఖీ చేశారు. అక్కడ భద్ర తా పరిస్థితులను గమనించారు. స్ట్రాంగ్ రూమ్లకు వేసిన సీళ్లను, అమర్చిన సీసీ టీవీలను పరిశీలించారు. పార్లమెంటు, అసెంబ్లీ నియోజకవర్గాలకు చెందిన స్ట్రాంగ్ రూమ్‌లను క్షుణ్నంగా పరిశీలించి అప్రమత్తంగా ఉండాలని ఆయా ఆర్వోలకు, ఏఆర్వోలకు సూచించారు.

**కౌంటింగ్ కేంద్రాల పరిశీలన:** జూన్ 04న ఓట్ల లెక్కింపు జరగనున్న నేపథ్యంలో ఏయూ పరిధిలో కౌంటింగ్ కేంద్రాల్లో జరుగుతున్న ఏర్పా ట్లను గురువారం జిల్లా కలెక్టర్ పరిశీలించారు. లెక్కింపు ప్రక్రియకు అనుగుణంగా వేసిన టేబుళ్లను, కుర్చీలను, కేంద్రంచు ట్టూరా వేసిన మెస్‌లను పరిశీలించారు. ప్రక్రియ సజావుగా జరిగేలా తగిన ఏర్పాట్లు ప్రణాళికాయుతంగా చేసుకోవాలని ఆయా నియోజక వర్గా ల ఆర్వోలకు సూచించారు.

**మీడియా సెంటర్లో ఏర్పాట్ల పరిశీలన:** సార్వత్రిక ఎన్నికల ఫలితాల వివరాలను ఎప్పటికప్పుడు మీడియాకు అందించేందుకు ఏయూ ఇంజనీరింగ్ కళాశాల పరిధిలోని నానో టెక్నాలజీ బిల్డింగ్లో ఏర్పాటు చేసిన మీడియా ఫెసిలిటేషన్ కేంద్రాన్ని కలెక్టర్ పరిశీలించారు. అక్కడ జరుగుతున్న ఏర్పాట్లను గమనించిన ఆయన ఎవరికీ ఎలాంటి అసౌకర్యం కలగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, పక్కా ఏర్పాట్లు చేయాలని డీఐపీఆర్వో ఎస్.వి. రమణకు సూచించారు. ఆర్వోల నుంచి వచ్చే సమాచారాన్ని డిస్‌ప్లే చేసేలా టీవీలను, మానిటర్లను ఏర్పాటు చేయాలని సూచించారు.

అలాగే మీడియా ప్రతినిధులను ఆయా కౌంటింగ్ కేంద్రాలకు బ్యాచ్‌ల వారీగా పోలీసుల సాయంతో తీసుకెళ్లాలని చెప్పారు. ఆయన వెంట జీవీఎంసీ ఏడీసీ కె.ఎస్. విశ్వనాథన్, ఆయా నియోజకవర్గాల ఆర్వోలు, పోలీసు అధికారులు తదితరులు ఉన్నారు.

## ఐక్య పోరాటాలతోనే
# ఉద్యమాలను ఉధృతం చేయాలి



**విశాఖపట్నం, మే 30 (ఆంధ్రపత్రిక):** కార్మిక ఐక్య పోరాటాలతోనే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలను తిప్పి కొట్టేందుకు ఉద్యమాలను మరింత ఉధృతం చేయాలని, స్టీల్ సిఐటియు ప్రధాన కార్యదర్శి యు రామస్వామి పిలుపునిచ్చారు. స్టీల్ సిఐటియు ఆధ్వర్యంలో 54వ సిఐటియు ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా స్టీల్ ప్లాంట్ ప్రధాన పరిపాలన భవనం ఎదుట జండాను గురువారం ఆవిష్కరించారు. అనంతరం జరిగిన సభలో యు రామస్వామి మాట్లాడుతూ, నాడు ప్రభుత్వానికి అనుకూలంగా పనిచేస్తున్న కార్మిక సంఘాలను, వ్యతిరేకిస్తూ కార్మిక ఐక్యత, పోరాట నినాదంతో 1970 మే 30 వ తారీఖున సిఐటియు ఆవిర్భావం జరిగిందన్నారు. నాటి నుండి నేటి వరకు అనేక ఉద్యమాలకు కేంద్ర బిందువుగా నిలచి ఉద్యమాలను ఉధృతం చేసిందని ఆయన వివరించారు. 1991లో నూతన ఆర్థిక పారిశ్రామిక విధానాలకు వ్యతిరేకంగా 23 సమ్మెలో సిఐటియు ప్రధాన భూమిక పోషించిందని ఆయన అన్నారు. వాటితో పోరాటాలను కొనసాగిస్తున్న సమయంలో నేటి బిజెపి ఆ ఐక్యతను భగ్నం చేస్తూ మతోన్మాతాన్ని రెచ్చగొట్టిందని ఆయన తీవ్రంగా విమర్శించారు. కనుక ఈ ప్రమాదాన్ని గమనించిన సిఐటియు కార్మిక వర్గ ఐక్యతతో పాటు, కార్మిక సంఘాలను ఐక్యం చేస్తూ పోరాటాలకు శ్రీకారం చుట్టిందని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. ఆ దిశగానే విశాఖ స్టీల్ ప్లాంట్ లో ఐక్య ఉద్యమాలను నిర్వహిస్తూ విశాఖ ఉక్కు ఉద్యమాన్ని ప్రభుత్వ రంగ పరిరక్షణ ఉద్యమంగా దేశవ్యాప్త ఉద్యమంగా మలచడానికి కృషి చేస్తున్నామని ఆయన వివరించారు. ఆ ప్రక్రియలో కార్మిక సంఘాలపై కార్మికుల విశ్వాసాన్ని కోల్పోగనివ్వకుండా ప్రతి సిఐటియు కార్యకర్త ఐక్యతకు ప్రాధాన్యత ఇస్తూ పోరాటాన్ని ఉధృతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. స్టీల్ సిఐటియు అధ్యక్షులు వైటి దాస్ మాట్లాడుతూ ఈ మతోన్మాద రాజకీయాలు పెరగడం ద్వారా కార్మిక హక్కులకు రక్షణ లేకుండా తిరిగి కార్మికులు బానిసత్వంలోకి నేడుతున్నారని ఆయన తీవ్రంగా విమర్శించారు. ఇదే సమయంలో ఉపాధి కల్పిస్తున్న ప్రభుత్వ రంగ పరిశ్రమలను ప్రైవేటు వారికి కట్టబెడుతున్నారని ఆయన వివరించారు. కనుక వీటికి వ్యతిరేకంగా జరుగుతున్న ఉద్యమాలలో కార్మిక వర్గం ఐక్యంగా నిలిచి పోరాటాలను ఉధృతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో స్టీల్ సిఐటియు నాయకులు బి అప్పారావు, పి శ్రీనివాసరాజు, కృష్ణమూర్తి, నీలకంఠం, బి ఎన్ మధుసూదన్, మొహిద్దిన్, లోకేష్, దుర్గాప్రసాద్, విడివి పూర్ణచంద్రరావు, వివి రమణ, బి సత్యనారాయణ, రాజు, వేణు, సూర్యనారాయణ తదితరులతో పాటు వివిధ విభాగాల అధ్యక్ష కార్యదర్శులు, కార్మికులు పాల్గొన్నారు.

# దుష్ట పరిపాలన పోయి ప్రజాపాలన రావాలి



**విజయవాడ, మే 30(ఆంధ్రపత్రిక):** గుణదల మేరీ మాత గుడి వద్ద తెలుగుదేశం పార్టీ గుంటూరు జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు వేమూరి మైనర్ బాబు తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి ఎస్సీ సెల్ దళితరత్న పరిశపోగు రాజేష్ ఆధ్వర్యంలో ఈ రాష్ట్రంలో దుష్ట పరిపాలన పోయి ప్రజాపాలన రావాలని తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు మాన్య నారా చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి కావాలని దళిత బడుగు బలహీన మైనా రిటీ వర్గాల వారికి అభివృద్ధి సంక్షేమానికి తోడ్పడాలని అలాగే లోకేష్ బాబు భారీ మెజార్టీతో గెలవాలని మొక్కు తీర్చుకుంటానికి విజయవాడ వచ్చిన గుంటూరు జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు వేమూరి మైనర్ బాబు మరియు వారి కమిటీ వారికి ఆహ్వానం పలికిన తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి దళిత రత్న పరిశపోగు రాజేష్ వారితోపాటు ప్రార్థనలో పాల్గొనీ మేరీ మాత విగ్రహం వద్ద కొవ్వొత్తులు వెలిగించి కొబ్బరికాయలు కొట్టి మోకాళ్ళ మీద ప్రదక్షణ చేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో గుంటూరు మంగళగిరి నియోజకవర్గంకు చెందిన వేమూరి మైనర్ బాబు గుంటూరు జిల్లా యస్సి సెల్ అధ్యక్షులు, పరిసిపోగు రాజేష్ రాష్ట్ర యస్సి సెల్ అధికారప్రతినిధి, ఈపూరి పెద్దబ్బాయ్ రాష్ట్ర యస్సి సెల్ కార్య నిర్వాహక కార్యదర్శి, కూచిపూడి రాజేష్ పెదకాకాని మండలం యస్సిసెల్ అధ్యక్షులు, రాచపూడి మరియాదాస్ పెదకాకాని మండలం యస్సి సెల్ కార్యదర్శి, యస్సి నాయకులు విజయబాబు, తెనాలి మాణిక్యం, అనూష మంగళగిరి నియోజకవర్గం యస్సి మహిళా నాయకురాలు, వేమూరి శ్రవణ్, కట్టేపోగు కిషోర్,వేమూరి ప్రణయ్, నరేష్,ప్రకాష్,మరియు తదితర యస్సి నాయకులు

## కమనీయం
# శ్రీ వరాహ లక్ష్మి నృసింహ స్వామి కళ్యాణం



**విశాఖపట్నం, మే 30 (ఆంధ్రపత్రిక):** శ్రీ వరాహలక్ష్మీనృసింహ స్వామి నిత్య కల్యాణం నేత్రపర్వంగా సాగింది. ఆర్జిత సేవల్లో భాగంగా ఉత్సవమూర్తి గోవిందరాజస్వామిని ఉభయ దేవేరులతో మండపంలో అధిష్టింపజేశారు. పాల్గొన్న భక్తుల, గోత్ర నామాలతో సంకల్పం చెప్పి పాంచరాత్రాగమశాస్త్రం విధా నంలో విశ్వక్సేనారాధన, పుణ్యాహవచనాలతో కార్యక్రమా నికి శ్రీకారం చుట్టారు. కంకణధారణ, నూతన యజ్ఞోపవీత సమర్పణ, జీలకర్ర, బెల్లం, మాంగళ్య ధారణ, తలంబ్రాల ప్రక్రియలను కమనీయంగా జరిపించారు. మంత్రపుష్పం, మంగళా శాసనాల తర్వాత భక్తులకు వేదాశీర్వచనాలు, శేషవస్త్రాలు, స్వామివారి ప్రసాదాలను అందజేశారు. నిత్య కళ్యాణం టికెట్లు ఆన్లైన్‌లో బుక్ చేసుకోవచ్చని ఆలయ ఈవో శ్రీనివాసమూర్తి తెలిపారు.

## జోన్ 2 ,3 పలు ప్రాంతాలకు
# తాగునీటికి అంతరాయం

**విశాఖపట్నం, మే 30 (ఆంధ్రపత్రిక):** మహా విశాఖపట్నం నగర పాలక సంస్థ తాగునీటి విభాగం నగర పరిధిలోని టీఎస్సార్ ప్రాగణంలోని కొమ్మాది పంపు హౌస్ కు సంబంధించి పంపుసెట్టు మరమ్మతులు పూర్తికానందున జోన్ 2 ,3 లలో పలు ప్రాంతాలకు 31 శుక్రవారం తాగునీటికి అంతరాయం ఏర్పడుతుందని జీవీఎంసీ పర్యవేక్షక ఇంజనీరు కెవిఎన్ రవి గురువారం తెలియజేశారు. రెండవ జోన్ పరిధిలోని 9, 10 వార్డులకు సంబంధించి అన్ని ప్రాంతాలకు, చిన గదిలి, పెదగదిలి, సూర్యతేజ నగర్, గాంధీ నగర్, బాలాజీ నగర్ , అన్న నగర్, పాత ఆరిలోవ, సాలిపేట, సాగర్ నగర్, గుడ్లవానిపాలెం, సుభాష్ నగర్, వివేకానంద నగర్, తాటి చెట్ల పాలెం, దసపల్లా లేఅవుట్, రాజీవ్ నగర్, రెడ్డిస్ కాలనీ, పెద్ద ఋషి కొండ, చిన్న రుషికొండ, ఎండాడ ఎస్సీ బీసీ కాలనీ, అలాగే 3వ జోన్ పరిధిలోని ఎంవిపి సెక్టార్ 1 నుండి 12 వార్డుల మొత్తం ప్రాంతాలకు తాగునీటికి అంతరాయం ఏర్పడుతుందని పర్యవేక్షక ఇంజనీరు తెలియజేశారు. దీని కారణంగా ఆయా ప్రాంతాలకు చెందిన ప్రజలకు తాగునీటి అసౌకర్యానికి చింతిస్తూ జీవీఎంసీ మంచినీటి సరఫరా విభాగం వారికి నగర ప్రజలు సహకరించాలని, అత్యవసరం అయిన ప్రదేశాలలో నీటి ట్యాంకర్ల ద్వారా నీటి సరఫరా చేయడం జరుగుతుందని ఆయన తెలిపారు.

# సిరామిక్‌లో గూడూరు
# విద్యార్థి స్టేట్ ఫస్ట్



**గూడూరు ఆంధ్రపత్రిక:** ఇటీవల రాష్ట్రలో జరిగిన ఎపి ఈ సెట్ (సిరామిక్) విభాగంలో గూడూరు రెండో పట్టణంలోని నరసింగరావు పేటకి చెందిన యాచెంద్ర 89 మార్కులు సాధించి రాష్ట్రంలో మొదటి ర్యాంకు సాధించారు. దీంతో కలశాల సిబ్బంది, తోటి విద్యార్థులు అభినందనలు తెలిపారు.

# వంట ఏజెన్సీలకు ఒకరోజు శిక్షణ కార్యక్రమం

### ఎంఈఓపి ప్రభాకర్ బాబు



**కలిదిండి మే 30 (ఆంధ్రపత్రిక ):** ఏలూరు జిల్లా కైకలూరు నియోజకవర్గం కలిదిండి మండలంలో వంట ఏజెన్సీలు శిక్షణ కార్యక్రమం, కలిదిండి మండలం, కలిదిండి ఉన్నత పాఠశాలలో గురువారం, మండలంలో ఉన్న వంట ఏజెన్సీలకు ఒకరోజు శిక్షణ కార్యక్రమం నిర్వహించడం జరిగిందని, ఈ శిక్షణ కార్యక్రమంలో ఎం ఈ ఓ పి ప్రభాకర్ బాబు మాట్లాడుతూ, సోమవారం నుండి శనివారం వరకు, ప్రతి పాఠశాలలో పిల్లలకు వండి పెట్టే నేను పై పోటీలను నిర్వహించడం జరిగినది, ప్రభుత్వ పాఠశాలల్లో చేరిన అందరి విద్యార్థిని విద్యార్థులకు మధ్యాహ్నం భోజనంలో, న్యూట్రిషన్, మరియు మైక్రోనెట్స్ కలిగిన నాణ్యత మైన భోజనాన్ని అందించాలని, వంట ఏజెన్సీలకు,తెలియజేయడం జరిగింది. ఈ శిక్షణ కార్యక్రమం నందు వివిధ పాఠశాలల, 65 మంది వంట ఏజెన్సీలు వారు హాజరైనారు. పాఠశాలలకు వచ్చేటువంటి విద్యార్థులకు, కార్బోహైడ్రేట్స్, ప్రోటీన్స్ కొవ్వు విటమిన్స్, మినరల్స్ ఉండేటువంటి, పదార్థాలు గురించి వివరించడం జరిగిందని, కలిదిండి మండల విద్యాశాఖ అధికారి ఎంఈఓ పి ప్రభాకర్ బాబు తెలియజేశారు.

# బిక్కిన కుటుంబాన్ని పరామర్శించిన హరీష్



**రాజోలు, మే 30 (ఆంధ్రపత్రిక):** ప్రముఖ వైద్యులు తాటిపాక మాజీ సర్పంచ్ బిక్కిన వీరస్వామి కుటుంబాన్ని అమలాపురం పార్లమెంట్ టిడిపి అభ్యర్థి గంటి హరీష్ మాథూర్ పరామర్శించారు. వైద్య రంగంలో ఎనలేని సేవలందించిన బిక్కిన వీరస్వామి లోటు భర్తీ చేయలేనిదని హరీష్ అన్నారు. ఇటీవల మరణించిన టిడిపి నాయకులు కడలి నాగేశ్వరరావు చిత్రపటానికి కూడా హరీష్ నివాళులర్పించారు. హరీష్ వెంట రాజోలు ఎంపీపీ కేత శ్రీనివాసరావు, తాటిపాక సర్పంచ్ కోటిపల్లి రత్నమాల,టిడిపి నాయకులు భూపతి రాజు సాయిబాబా రాజు, అడబాల యుగంధర్ ,గుబ్బల శ్రీనివాస్, ముప్పర్తి నాని, కాకి లక్ష్మణ్, చాగంటి స్వామి,అడబాల నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## ప్రకాశం కుటుంబ సభ్యులకు (సిబ్బందికి)
# మామిడి పండ్లు పంపిణీ



**విజయవాడ, మే 30 (ఆంధ్రపత్రిక):** ప్రకాశం ఇంజనీరింగ్ కాలేజీ కుటుంబ సహజత్వాన్ని మరోసారి చాటుకుంది. కాలేజీకి ఓగురు వద్ద ఉన్న మామిడి తోట నుండి గురువారం పండ్లు తెప్పించి సిబ్బందికి పంపిణీ చేసినట్లు కరెస్పాండెంట్ కంచర్ల రామయ్య ఒక ప్రకటనలో తెలిపారు. కౌలుదారులు యాజమాన్యానికి ఇచ్చిన వాటా పండ్లలో సిబ్బందికి ఇచ్చి కుటుంబ బాధ్యతను నెరవేర్చుకుందన్నారు. సంక్రాంతికి బట్టల పంపిణీ, అందరికీ ఆరోగ్య భీమా కల్పన, పోస్టల్ సుకన్య పథకం ప్రీమియం చెల్లింపు ఇలా ఎన్నో సౌకర్యాలను యాజమాన్యం సిబ్బందికి కల్పిస్తుంది. తమ కుటుంబ సభ్యులుగా యాజమాన్యం భావిస్తూ ఇటువంటి కార్యక్రమాలను దీర్ఘకాలంగా అమలు చేస్తున్నట్లు రామయ్య వివరించారు. భవిష్యత్తులో సైతం కాలేజీకి లభించే వాటిలో సిబ్బందికి ఇలాగే పంపిణీ చేస్తామని ఆయన పేర్కొన్నారు.

# ఐక్య పోరాటాల రథసారథి 'సీఐటీయూ'




**శ్రీకాళహస్తి , మే 30 (ఆంధ్రపత్రిక):** కార్మికుల ఐక్య పోరాటాల రథసారథి సిఐటియు అని ఆ సంఘం జిల్లా ఉపాధ్యక్షులు అంగేరి పుల్లయ్య అన్నారు. స్థానిక సీఐటీయూ కార్యాలయంలో గురువారం ఆ సంఘం 54వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కార్మిక జెండాను ఆవిష్కరించి కార్మికుల ఐక్యత వర్ధిల్లాలంటూ నినాదాలు చేశారు. అనంతరం పుల్లయ్య మాట్లాడుతూ 1970 మే 30న పశ్చిమ బెంగాల్ రాష్ట్రం కలకత్తా నగరం వేదికగా ఐక్య పోరాటం అనే నినాదంతో సిఐటియు ఏర్పడిందని గుర్తు చేశారు. కార్మిక వర్గం ఎదుర్కొంటున్న రోజువారి సమస్యలపై నికరంగా నిలబడి పోరాటం కొనసాగిస్తున్న ఏకైక సంఘం సీఐటీయూ అని కొనియాడారు. మోడీ పాలనలో కార్మిక హక్కులపై దాడి పెరిగిందనీ, 44 కేంద్ర కార్మిక చట్టాల్లో 29 చట్టాలను రద్దు చేసి, నాలుగు లేబర్ కోడ్ లను అమల్లోకి తెచ్చిందంటూ మండిపడ్డారు. భవన నిర్మాణ కార్మికులు, హమా లీలతో పాటు బీడీ, చేనేత పవర్ లూమ్ కార్మికుల సంక్షేమం కోసం ఉన్న అనేక స్కీములను, బీమా పథకాలు రద్దుచేసిన ఘనత మోడీ ప్రభుత్వానికే దక్కిందని ఏద్దేవా చేశారు. అంగన్వాడీల్లో మధ్యాహ్నం భోజనం, ఉపాధి హామీ, నేషనల్ హెల్త్ మిషన్, సర్వ శిక్ష అభియాన్ రంగాలకు కేంద్ర బడ్జెట్ లో కోతలు విధించిన మూలానా అంగన్వాడీలు, ఆశాలు, ఏఎన్ఎంలు, మధ్యాహ్న భోజన కార్మికులు, ఫీల్డ్ అసిస్టెంట్లు, ఐకెపి వివోఏలతో పాటు తదితరులను కార్మికులుగా గుర్తించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఆర్టీసీ మనుగడకే ప్రమాదకరమైన మోటార్ వాహన చట్టానికి సవరణ చట్టం చేసిన బీజేపీకీ, దానికి వంతపాడే కార్పొరేట్ శక్తులు, రాజకీయ పార్టీలకు వ్యతిరేకంగా పోరాడేందుకు కార్మికులు ఏకం కావాలని పిలుపునిచ్చారు. సీఐటీయూ జిల్లా కార్యదర్శి పెనగడం గురవయ్య, గంధం మణి, కుమార్, అన్వర్ బాషా, వెంకటేష్, రాజా, గురునాథం తదితరులు పాల్గొన్నారు.

## కలిదిండి మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్
# ఉదయం ఆటాన్ మరణం



**కలిదిండి, మే 30 (ఆంధ్రపత్రిక):** తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు కలిదిండి మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ ఉదయం ఆటాన్ మరణం చెందారు ఆయన వయసు 84 సంవత్సరాలు ఆయనకు భార్య ఇద్దరు కుమారులు కలరు చిన్ననాటి నుండి రాజకీయాల్లో చురుకైన పాత్ర పోషిస్తూ 1971 నుండి1987 వరకు భాస్కరరావుపేట సర్పంచిగా 18 సంవత్సరాల కాలం పనిచేశారు నందమూరి తారక రామారావు పిలుపుమేరకు 1982లో తెలుగుదేశం పార్టీలో చేరి 1987 నుండి1990 వరకు పెదలంక కోపరేటివ్ సొసైటీ అధ్యక్షులుగా 1986 నుండి1988 వరకు అలాగే2000 నుండి2002 వరకు కలిదిండి మండల పార్టీ అధ్యక్షులుగా సమర్ధ వంతంగా పనిచేశారు2003,2004 మధ్యకాలంలో కలిదిండి మార్కెట్ యార్డ్ చైర్మన్‌గా పనిచేశారు రాజ కీయాలలో చురుకైన పాత్ర పోషిస్తూ కైకలూరు నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ బలోపేతానికి ఎమ్మెల్యే ఎంపీ అభ్యర్థుల గెలుపు కొరకు కష్టపడి పని చేశారు తెలుగుదేశం పార్టీ సంక్షోభాల సమయంలో ముం దుండి పార్టీని నడిపించిన ఘనత పోకల నరసింహారావుది 2009 ప్రజారాజ్యం ఆవిర్భావం తెలుగుదేశం పార్టీ నాయకులు అందరూ వలస బాట పట్టిన పోకల నరసింహారావు పార్టీ మారకుండా ఎన్నికల్లో జయ మంగళ వెంకటరమణ గెలుపు కొరకు తీవ్రంగా కృషిచేసి గెలిపించారు. తుది శ్వాస విడిచే వరకు తెలుగుదేశం పార్టీ వెన్నంటే నడిచారు పోకల నరసరావు భౌతికయాన్ని మాజీ మంత్రివర్యులు కైకలూరు నియోజకవర్గం ఎన్డీఏ అభ్యర్థి కామినేని శ్రీనివాస్ ఎమ్మెల్సీ జయ మంగళ వెంకటరమణ మాజీ ఎమ్మెల్సీ కమ్మిలి విటల్ రావు మాజీమార్కెట్ యార్డ్ చైర్మన్లు నంబూరి వెంకటరామరాజు వల్లభనేని శ్రీనివాస్ చౌదరి నున్న వెంకటేశ్వరరావు తెలుగుదేశం పార్టీ నాయకులు కొడాలి వినోద్ తెలుగుదేశం పార్టీ రాష్ట్ర బీసీ సెల్ కార్యదర్శి అంద్రాజు శ్రీనివాసరావు బికెఎం నాని మల్యాద్రి పేపేటి సత్యనారాయణ ముద్దం భోగేశ్వర రావు మంతెన సుబ్బరాజు రెడ్డి శ్రీనివాస్ చక్రవర్తి పలు గ్రామ సర్పంచులు తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు ప్రజలు పెద్ద ఎత్తున భౌతిక కాయాన్ని సందర్శించి అంతిమయాత్రలో పాల్గొన్నారు.

# ఉపాధి పనుల్లోనూ 'వెలివేత'

### మనస్థాపంతో మహిళ ఆత్మహత్యాయత్నం
### పరమాలపల్లెలో ఘటన



**శ్రీకాళహస్తి, మే 30 (ఆంధ్రపత్రిక):** తాంత్రిక పూజలను అడ్డుకున్నాడనే అక్కసుతో అంబేద్కరిస్టు అయిన బాల రాజు కుటుంబాన్ని ఊరినుంచి వేలేసిన ఘటన తిరుపతి జిల్లా ఏర్పేడు మండలం పరమాలపల్లిలో జరిగిన సంగతి తెలిసిందే. కాగా అదే అంబేద్కరిస్టు కుటుంబాన్ని ఉపాధి హామీ పనుల నుంచి కూడా ఆ ఊరి జనం వెలివేసిన ఘటన గురువారం వెలుగు చూసింది. వివరాల్లోకి పోతే పరమాలపల్లికి చెందిన బాలరాజు ఆర్టీసీ డ్రైవర్ గా, ప్రజా గాయకుడిగా, అంబేద్కరిస్టుగా తన సేవలను అందిస్తున్నారు. ఈ క్రమంలో గత ఏడాది అక్టోబర్ నెలలో పరమాలపల్లి లో జరుగుతున్న తాంత్రిక పూజలను అడ్డుకున్నాడనీ, గ్రామ పెద్దలపై కేసులు పెట్టాడని నెపంతో బాలరాజును ఆ గ్రామం వెలిపెట్టింది. ఈ క్రమంలో ఊరు బయటే ఉంటూ దీనిపై బాలరాజు న్యాయపోరాటం చేస్తూ ఉన్నాడు. అయితే ఈనెల 27వ తేదీ నుంచి పరమాల పల్లి గ్రామంలో ఉపాధి హామీ పనులు జరుగుతున్నాయన్న సమాచారంతో బాలరాజు భార్య పద్మ పనులు జరిగే చోటుకు వెళ్ళింది. అయితే ఆ ఊరి ఉపాధి కూలీలు బాలరాజు భార్య పద్మ పనులు చేస్తే తాము ఇంటికి వెళ్లి పోతామన్నారు. బాలరాజు కుటుంబం గ్రామం విధించిన రూ. లక్ష జరిమానా కట్టడంతోపాటు బహిరంగ క్షమాపణలు చెబితేనే ఉపాధి పని చేసుకునేందుకు అంగీకరిస్తామని తెగేసి చెప్పారు. దీనికి పద్మ అంగీకరించకపోవడంతో ఉపాధి కూలీలు పలులు మానేసి ఇళ్లకు తిరిగి వెళ్ళిపోయారు. అప్పటినుంచి పనులను వాయిదా వేస్తూ వస్తున్న క్షేత్ర సహాయకుడు గురువారం తిరిగి ఉపాధి పనులను ప్రారంభించాడు. విషయం తెలుసుకున్న బాలరాజు భార్య పద్మ ఉపాధి పనుల వద్దకు వెళ్ళింది. తాను పని చేసుకుంటాననీ, పని చూపాలంటూ క్షేత్ర సహాయకుడిని అర్థించింది. అయితే అక్కడే ఉన్న తక్కిన ఉపాధి కూలీలు ఆమె పనిచేస్తే తాము ఇళ్లకు వెళ్లిపోతామని చెప్పడంతో తీవ్ర మనస్థాపానికి గురైన పద్మ ఉపాధి హామీ పనులు జరుగుతున్న చోటే నిద్ర మాత్రలు మింగి ఆత్మహత్య ప్రయత్నం చేసింది. విషయం తెలుసుకున్న ఆమె భర్త బాలరాజు 108 సాయంతో ఆమెను చికిత్స నిమిత్తం శ్రీకాళహస్తి ఏరియా ఆసుపత్రిలో తరలించారు. ప్రస్తుతం ఆమె ఆసుపత్రిలో చికిత్స పొందుతుంది. ఆధునిక యుగంలో అనాగరికతను దాటి నాగరికత కొత్త పుత్తల తొక్కుతున్న ఈ రోజుల్లో కూడా తాంత్రిక పూజలు, చేతబడులు చేయించడం, వాటిని అడ్డుకున్న వ్యక్తులను ఊరి నుంచి వెలివేయడం.. అంతేకాకుండా ఉపాధి హామీ పనుల నుంచి కూడా వెలి పెట్టడం చూస్తుంటే సభ్య సమాజం ఎటు పోతుందో అన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ స్పందించి సమాజంలో పరమాలపల్లి లాంటి సంఘటనలు పునరావృతం కాకుండా గట్టి చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని అభ్యుదయవాదులు కోరుతున్నారు.

# ప్రభుత్వ ఆసుపత్రిలో మెరుగైన వైద్య సేవల కల్పనాకై
# రాష్ట్ర ప్రభుత్వం కృషి చేయాలి
## సామాజికవేత్త డాక్టర్ గోళ్లమూడి రాజా సుందర బాబు



**గుంటూరు : మే 30( ఆంధ్రపత్రిక ):** గుంటూరు ప్రభుత్వ ఆసుపత్రిలో వివిధ ప్రాంతాల నుండి వైద్యం కొరకు వచ్చే పేద ప్రజల సౌకర్యార్థం వారి ఆరోగ్య సంరక్షణకై గుంటూరు ప్రభుత్వ ఆసుపత్రిలో మెరుగైన వైద్య సేవలు అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధతో కృషి చేయాలని సామాజికవేత్త ఐడియా ఇద్వా వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ గోళ్ళమూడి రాజా సుందర బాబు రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ గుంటూరు ప్రభుత్వ ఆసుపత్రికి ఎంతో చరిత్ర ఉన్నదని రాష్ట్రవ్యాప్తంగా అనేక ప్రాంతాల నుండి వైద్యం కోసం గుంటూరు ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే ప్రజల సంఖ్య రోజుకు పెరుగుతున్న నేపథ్యంలో ఎంతో చరిత్ర కలిగిన గుంటూరు ప్రభుత్వ ఆసుపత్రిలో అన్ని రకాల వైద్య సేవలు కూడా అత్యాధునిక పద్ధతులలో అందించేందుకు అవసరమైన డాక్టర్ల బృందాన్ని మరియు సిబ్బందిని క్లిష్టమైన శాస్త్ర చికిత్సలు నిర్వహించేందుకు అవసరమైన యంత్ర సామాగ్రిని మరియు సిబ్బందిని సమకూర్చే విధంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకోవాలని కోరారు. ముఖ్యంగా గుంటూరు ప్రభుత్వ ఆసుపత్రిలో స్కానింగ్ మరియు రక్త పరీక్షలు విభాగాలకు రోగులను తరలించేందుకు అవసరమైన స్ట్రెక్చర్లు వీల్ చైర్లు లేకపోవటం, దీనికి సంబందించిన సిబ్బంది సరిగా పని చేయకపోవడం చాలా బాధాకరమని డాక్టర్ గొల్లమూడి వాపోయారు. ముఖ్యంగా గుంటూరు ప్రభుత్వ ఆసుపత్రిలో అన్ని రకాల విభాగాలు కూడా అద్భుతంగా పనిచేస్తున్నాయని అందుకు తానే నిదర్శనమని గత రెండు రోజుల క్రితం తనకు ప్రమాదం జరిగి గుంటూరు ప్రభుత్వ ఆసుపత్రిలోనే ఎముకల విభాగం హెచ్.ఓ.డి డాక్టర్ యశస్వి రమణ ప్రత్యేక వైద్య బృందం అత్యంత క్లిష్టమైన శాస్త్ర చికిత్స విజయవంతంగా నిర్వహించడం జరిగిందని తెలియజేశారు. ముఖ్యంగా గత కొంతకాలంగా గుంటూరు సూపర్డెంట్ గా బాధ్యతలు చేపట్టిన డాక్టర్ ఏకుల కిరణ్ కుమార్ సారధ్యంలో గుంటూరు ప్రభుత్వ ఆసుపత్రిలో చాలా విప్లవాత్మక మార్పులు జరిగి ప్రభుత్వ ఆసుపత్రికి ప్రత్యేక గుర్తింపు తీసుకురావడం జరిగిందని ఆ నేపథ్యంలోనే రాష్ట్ర ప్రభుత్వం కూడా దీనిపై ప్రత్యేక దృష్టి పెట్టి గుంటూరు ప్రభుత్వ ఆసుపత్రిలో మెరుగైన వైద్య సేవలు అందించేందుకు కృషి చేయాలని కోరారు. దీనిపై రానున్న రోజుల్లో వైద్య ఆరోగ్యశాఖ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిని మరియు రాష్ట్ర గవర్నర్ ను నూతనంగా ప్రభుత్వం ఏర్పాటు చేసే రాష్ట్ర ముఖ్యమంత్రిని కలిసి దీనిపై ప్రత్యేక దృష్టి సాగించే విధంగా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తే తనవంతు కృషి చేస్తానని డాక్టర్ గొళ్ళమూడి తెలియజేశారు. ఈ సందర్భంగా ప్రభుత్వ వైద్య ఉద్యోగుల నాయకులు మద్దూ ప్రేమ జ్యోతి బాబు మరియు వివిధ దళిత ప్రజాసంఘాల నాయకులు డాక్టర్ గోళ్ళమూడి రాజా సుందర బాబును గుంటూరు ప్రభుత్వ ఆసుపత్రిలో పరామర్శించారు.

# గుంటూరులో జూన్ 2వ తేదీ ఆదివారం విశ్వబ్రాహ్మణ చైతన్య సమావేశం

**గుంటూరు : మే 30( ఆంధ్రపత్రిక ):** వర్తమాన సమాజంలో విశ్వకర్మ, విశ్వబ్రాహ్మణులు ఎదుర్కొంటున్న ఆర్థిక, సామాజిక, రాజకీయ అసమానతలపై జాతిని చైతన్య పరిచేందుకు ఈనెల రెండవ తేదీ ఆదివారం ఉదయం స్థానిక అరండల్ పేట శ్రీ దేశీయ విశ్వబ్రాహ్మణ సమాజ ప్రాంగణంలో 'విశ్వబ్రాహ్మణ చైతన్య" సమావేశం నిర్వహిస్తున్నట్లు గుంటూరు పట్టణ విశ్వబ్రాహ్మణ సంఘం అధ్యక్షులు కడియాల సుబ్బారావు, దేశీయ విశ్వబ్రాహ్మణ సమాజం అధ్యక్ష, కార్యదర్శులు కందుకూరి లక్ష్మీనారాయణ, మేడూరి శివరామకృష్ణలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారతదేశానికి దేవాలయాలు ఆత్మ అయితే ఆ ఆత్మ కు కారకులు విశ్వబ్రాహ్మణ లేనని తెలిపే అనేక అంతర్జాతీయ అవార్డులు అందుకున్న 'ఆత్మ ది సోల్', సింహాద్రి అప్పన్న విశిష్టత, దేశంలో అనేక దేవాలయాలకు శిల్పకారుల పేర్లే దేవుళ్ళ పేరుగా ఎందుకు ఉన్నాయి? వంటి అనేక అంశాలపై లఘు టెలి ఫిలిం ప్రదర్శనలు ద్వారా సృజన కార్ పత్రిక నిర్వాహకులు బ్రహ్మశ్రీ కొత్తపల్లి సీతారామాచార్యులు, బ్రహ్మశ్రీ సుధాకర్ రావులు దిశా నిర్దేశం జేస్తారన్నారు. ఉభయ తెలుగు రాష్ట్రాలలో విశ్వబ్రాహ్మణులే అధిక సంఖ్యలో ఎందుకు ఆత్మహత్యలు చేసుకుంటున్నారు? స్వాతంత్రం వచ్చి 7 దశాబ్దాలైన దేశ జనాభాలో గణనీయ సంఖ్యలో ఉన్న విశ్వబ్రాహ్మణులకు రాజకీయ ప్రాధాన్యత ఎందుకు లేదు? ప్రభుత్వాలు అమలు చేస్తున్న సంక్షేమ పథకాలలో విశ్వబ్రాహ్మణులను ఎందుకు విస్మరిస్తున్నారు? నాగరిక సమాజానికి అవసరమైన అన్ని రకాల వస్తువులు తయారు చేసే విశ్వబ్రాహ్మణులలకు ఎందుకు రాయితీలు కల్పించడం లేదు? వంటి అనేక విషయాలపై బ్రహ్మశ్రీ సీతారామాచార్యులు, బ్రహ్మశ్రీ సుధాకర్ రావులు స్ఫూర్తిదాయక సందేశాలు ఇస్తారన్నారు. నగరంలోని విశ్వబ్రాహ్మణులందరూ కుటుంబాలతో, సామాజిక చైతన్యంతో, బాధ్యతగా ఈ కార్యక్రమానికి హాజరై విజయవంతం చేయవలసిందిగా పట్టణ సంఘం అధ్యక్షులు కడియాల సుబ్బారావు, సమాజం అధ్యక్ష కార్యదర్శులు కందుకూరి లక్ష్మీనారాయణ, మేడూరి శివరామకృష్ణలు ఒక ప్రకటనలో తెలియజేశారు.

# జగనన్న అభివృద్ధి - సంక్షేమ కార్యక్రమాలు వైసీపీ అభ్యర్థులకు విజయ సోపానాలు
## తుళ్ళూరు సూరి బాబూ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ గుంటూరు జిల్లా ప్రధాన కార్యదర్శి



**గుంటూరు : మే 30( ఆంధ్రపత్రిక ):** జగనన్న చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలే వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులకు విజయ సోపానాలని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ గుంటూరు జిల్లా ప్రధాన కార్యదర్శి తుళ్ళూరు సూరి బాబూ వ్యాఖ్యానించారు. ఫ్యాన్ గాలి వేగానికి ఈసారి తెలుగుదేశం కంచుకోటలు సైతం బద్ధల వడం ఖాయమన్నారు. ఆంద్ర రాష్ట్రంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ తిరుగులేని ఆధిక్యంతో విజయ దుందుభి మోగిస్తుందని స్పష్టం చేశారు. మరోసారి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రిగా జగన్మోహన్ రెడ్డి ప్రమాణ స్వీకారం చేస్తారని రాష్ట్రమంతటా జోరుగా జగనన్న అనుకూల పవనాలు వీస్తున్నట్లు వెల్లడించారు. ఎక్కడికక్కడే జగన్ ఎన్నికల ప్రచార సభలకు పోటెత్తుతున్న జన ప్రభంజనమే అందుకు నిదర్శనమని అన్నారు. ఎన్ని జెండాలు జత కట్టినా మరెన్ని ఎజెండాలు ఏకమై మూకుమ్మడిగా దాడి చేసినా జగనన్న మళ్ళీ ముఖ్యమంత్రి కాకుండా అడ్డుకోవడం ఎవరి తరమూ కాదని తేల్చి చెప్పారు. చేసేది చెప్పి చెప్పిందే చేసి చేసిందే చెప్పి ప్రజల భవిష్యత్తు కోసం మీకు మేలు జరిగిందని భావిస్తేనే మరో మారు ఆశీర్వదించమని కోరుతోన్న ఛాలెంజింగ్ పొలిటీషియన్ వైయస్ జగన్ అని ఆయన పేర్కొన్నారు. చంద్రబాబు నాయుడు బీసీలకు ఏనాడూ ఏమీ చేయలేదని ధ్వజమెత్తారు. ఎన్నికల సమయం రాగానే మళ్ళీ బీసీలను మోసం చేయాలని చూస్తున్నారని దుయ్యబట్టారు. తెలుగుదేశం పార్టీలో పెత్తందారులకే భవిష్యత్తు ఉంటుందని తెలిపారు. ఎప్పుడూ బీసీలకు న్యాయం చేసిన పాపాన ఆ పార్టీ పోలేదని చెప్పారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి బీసీ సంక్షేమం కోసం ఎన్నో పథకాలు అమలు చేస్తున్నారని తెలిపారు. బీసీలకు గొప్ప గొప్ప పదవులు ఇచ్చి ఉన్నత శిఖరాన నిలబెట్టారని పేర్కొన్నారు. ముఖ్యంగా బీసీలకు ప్రత్యేక గుర్తింపు తీసుకొచ్చి బీసీలలో వెనుకబడిన కులాలను గుర్తించిన ఘనత వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీది అని బీసీల అభివృద్ధి ధ్యేయంగా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఐదు సంవత్సరాలు పనిచేసింది అని చంద్రబాబు 14 సంవత్సరాల ముఖ్యమంత్రిగా చేసిన ఏనాడు బీసీలను గురించి పట్టించుకోలేదని అంతేకాకుండా బీసీలను చులకనగా మాట్లాడి బీసీల ఆత్మ గౌరవాన్ని అవమానపరిచిన ఘనత చంద్రబాబు అని అటువంటి చంద్రబాబును టిడిపి పార్టీ రానున్న రోజుల్లో భూస్థాపితం అవ్వటం ఖాయమని తుళ్లూరు సూరి బాబూ అన్నారు.

# కళ్ళం ఇంజనీరింగ్ కళాశాలలో డిప్లొమా విద్యార్థుల జాబ్ అచివర్స్‌డే వేడుకలు



**గుంటూరు, మే 30( ఆంధ్రపత్రిక ):** కళ్ళం ఇంజనీరింగ్ కళాశాలలో 2023-2024 విద్యా సంవత్సరంలో డిప్లొమా డిగ్రీ పూర్తి చేసుకున్న మెకానికల్, సివిల్, ఎలక్ట్రికల్ మరియు ఎలక్ట్రానిక్స్ కమ్యూనికేషన్, కంప్యూటర్ సైన్స్ విభాగాలలో అభ్యసించిన విద్యార్థులు ఉద్యోగ విజయోత్సవ సభ ( అచేవర్స్ డే) ను జరుపుకున్నారు. ఈ సందర్భంగా వివిధ కార్పొరేట్ కంపెనీలు అయిన సూర్య టెక్ సొల్యూషన్స్, లాగిస్కిం సొల్యూషన్స్ వివిధ సంస్థలులో ఉద్యోగాలు సాధించిన సందర్భంగా ఆచేవర్స్ డే ను జరుపుకున్నారని కళాశాల డైరెక్టర్ డా యం ఉమాశంకర రెడ్డి తెలిపారు. మొత్తం 48 మంది డిప్లొమా విద్యార్థులు వివిధ కార్పొరేట్ కంపెనీలు లో ఉద్యోగాలను సాధించారని కళాశాల ప్రిన్సిపాల్ డా!! బి ఎస్ బి రెడ్డి తెలిపారు. ఈ విజయోత్సవ సభలో కళాశాల ఉపాధి కల్పనదికారి డా!! పి ఎల్ మాధవరావు, డిప్లొమా విభగాధిపతులు, విద్యార్థులు వారి తల్లదండ్రులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

# శ్రీ అయ్యప్ప స్వామి వారి కమిటీ ఆధ్వర్యంలో ఉచిత మజ్జిగ పంపిణీ కార్యక్రమం
## సహకరించిన జనసేన కార్యదర్శి కూనసాని నాగబాబు.....



**బంటుమిల్లి,మే 30( ఆంధ్రపత్రిక ):** బంటుమిల్లి మండలం బంటుమిల్లి శ్రీ అయ్యప్ప స్వామి వారి కమిటీ వారు నిర్వహిస్తున్న ఉచిత మజ్జిగ పంపిణీ కార్యక్రమం నుండి కొనసాగుతుంది ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న వారు ప్రెస్ రాంబాబు గురుస్వామి మరియు కమిటీ సభ్యులు అలాగే దాతలు వాళ్ళ పుట్టిన రోజులు తల్లిదండ్రుల జ్ఞాప కార్థాలు పేర్లు పై ఒక రోజు మజ్జిగ ఖర్చును దాతలు పెట్టుకుంటున్నారు బంటుమిల్లి మండలంలో ఎండలు స్టార్ట్ అయిన నాటు నుండి గాంధీ బొమ్మ సెంటర్లో దాహం అనే వాళ్లకి దాహాన్ని తీర్చే మంచి కార్యక్రమాన్ని నిర్వహించిన శ్రీ అయ్యప్ప స్వామి వారి దేవస్థాన కమిటీ సభ్యులకు హృదయపూర్వక నమస్కారాలు తెలియజేశారు ఉమ్మడి కృష్ణాజిల్లా జనసేన కార్యదర్శి కూనసాని నాగబాబు ఇటువంటి మంచి కార్యక్రమాలు ఎవరు నిర్వహించిన మాలాంటివారు ఎందరో ముందుకు వచ్చి సేవా దృక్పథంతో సహాయ సహకారాలు అందిస్తారని తెలియజేశారు.

అలాగే గత సంవత్సరం నుండి నా వంతు నేనుగా మా అమ్మగారు పేరుమీద కూన సాని కృష్ణవేణి జ్ఞాపకార్థం వారి భర్త పాండురంగ రావు ఈరోజు మజ్జిగ పంపిణీ కార్యక్రమం నిర్వహి ంచడం జరిగింది అలాగే ఈ కార్యక్రమానికి కొన్ని సంవత్సరాల నుండి దాతలుగా ముందుకొచ్చిన ప్రతి ఒక్కరికి శ్రీ అయ్యప్ప స్వామి వారి అనుగ్రహం కి కాగలరని కూనసాని నాగబాబు ఆకాంక్షించారు.

# కనీస వేతనం, కార్మిక హక్కులకై ఉద్యమిద్దాం
## సిఐటియు జిల్లా కార్యదర్శి సిహెచ్ సుధాకర్



**మైలవరం, మే 30, (ఆంధ్రపత్రిక):** 54 వ సిఐటియు ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా స్థానిక సిఐటియు కార్యాలయంలో గురువారం మండల కమిటీ ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కార్యదర్శి సిహెచ్ సుధాకర్ మాట్లాడుతూ ఐక్యత - పోరాటం నినాదం తో 1970 మే 30 న ఏర్పడిన సిఐటియు దేశంలో అతిపెద్ద కార్మిక సంఘంగా, కార్మిక హక్కుల పరిరక్షణకై ఉద్యమించే వేగుచుక్క సిఐటియు దేశంలో ఏ మూల కార్మికులకు సమస్య ఉన్న ప్రతి కార్మికుడు గుర్తించే సంఘంగా సిఐటియు కార్మికుల హృదయానికి హత్తుకునేలా పోరాడుతుందన్నారు. ప్రభుత్వ రంగ సంస్థల పరిరక్షణ, కనీస వేతనం అమలు, సమాన పనికి సమాన వేతనం, కార్మికుడికీ శ్రమకు తగ్గ ఫలితం కోసం సిఐటియు అనేక పోరాటాలు నిర్వహించిందన్నారు. ఆటో, హాకర్స్, బిల్డింగ్, ముఠా, కాంట్రాక్టు ఔట్ సోర్సింగ్ కార్మికుల హక్కుల కోసం ఉద్యమిస్తున్న సంఘం సిఐటియు అన్నారు. విద్యుత్ ప్రైవేటీకరణ, వైజాగ్ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ ఆపాలని డిమాండ్ చేస్తూ నికరంగా పోరాడుతున్న సంఘం సిఐటియు అని పేర్కొన్నారు. ఆయిల్, గ్యాస్ కాంట్రాక్టు వర్కర్స్ ను పర్మనెంట్ చేయాలని డిమాండ్ చేస్తూ పోరాడుతుందన్నారు. స్కీం వర్కర్స్ సమస్యలపై చాంపియన్ గా సిఐటియు పనిచేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కమిటీ సభ్యులు ప్రతిపాటి జ్యోతి, ముఠా వర్కర్స్ యూనియన్ నాయకులు మారేశ్వరరావు, పంచాయతీ వర్కర్స్ యూనియన్ నాయకురాలు వీరమ్మ, ఆశ వర్కర్స్ యూనియన్ నాయకులు కె రమణ, విజయ, వెంకమ్మ పాల్గొన్నారు.

# వైసీపీ వ్యతిరేకితే టిడిపికి అనుకూలతా?



**ఎ. కొండూరు మే 30 (ఆంధ్రపత్రిక):** వైయస్సార్సీపి వ్యతిరేక ఓటు టిడిపికి అనుకూలంగా మారడంతో ఎన్డీఏ కూటమి అధికారంలోకి వస్తుందని అమిత్ షా గెలుపు పై ధీమా వ్యక్తం చేస్తున్నారని సిపిఐ ఎంఎల్ లిబరేషన్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డి.హరి నాథ్ ఆరోపి ంచారు. గురువారం మండల కేంద్రమైన ఎ. కొండూరులో ఆంధ్ర పత్రికతో మాట్లాడుతూ. జగన్మో హన్ రెడ్డి ఐదేళ్ల పాలన ఫ్యాక్షనిజం తోపాటు పోలీసు అణచివేతలు కొనసాగి రాష్ట్ర అభివృద్ధి కుంటు పడిందని, ప్రభుత్వ సలహాదారుల పెత్తనం ఎక్కువైందని,ప్రజలతో నేరుగా సంబంధాలుతాడేపల్లి ప్యాలెస్ సాక్షిగా తెగిపోయాయని హరి నాద్ ఆరోపించారు. నవరత్నాలు పొందిన ప్రతి ఒక్కరూ తనకు ఓటు వేస్తారని ధీమాతో ఉన్న జగన్మోహన్ రెడ్డి అంచనాలు తలకి ందులు అయితే కేసీఆర్ గతేనన్నారు. 82% పైగా పోలైన ఓట్లు ఎవరికి విజయం చేకూరుస్తాయి అనేది ఎన్నికల అనంతరం కూడా ఓటరు పరీక్ష పెట్టారన్నారు. బయట ప్రాంతం నుండి నుండి వచ్చిన వారు పథకాల లబ్ధిదారులు కానందున ప్రతిపక్ష తెలుగుదేశం కే ఓటు వేశారని దేశం ప్రచారం చేస్తున్నారు, ఉద్యోగస్తులు కార్మిక సం ఘాలు ప్రభుత్వవ్యతిరేకత దేశంకు సానుకూలతగా చెప్తున్నారు.

కూటమి వల్ల లబ్ధి పొందింది దేశం పార్టీనామ మాత్రమే. జనసేన కలయికను ఆ సామాజిక వర్గం జీర్ణించుకోలేకపోయింది. జనసేన సీట్లుదేశం ఒత్తిడి మేరకు తనవారికి కాకుండాపార్టీ ఫిరాయించి జనసేన కండువా కప్పుకున్న దేశం పార్టీవారికి సీట్లు ఇవ్వడంతో అసంతృప్తి వచ్చిందని హరినాథ్ అన్నారు.కూటమిలోనిబిజెపికి నోటా కన్నాతక్కువ ఓట్లు ఉన్నాయి.

చివరి వరకు వారికి ఇచ్చిన సీట్లలో అభ్యర్థులను ఎంపిక చేయలేని వైఫల్యం కనిపించిందని హరినాథ్ అన్నారు .కూటమి మధ్య ఓట్ల సర్దుబాటు జరిగిందా లేదా అనేది రాబోయే ఫలితాలపై ఆధారపడి ఉంటుంది.కేంద్ర ప్రభుత్వంపై వైఎస్ఆర్సిపి రాష్ట్ర ప్రయోజనాల కోసం పోరాడలేకపోయిందన్నారు.

రాష్ట్ర ప్రజలు తెలుగు దేశంపై సానుకూలత కన్నా వైఎస్ఆర్సిపి వ్యతిరేకతే కలిసి వచ్చిందన్నారు.

ఫలితాలు వెలువబడిన తర్వాత దేశం పార్టీతోబిజెపి జనసేన సమన్వయం చేసుకో లేకపోతే ప్రజల నిరసన ఎదుర్కోవాల్సి ఉంటుందని హరినాథ్ హెచ్చరించారు. తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రయోజ నాల కోసం ద్వేషపూరిత వైఖరిని విడనాడాలని గతంలో లాగా సింగపూర్ తరహాలో ఆలోచనలు మానుకొవాలని హరినాథ్ హితవు చెప్పారు.

# ఓటమి తరుముండటంతో వైకాపా నేతల్లో నైరాశ్యం
## లక్ష్యసాధనలో కూటమి ఏజెంట్లు ఓర్పు, సంయమనం పాటించాలి.
## నాలుగో తారీఖు రాకుండా కాలం ఆగిపోతే బాగుండని కోరుకుంటున్న వైసీపీ నేతలు.
## జిల్లా జనసేన పార్టీ అధికార ప్రతినిధి ఆళ్ళ హరి



**గుంటూరు : మే 30( ఆంధ్రపత్రిక ):** ఎన్నికల నియమ నిబంధనలను పాటించాల్సిన అవసరం లేదని, నిబంధనల పేరుతో ఒక్క ఓటు కూడా ప్రత్యర్థులకు పోకుండా చూడాలని, అవసరం అయితే నిబంధనలను సైతం పక్కనపెట్టి ఫైట్ చేయాలంటూ హింసను ప్రేరేపించేలా సాక్ష్యాత్తు వైకాపా ప్రధాన కార్యదర్శి ప్రభుత్వ ప్రధాన సలహాదారుడు సజ్జల రామకృష్ణ రెడ్డి ఆ పార్టీ చీఫ్ కౌంటింగ్ ఏజెంట్లకు చెప్పడాన్ని ఎన్నికల కమీషన్ సుమోటోగా తీసుకొని కేసు నమోదు చేయాలని జిల్లా జనసేన పార్టీ అధికార ప్రతినిధి ఆళ్ళ హరి అన్నారు. సలహాదారు పేరుతో రాజ్యాంగేతర శక్తిగా మారిన సజ్జలను వెంటనే అరెస్ట్ చేయాలని ఆయన డిమాండ్ చేశారు. గురువారం ఆయన విలేకరులతో మాట్లాడారు. రాజ్యాంగం పట్ల చట్టాల పట్ల ఏ మాత్రం గౌరవం లేని వ్యక్తి ప్రభుత్వ సలహాదారుడిగా ఉండటం సిగ్గుచేటన్నారు. ప్రభుత్వ సలహాదా రుడుగా ఉన్న సజ్జల స్వతంత్రప్రతిపత్తి కలిగిన ఈసీని విమర్శించటం దారుణమన్నారు. కౌంటింగ్ సమయంలో హింసాత్మక ఘటనలు జరిగేలా సజ్జల సందేశాలు ఇవ్వడంపై ఆయన తీవ్రంగా మండి పడ్డారు. ఐదేళ్లుగా నిరంతరాయంగా సాగిన తమ అరాచకాలకు, దుర్మార్గాలకు ప్రజలు తమ ఓటుతో ముగింపు పలికారన్న వాస్తవాన్ని వైసీపీ నేతలు జీర్ణించుకోలేక పోతున్నారని దుయ్యబట్టారు. ఓటమి తరుముకొస్తుండటంతో ఏమి చేయాలో దిక్కుతోచని స్థితిలో సజ్జల హింసాత్మక ఘటనలకు పురిగొల్పుతున్నారని విమర్శించారు. ఫలితాలు ఎప్పుడు వస్తాయా అని రాష్ట్ర ప్రజలు ఎదురుచూస్తుంటే నాలుగో తారీఖు రాకుండా కాలం ఆగిపోతే బాగుండని వైసీపీ నేతలు కోరుకుంటున్నారని ఎద్దేవా చేశారు. సమయం గడిచేకొద్దీ వైకాపా నేతలు, కార్యకర్తలు నిలువెల్లా ఓటమి భయంతో వనికిపోతున్నారన్నారు. గతంలో జరిగిన స్థానిక ఎన్నికల్లో ప్రతిపక్ష పార్టీల అభ్యర్థులను కనీసం నామినేషన్ కూడా వేయకుండా సజ్జల అత్యంత దుర్మార్గంగా వ్యవహరించిన తీరుని రాష్ట్ర ప్రజలు మరచిపోలేదన్నారు. అన్ని రోజులూ ఒకలా ఉండవన్న సంగతి సజ్జలతో పాటూ వైకాపా నేతలు గ్రహిస్తే మంచిదంటూ హితవు పలికారు. వైకాపా అరాచక , అమానుష ఆటలు ఇక సాగవంటూ వ్యాఖ్యానించారు. ప్రజాక్షేత్రంలో వైసీపీ ఓటమి ఖాయమైందని, సజ్జల మాయ మాటలు విని ఆ పార్టీ కార్యకర్తలు రెచ్చిపోతే జీవితాలు నాశనమవుతాయని హెచ్చరించారు. కౌంటింగ్ సమయంలో వైకాపా కౌంటింగ్ ఏజెంట్లు నాయకులు రెచ్చగొట్టేలా ప్రవర్తించినా ఎక్కడా కూడా కూటమి నేతలు సంయమనం కోల్పోవద్దన్నారు. వైకాపా కుట్రలను చేదిస్తూ ఎక్కడా కూడా లక్ష్యం నుంచి చూపు మరల్చవద్దంటూ కూటమి ఏజెంట్లను ఆయన కోరారు. వైసీపీ విధ్వంసకర పాలనా వైరస్ నుంచి రాష్ట్రాన్ని కూటమి గెలుపనే టీకా కాపాడుతుందని పేర్కొన్నారు. వైకాపా పాలనలో ఐదేళ్లుగా కోల్పోయిన స్వేచ్ఛను ప్రజలు తిరిగి నాలుగో తారీఖు నుంచి పొందనున్నారని ఆళ్ళ హరి అన్నారు.

# డాక్టర్ దేవరశెట్టి వెంకట రామయ్య జీవితం సమాజ సేవకు అంకితం



**గుంటూరు , మే 30( ఆంధ్రపత్రిక ):** గత 50 సంవత్సరాలుగా గుంటూరు మరియు పరిసర ప్రాంత ప్రజలకు కంటి సమస్యలకు సంబంధించి ఉచితంగా అనేక వైద్య సేవలు అందించి సమాజ శ్రేయస్సు కోసం జీవితాన్ని అంకితం చేసి అందరి మన్ననలను పొందిన డాక్టర్ దేవరశెట్టి వెంకటరామయ్య మరణించడం చాలా బాధాకరమానీ జై భారత్ పార్టీ గుంటూరు ఎంపీ అభ్యర్థి కె.వి.ఎస్ సతీష్ మరియు గుంటూరు టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి గల్ల మాధవి, మాజీ ఎమ్మెల్యే వైసీపీ నాయకులు మద్దాల గిరిధర్ పేర్కొన్నారు. గుంటూరు నగరంలోని ప్రముఖ డాక్టర్లు రాజకీయ నాయకులు వ్యాపారవేత్తలు బుధవారం దేవరశెట్టి వెంకట రామయ్య భౌతిక దేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పల్నాడు జిల్లా దాచేపల్లి మండలంలోని తక్కెల్లాపాడు లాంటి చిన్న గ్రామంలో జన్మించి చిన్నతనం నుండి అనేక కష్టాలు ఎదుర్కొని కష్టపడి చదివి డాక్టర్ పట్టా పొంది అనంతరం ప్రజలకు సేవ చేయాలని ఉద్దేశంతో గుంటూరు లీలామహల్ సెంటర్లో వెంకట రమణ కంటి ఆసుపత్రి ప్రారంభించి గత 50 సంవత్సరాలుగా గుంటూరు పరిసర ప్రాంత ప్రజలకు ఉచితంగా అనేక రకాల కంటి వైద్య సేవలు అందిస్తూ దానితోపాటు సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహించి సమాజంలో తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకొని తన జీవితాన్ని సమాజ శ్రేయస్సుకై అంకితం చేసిన మహనీయుడు దేవరశెట్టి వెంకటరామయ్య అన్నారు. ముఖ్యంగా తాను పడిన కష్టం తన వారు పడకూడదని ఉద్దేశంతో తన కుటుంబంలోని సభ్యులందరినీ ఉన్నత స్థాయికి చేర్చి వారి భవిష్యత్తుకై భరోసా కల్పించి అత్యున్నత స్థాయిలో నిలిపిన వ్యక్తిగా సమాజంలో అందరితో ఆప్యాయంగా అందరి మన్నలను పొందుతూ అందరితో సమాజ శ్రేయస్సు కోసం నిరంతరం కృషి చేస్తూ సమాజం పట్ల బాధ్యతతో పనిచేసిన వ్యక్తి మరణం చాలా బాధాకరమని రానున్న రోజుల్లో అటువంటి మహనీయుని జీవితాన్ని ఆదర్శంగా తీసుకొని ఆయన ఆశయాలను ముందుకు తీసుకెళ్లేందుకు కుటుంబ సభ్యులు కృషి చేయాలని కోరారు. ఈ సందర్భంగా గుంటూరు నగరంలోని ప్రముఖ డాక్టర్లు బంధుమిత్రులు స్నేహితులు శ్రేయోభిలాషులు దేవరశెట్టి భౌతికకాయాన్ని సందర్శించి ఘనంగా నివాళులర్పించారు.

# ఉయ్యూరు గ్రంథాలయంలో కోలాహలంగా విద్యార్థులకు వేసవి విజ్ఞాన తరగతులు



**ఉయ్యూరు, మే 30: (ఆంధ్రపత్రిక):** ఉయ్యూరు శాఖా గ్రంథాలయంలో వేసవి విజ్ఞాన శిబిరంలో భాగంగా విద్యార్థిని, విద్యార్థులచే కథల పుస్తకాలు చదివించి చెప్పించారు.అనంతరం ఉపాధ్యాయులు వై శ్రీనివాసరావు విద్యార్థులకు యాంత్రిక శాస్త్ర పురోగతికి, గణిత అభివృద్ధికి ప్రేరణ ఇచ్చినది భౌతిక శాస్త్రం అని పేర్కొన్నారు. ప్రపంచాన్ని మార్చిన గొప్ప శాస్త్రవేత్తల గురించి ఆయన క్లుప్తం గా విద్యార్థిని, విద్యార్థులకు వివరించినారు. అనం తరం క్రాఫ్ట్ టీచర్ ఎన్ శిరీష కలర్ పేపేర్స్ తో వివిధ రకాల ఫ్లవర్స్ నేర్పించి విద్యార్థులచే చేయించినారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ అధికారిణి బి రమణి, గ్రంథాలయ సిబ్బంది, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

# చల్లని కబురు..

(మొదటిపేజీ తరువాయి)

సహా ఈశాన్య రాష్ట్రాలను నైరుతి పవనాలు తాకినట్లు అధికారులు తెలిపారు. ఈ ప్రభావంతో కేరళ వ్యాప్తంగా భారీ వర్షాలు కురుస్తు న్నాయి. 14 జిల్లాల్లో ఎల్లో అలర్ట్ జారీ చేశారు. వారంలో తెలుగు రాష్ట్రాల్లో ప్రవేశించనున్నట్లు చెప్పారు. లక్షద్వీప్, కేరళలోని కొన్ని ప్రాంతాలకు రుతు పవనాలు విస్తరించేందుకు పరిస్థితులు అనుకూలంగా ఉన్నాయని వాతావరణ శాఖ ఇప్పటికే అంచనా వేసింది. నాలుగైదు రోజుల్లో రుతు పవనాలు రాయలసీమలోకి ప్రవేశించే ఛాన్స్ ఉందని అధికారులు వెల్లడించారు. వారం ముందుగానే రుతు పవనాల పురోగమనంతో ఈ ఏడాది సమృద్ధిగా వర్షాలు కురిసే అవకాశం ఉందని అధికారులు తెలిపారు. గతేడాది కంటే ఈసారి ముందుగానే నైరుతి పవనాలు కేరళను తాకాయి. దేశ ఆహార భద్రత, ఆర్థిక స్థిరత్వంలో నైరుతి పవనాలు కీలక పాత్ర పోషిస్తాయి. మన దేశంలో 52 శాతం నికర సాగుభూమికి ఇప్పటికీ వర్షపాతమే ఆధారమే. ఈ సాగు భూమి నుంచి ఏకంగా 40 శాతం వ్యవసాయ ఉత్ప త్తులు దిగుబడి అవుతాయి. అటు, ఈ ఏడాది లానినా అనుకూల పరిస్థితులు, భూమధ్యరేఖ వద్ద పసిఫిక్ మహాసముద్రం చల్లబడడం, ఆగస్ట్ – సెప్టెంబర్ నాటికి ప్రారంభమయ్యే అవకాశం ఉన్న క్రమంలో ఈసారి సీజన్ లో సాధారణం కంటే ఎక్కువ వర్షపాతం నమో దవుతుందని వాతావరణ శాఖ అధికారులు గత నెలలోనే అంచనా వేశారు. వాయువ్య, తూర్పు, ఈశాన్య రాష్ట్రాల్లోని కొన్ని ప్రాంతాలు మినహా చాలా ప్రాంతాల్లో సాధారణం కంటే తక్కువ వర్షపాతం నమోదయ్యే అవకాశం ఉందని పేర్కొన్నారు. 1951 నుంచి 2023 వరకూ ఎల్‌నినో తర్వాత లానినా వచ్చిన సందర్భాల్లో భారత్‌లో తొమ్మిదిసార్లు మంచి వర్షాలు కురిశాయని.. ఈ ఏడాది కూడా రుతుపవనాలు కదలిక అనుకూలంగా ఉందని వివరించారు. సాధారణంగా ఈశాన్య భారతంలో జూన్ 5కు అటు, ఇటుగా రుతు పవనాలు ప్రవేశిస్తాయి. కానీ ఈసారి మే 30నే ప్రవేశించాయి. రేమాల్ తుఫాను ప్రభావంతో రుతు పవనాలు వేగంగా కేరళను తాకినట్లు వాతావరణ శాఖ నిపుణులు తెలిపారు.

# ఐపీఎస్ అధికారి ఏబీవికి భారీ ఊరట

(మొదటిపేజీ తరువాయి)

ఇటీవల క్యాట్ ఉత్తర్వులు ఇచ్చింది. ఆ ఉత్తర్వులను నిలుపుదల చేయాలంటూ రాష్ట్ర ప్రభుత్వం హైకోర్టులో పిటిషన్ దాఖలు చేసింది. దీనిపై విచారణ చేపట్టిన ఉన్నత న్యాయస్థానం.. క్యాట్ ఉత్తర్వులను సస్పెండ్ చేసేందుకు నిరాకరిస్తూ ప్రభుత్వ అప్పీల్‌ను కొట్టివేసింది. రక్షణ పరికరాల కొనుగోలు వ్యవహారంలో అక్రమాలు జరిగాయన్న ఆరోపణలతో వైకాపా ప్రభుత్వం ఏబీ వెంకటేశ్వరరావును సస్పెండ్ చేసింది. ఆ తర్వాత ఆయన క్యాట్‌ను ఆశ్రయించిగా.. సస్పెన్షన్‌ను సమర్థించింది. అనంతరం ఆయన హైకోర్టుకు వెళ్లగా.. ఉన్నత న్యాయస్థానం సస్పెన్షన్‌ను కొట్టివేసింది. హైకోర్టు తీర్పును సవాల్ చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం సుప్రీంకోర్టుకు వెళ్లింది. సర్వీసులో ఉన్న అధికారిని రెండేళ్ల కంటే ఎక్కువ కాలం సస్పెన్షన్‌లో ఉంచొద్దని ఆదేశిస్తూ.. ఏబీ వెంకటేశ్వరరావుపై ఉన్న సస్పెన్షన్‌ను రద్దు చేసింది. సర్వోన్నత న్యాయస్థానం ఆదేశాలకనుగుణంగా ఆయనకు రాష్ట్ర ప్రభుత్వం పోస్టింగ్ ఇచ్చింది. ఆ తర్వాత కొద్ది రోజులకే గతంలో ఏకారణంతో సస్పెండ్ చేశారో.. తిరిగి అదే కారణంతో మరోసారి ప్రభుత్వం సస్పెండ్ చేసింది. ఒకే కారణంతో ప్రభుత్వం తనను రెండుసార్లు సస్పెండ్ చేయడాన్ని సవాల్ చేస్తూ ఏబీ వెంకటేశ్వరరావు క్యాట్‌ను ఆశ్రయించారు. సుదీర్ఘ విచారణ జరిపిన క్యాట్.. ఆయన సస్పెన్షన్‌ను రద్దు చేస్తూ నిర్ణయం తీసుకుంది. ఏబీవీకి వెంటనే పోస్టింగ్ ఇవ్వాలని.. సస్పెన్షన్ కాలానికి జీతభత్యాలు చెల్లించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆదేశించింది. క్యాట్ నిర్ణయాన్ని సవాల్ చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉన్నత న్యాయస్థానంలో పిటిషన్ దాఖలు చేసింది. దీనిపై విచారణ చేపట్టిన హైకోర్టు.. క్యాట్ ఉత్తర్వులను సస్పెండ్ చేసేందుకు నిరాకరించింది. హైకోర్టు ఆదేశాలతో సీనియర్ ఐపీఎస్ అధికారి ఏబీ వెంకటేశ్వరరావు సచివాలయంలో సీఎస్ జవహర్‌రెడ్డిని కలిశారు. ఏపీ హైకోర్టు ఆదేశాల ప్రతిని సీఎస్‌కు అందజేశారు. కోర్టు ఉత్తర్వుల మేరకు పోస్టింగ్ ఇచ్చే అంశంపై త్వరితగతిన ఆదేశాలు ఇవ్వాలని కోరారు. కోర్టు ఉత్తర్వుల ప్రతిని సీఈవో కార్యాలయంలో కూడా ఏబీవీ అందజేశారు.

# రాజధాని సామగ్రిని తరలించడం దారుణం..!

(మొదటిపేజీ తరువాయి)

గ్రామంలో ఎల్అండ్‌టీ సంస్థకు చెందిన యార్డ్ నుంచి భూగర్భ విద్యుత్తు కేబుళ్లకు అమర్చేందుకు ఉపయోగించే ప్లాస్టిక్ స్పేసర్‌లను తరలిస్తుండగా అడ్డుకున్నారు. ఎల్అండ్‌టీ స్టాక్ యార్డులో సీఆర్‌డీఏ ఇంజినీరింగ్ అధికారులు తనిఖీలు నిర్వహించారు. అయితే, ప్లాస్టిక్ స్పేసర్‌లకు సీఆర్‌డీఏ ఎలాంటి బిల్లులు చెల్లించలేదని అధికారులు స్పష్టం చేశారు. ఎలాంటి సమాచారం ఇవ్వకుండా సామగ్రిని తరలించడం పట్ల సంబంధిత గుత్తేదారు సంస్థకు నోటీసులు జారీ చేసినట్టు సీఆర్‌డీఏ తెలిపింది. ఇకపై అమరావతి ప్రాంతంలో నిర్మాణాలకు ఉద్దేశించిన సామగ్రి తరలింపునకు పాల్పడితే కఠిన చర్యలు ఉంటాయని గుత్తేదారు సంస్థలకు సీఆర్‌డీఏ స్పష్టం చేసింది. రాజధాని అమరావతిలో గత కొన్ని రోజులుగా విద్యుత్తు తీగల బండిళ్ల తరలింపు కొనసాగింది. మంగళవారం ఓ ప్రైవేటు ట్రాన్స్‌పోర్ట్ కంపెనీ 8 బండిళ్లను 4 కంటెయినర్లలో విశాఖపట్నం జిల్లా అచ్యుతాపురానికి తీసుకెళ్లింది. ఎన్నికల ఫలితాలు రావడానికి కొద్ది రోజుల ముందు రాజధాని సామగ్రిని తరలించడం దారుణమని రాజధాని రైతులు ఆగ్రహం వ్యక్తం చేశారు.

# పిన్నెల్లి అనుచరులతో ప్రాణభయం

**అమరావతి,మే 30 (ఆంధ్రపత్రిక):** ఏపీ సార్వత్రిక ఎన్నికల్లో బాగంగా పోలింగ్ రోజు, ఆ తర్వాత మాచర్లలో వైసీపీ ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి, ఆయన సోదరుడు సృష్టించిన అరాచకం అంతా ఇంతా కాదు. పోలింగ్ కేంద్రాల్లో పిన్నెల్లి సోదరులు తెలుగుదేశం పార్టీ ఏజెంట్లపై హింసకు పాల్పడిన విషయం తెలిసిందే. అయితే టీడీపీ పోలింగ్ ఏజెంట్ నోముల మాణిక్యాలరావు పిన్నెలి చేతిలో తీవ్రంగా గాయపడ్డారు. గురువారం హైదరాబాద్‌లో టీడీపీ అధినేత నారాచంద్రబాబు నాయుడును తన నివాసంలో కలిశారు. పిన్నెల్లి సోదరుల అరాచకాన్ని బయటపెట్టాక తనకు ప్రాణహాని ఉందని ఆందోళన వ్యక్తం చేశాడు. పిన్నెల్లి సోదరుల అరాచకాలపై మీడియాతో మాట్లాడటం, పోలీసులకు ఫిర్యాదు ఇచ్చినప్పటి నుంచి మరింత కక్షగట్టారని చంద్రబాబుకు మాణిక్యాలరావు వివరించారు. ఎమ్మెల్యే, అతని సోదరుడు తనను, తన కుటుంబాన్ని అంతమొందించేందుకు ప్రైవేటు సైన్యాన్ని ఉసిగొల్పుతున్నారని ఆవేదన వ్యక్తం చేశాడు. ప్రాణభయంతో ప్రస్తుతం హైదరాబాద్‌లో తలదాచుకున్నానని అన్నారు. పిన్నెల్లి చేతిలో తనకు ప్రాణహాని ఉందని ఏపీ డీజీపీ హరీశ్ కుమార్ గుప్తాకు కూడా మొరపెట్టుకున్నానని వాపోయారు. ధైర్యంగా ఉండాలని, పార్టీ అండగా ఉంటుందని చంద్రబాబు భరోసా ఇచ్చారు. మాణిక్యాలరావు పోరాటాన్ని చంద్రబాబు అభినందించారు.

# సచివాలయంలో మంత్రుల ఛాంబర్ల ఖాళీ..

(మొదటిపేజీ తరువాయి)

ప్రారంభించారు. ఇందులో భాగంగా సాధారణ పరిపాలన శాఖ కీలక ఆదేశాలు జారీ చేసింది. ఈ మేరకు మంత్రులకు సర్కులర్లు పంపుతున్నట్లు తెలుస్తోంది. జీఏడీ ఆదేశాల ప్రకారం మంత్రులు తగు చర్యలు తీసుకోవాల్సి ఉంటుంది. రాష్ట్రంలో వచ్చే నెల 4న ఓట్ల లెక్కింపు ఫలితాల ప్రకటన ఉంటుంది కాబట్టి ఆలోపు అంటే జూన్ 3 కల్లా మంత్రులు రాష్ట్ర సచివాలయంలోని తమ ఛాంబర్లు ఖాళీ చేయాలని సాధారణ పరిపాలన శాఖ ఆదేశాలు జారీ చేసింది. కొత్త మంత్రుల కోసం వీటిని సిద్ధం చేయాల్సి ఉంటుంది కాబట్టి జూన్ 3లోపు ఖాళీ చేసి తమకు అప్పగించాలని కోరింది. ఆలోపు మంత్రులు, వారి సిబ్బంది వారికి సంబంధించిన వస్తువులు ఏవైనా ఉంటే వాటిని తీసుకెళ్లేందుకు అనుమతించనుంది. జూన్ 3 కల్లా తమకు సంబంధించిన వస్తువులను ఛాంబర్ల నుంచి తీసుకెళ్లేందుకు మంత్రులు, వారి సిబ్బందికి అనుమతిస్తారు. ఈ సమయంలో ఇతర వస్తువులు తీసుకెళ్లేందుకు వీలు ఉండదు. ఈ మేరకు వాహనాల తనిఖీలు నిర్వహించేలా సచివాయ భద్రత చూస్తున్న ఎస్పీఎఫ్ సిబ్బందికి ఆదేశాలు జారీ చేస్తున్నారు. జూన్ 3 కల్లా సచివాలయంలో ఛాంబర్లన్నీ ఖాళీ అయితే అదే రోజు వాటికి తాళాలు వేస్తారు. అనంతరం కొత్త ప్రభుత్వ ఏర్పాటు లోగా వాటిని కొత్త మంత్రుల కోసం సిద్ధం చేస్తారు. మంత్రివర్గ ప్రమాణస్వీకారం తర్వాత వారికి ప్రభుత్వ ఆదేశాల మేరకు కేటాయింపులు చేస్తారు.

# మళ్లీ మాదే అధికారం

(మొదటిపేజీ తరువాయి)

తెలిసిందే. 175 స్థానాలకుగానూ 151 చోట్ల విజయం సాధించి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసింది. ఆ ఎన్నికల్లో టీడీపీ 23 స్థానాలకు పరిమితం కాగా, జనసేన ఒకే ఒక నియోజకవర్గంలో విజయం సాధించింది. ఆ జ్ఞాపకాలను వైసీపీ అధ్యక్షుడు, ఏపీ సీఎం వైఎస్ జగన్మోహ నరెడ్డి మరోసారి స్మరించుకున్నారు. సరిగ్గా ఐదేళ్ల క్రితం ఇదే రోజన మన పార్టీ అధికారంలోకి వచ్చిందన్న వైఎస్ జగన్.. కులం, మతం, ప్రాంతం, రాజకీయాలు చూడకుండా ప్రతి కుటుంబానికీ మంచి చేసిందని తెలిపారు. ప్రజల దీవెనలతో మరోసారి వైసీపీ అధికారంలోకి రాబోతోందని అన్నారు. ఈ మేరకు ఎక్స్‌లో ఆసక్తికర పోస్ట్ చేశారు. 'దేవుడి దయ, ప్రజలిచ్చిన చారిత్రాత్మక తీర్పుతో సరిగ్గా ఐదేళ్ల క్రితం ఇదే రోజన మన పార్టీ అధికారంలోకి వచ్చింది. కులం, మతం, ప్రాంతం, రాజకీయాలు చూడకుండా ప్రతి కుటుంబానికీ మంచి చేసింది. ప్రజలందరి దీవెనలతో మళ్లీ ఏర్పాటుకానున్న మన ప్రభుత్వం ఇదే మంచిని కొనసాగిస్తూ రాష్ట్ర సమగ్రాభివృద్ధి దిశగా మరిన్ని అడుగులు ముందుకేస్తుంది..' అని వైఎస్ జగన్మోహనరెడ్డి ట్వీట్ చేశారు. ఆ పోస్ట్ నెట్టింట వైరల్ అవుతోంది.

# ఇండియా కూటమిదే అధికారం

**న్యూఢిల్లీ,మే 30 :** లోక్ సభ ఎన్నికల్లో ఇండియా నిర్ణయాత్మక తీర్పును పొందుతుందని , 48 గంటల్లోనే ప్రధానిని ఎన్నుకుంటుందని కాంగ్రెస్ నాయకుడు జైరామ్ రమేశ్ గురువారం తెలిపారు. ఇండియా బ్లాక్ గరిష్ఠ సీట్లను పొందగలదని కూడా ఆయన తెలిపారు. ఏడోదశ లోక్‌సభ ఎన్నికల ప్రచారం చివరి రోజున ఆయన మీడియాతో మాట్లాడుతూ 'ఇండియన్ నేషనల్ డెవలప్ మెంట్ ఇన్‌క్లూజివ్ అలెయెన్స్(ఇండియా) దిగువ సభలో 272కు పైగా సీట్లు గెలుచుకుంటుందన్న ధీమా వ్యక్తం చేశారు.ఇండియా 'జన్బంధన్' పార్టీలో ప్రజా తీర్పును పొందాక ఎన్ డిఏ పార్టీలు కూడా సంకీర్ణంలో చేరతాయి. అయితే కాంగ్రెస్ అధిష్ఠానం ఎవరిని తీసుకోవాలి, ఎవరిని తీసుకోకూడదనేది నిర్ణయిస్తుందని పేర్కొన్నారు.

# ముగిసిన ఎన్నికల ప్రచారం

(మొదటిపేజీ తరువాయి)

సభలో ప్రధాని ప్రసంగిస్తూ గడచిన పదేళ్లలో దేశం ఎవరూ ఊహించనంత అభివృద్ధిని సాధించిందని తెలిపారు. పేదల సంక్షేమమే తన ప్రభుత్వ ప్రధాన ప్రాధాన్యతగా ఆయన ప్రకటించారు. ఇదే తాను గురు రవిదాస్ నుంచి పొందిన అతి గొప్ప స్ఫూర్తి ఆయన చెప్పారు. జలంధర్, హోషియార్‌పూర్ ప్రజలకు ఉపయోగపడే ఆదంపూర్ విమానాశ్రయానికి గురు రవిదాస్ పేరు పెట్టాలన్నదే తన ఆకాంక్షని ఆయన చెప్పారు. ప్రస్తుత లోక్‌సభ ఎన్నికలకు సంబంధించి ఇదే తన చివరి ప్రచార సభని మోడీ తెలియచేస్తూ హోషియార్‌పూర్‌ను చిన్న కాశీగా పిలుస్తారని, ఇది గురు రవిదాస్ తపోభూమి అని చెప్పారు. వారణాసి నుంచి తాను ఎంపీగా ఉన్నానని, గురు రవిదాస్ ఇక్కడ జన్మించారని, అందువల్ల ఈ పుణ్యభూమి తన ఎన్నికల ప్రచారాన్ని ముగించడం గర్వకారణమని ఆయన తెలిపారు.కాంగ్రెస్, ఇండియా కూటమిపై ఆరోపణలు గుప్పిస్తూ సర్జికల్ స్ట్రైక్‌కు వారు సాక్ష్యాలు అడిగారని, సైన్యం గురించి వారు ఏనాడూ ఆలోచించలేదని అన్నారు. ఆ పార్టీలు అధికాంలో ఉండగా ప్రభుత్వ ఖజానాను ఖాళీ చేశాయని ఆయన విమర్శించారు. అవినీతిలో కాంగ్రెస్ డబుల్ పిహెచ్‌డి చేసిందని ఆయన ఆరోపించారు. పంజాబ్‌లో అధికారంలో ఉన్న ఆప్‌పై కూడా ఆయన ధ్వజమెత్తారు. పరిశ్రమలు, వ్యవసాయాన్ని ఆ పార్టీ నాశనం చేసిందని ఆయన ఆరోపించారు. వికసిత్ భారత్ స్వప్నం కోసం ప్రతి భారతీయుడు కట్టుబడి ఉన్నారని, ప్రజలు తనకు ఆశీస్సులు అందచేస్తున్నారని ప్రధాని తెలిపారు. జూన్ 1న పంజాబ్‌లోని 13 లోక్‌సభ స్థానాలకు ఏడవ దశ ఎన్నికలలో పోలింగ్ జరగనున్నది. హోరాహోరీగా సాగిన లోక్ సభ ఎన్నికల ప్రచారం ముగిసింది. జూన్ 1న 8 రాష్ట్రాల్లోని 57 పార్లమెంటరీ నియోజకవర్గాల్లో పోలింగ్ జరగనుంది. చివరి దశ ఎన్నికల్లో మొత్తం 904 మంది పోటీ పడుతున్నారు. గురువారం సాయంత్రం 5 గంటలకు ప్రచారం ముగిసింది. దీంతో లోక్‌సభ ఎన్నికల అంకంలో ప్రచార పర్వానికి తెరపడినట్లయింది. ఈసారి ఎన్నికల్లో రాజ్యాంగం, ఎస్సీ, ఎస్టీ, బీసీ రిజర్వేషన్ల రద్దు అంశం కీలకంగా మారింది. రామమందిరం నినాదంతో



ఎన్నికల ప్రచారాన్ని ప్రారంభించిన బీజేపీ చివరకు రిజర్వేషన్లు రద్దు చేయం.. రాజ్యాంగాన్ని కాపాడుతామని వివరణ ఇచ్చుకునే దిశగా టర్న్ అయ్యింది.

**కన్యాకుమారి చేరుకున్న ప్రధాని మోడీ**

సార్వత్రిక ఎన్నికల ప్రచారం ముగించుకుని ప్రధాని మోదీ తమిళనాడు లోని కన్యాకుమారి చేరుకున్నారు. అనంతరం ఆయన నేరుగా భగవతి అమ్మన్ దేవాలయానికి వెళ్లారు. అక్కడ ప్రత్యేక పూజలు చేశారు. ఆయనకు తీర్థ ప్రసాదాలతోపాటు శాలువ, అమ్మవారి ఫొటోను ఆలయ పూజారులు అందజేశారు. ఆ తర్వాత స్థానిక వివేకానంద రాక్ వద్దకు చేరుకున్నారు. అక్కడ రామకృష్ణ పరమహంస, శారదాదేవి, స్వామి వివేకానంద చిత్రపటాల వద్ద పూలు ఉంచి నమస్కరించారు.

# ప్రచారంలో మోదీ అనేక ఉల్లంఘనలు

(మొదటిపేజీ తరువాయి)

ఉన్నప్పటికీ.. వాటిని ఉల్లంఘించారన్నారు. అయినా ఇసి ఎలాంటి చర్యలు తీసుకోలదేన్నారు. తాము కొన్ని సందర్భాల్లో ఫిర్యాదు చేశామని అన్నారు. లోక్‌సభ ఎన్నికల తుదిదశ ప్రచారానికి చివరిరోజైన గురువారం ఆయన ఢిల్లీలోని పార్టీ ప్రధాన కార్యాలయంలో మీడియాతో మాట్లాడారు. జూన్ 4న ప్రత్యామ్నాయ సర్కారు ఏర్పడేలా ప్రజలు తీర్పు ఇస్తారన్న నమ్మకం ఉందని చెప్పారు. గత 15 రోజుల్లో మోదీ తన ప్రసంగాల్లో 232 సార్లు కాంగ్రెస్ పేరును ప్రస్తావించారు. 758 సార్లు సొంత పేరునే తలుచుకున్నారు. నిరుద్యోగ సమస్య గురించి మాత్రం ఒక్కసారి కూడా మాట్లాడలేదని ప్రధాని ప్రచార తీరును ఖర్గే ఎండగట్టారు. స్పష్టమైన ఆధిక్యంతో 'ఇండియా' కూటమి అధికారంలోకి వస్తుందని ఆశాభావం వ్యక్తంచేస్తూ.. దేశానికి సమ్మిళిత, జాతీయవాద ప్రభుత్వాన్ని అందిస్తామన్నారు. ప్రస్తుత ప్రభుత్వానికి మరోసారి అవకాశమిస్తే ప్రజాస్వామ్యాన్ని అంతం చేయడం ఖాయమనే అభిప్రాయం ప్రజల్లోనూ వ్యక్తమవుతోందన్నారు. గాంధీపై సినిమా తీసేవరకు ఆయన గురించి ప్రపంచానికి పెద్దగా తెలియదంటూ మోదీ చేసిన వ్యాఖ్యలు హాస్యాస్పదమని ఖర్గే కొట్టిపారేశారు. గాంధీ గురించి బహుశా ఆయన చదివి ఉండకపోవచ్చు. కానీ, మహాత్ముడు ప్రపంచవ్యాప్తంగా తెలుసు. ఐరాస సహా వివిధ ప్రదేశాల్లో బాపూజీ విగ్రహాలు ఉన్నాయి. ఒకవేళ మోదీకి గాంధీ గురించి తెలియకపోతే.. రాజ్యాంగం గురించి కూడా పెద్దగా తెలియనట్లే. జూన్ 4 తర్వాత ఎలాగో చాలా ఖాళీ సమయం దొరుకుతుంది. అప్పుడు గాంధీ ఆత్మకథ చదివి, ఆయన గురించి తెలుసుకోవాలని ఎద్దేవా చేశారు.లోక్‌సభ ఎన్నికల ప్రచారానికి చివరి రోజున కాంగ్రెస్ అధ్యక్షులు మల్లికార్జున్ ఖర్గే ప్రధాని మోదీపై తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. గాంధీజీపై ప్రధాని చేసిన వ్యాఖ్యలను ఆయన ఖండించారు. మహాత్మాగాంధీ గురించి సినిమా చూసిన తర్వాత చాలామంది తెలుసుకున్నారని మోదీ చేసిన వ్యాఖ్యలపై ఖర్గే స్పందిస్తూ.. ప్రధానమంత్రి చదువుకుని ఉంటే ఇలాంటి మాటలు చెప్పువారుకాదన్నారు. ఆయన ప్రకటన ఆశ్చర్యం కలిగిస్తోందన్నారు. గాంధీ గురించి ప్రధానికి తెలియకపోతే రాజ్యాంగం గురించి కూడా తెలియదని అన్నారు. జూన్ 4 తర్వాత మోదీకి ఖాళీ సమయం దొరికితే గాంధీ ఆత్మకథ, సత్యంతో నా అనుభవాలు పుస్తకాలను తప్పక చదవాలన్నారు. ఇకపోతే ప్రధాని మోదీ రాజకీయాలు ద్వేషంతో నిండిపోయాయని ఖర్గే విమర్శించారు. ఈ ఎన్నికలు చిరకాలం గుర్తుండిపోతాయని ఖర్గే పేర్కొన్నారు. దేశంలోని ప్రతి పౌరుడు కుల, మతాలకు అతీతంగా ఏకతాటిపైకి వచ్చి ఓట్లు వేశారన్నారు. మోదీ మాయమాటలను దేశ ప్రజలు నమ్మలేదన్నారు. జూన్4 తర్వాత కేంద్రంలో ఇండియా కూటమి ప్రభుత్వం రాబోతుందని ఖర్గే తెలిపారు.కన్యాకుమారిలో ప్రధాని మోదీ ధ్యానం చేయడానికి వెళ్లడంపై ఖర్గే ఘాటుగా స్పందించారు. వివేకానంద కేంద్రంలో ధ్యానం చేయడం వల్లనో, గంగలో స్నానం చేయడం వల్లనో విజ్ఞానం లభించదని,చదువుకోవడం ద్వారా జ్ఞానం లభిస్తుందన్నారు. కాంగ్రెస్ మేనిఫెస్టోను మతంతో ముడిపెట్టి బీజేపీ మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్‌ను ఉల్లంఘించిందని ఖర్గే పేర్కొన్నారు. ఎన్నికలకు ముందే కాంగ్రెస్ బ్యాంకు ఖాతాలను స్తంభింప చేశారన్నారు. మోదీ ప్రభుత్వం నియంతృత్వం వైపు వెళుతోందని, ఈ ప్రభుత్వం రాజ్యాంగంపై దాడి చేస్తుందని ఖర్గే విమర్శించారు.

# ఏపీలో అసైన్డ్ ల్యాండ్స్ స్కాంపై విచారణ చేయాలి

**- రిటైర్డ్ ఐఏఎస్ పీవీ రమేష్ డిమాండ్**

**అమరావతి,మే 30 (ఆంధ్రపత్రిక):** 1953లో ఆంధ్రప్రదేశ్ లో లక్షలాది ఎకరాలను పేదలకు .. జీవనోపాధి కోసం అసైన్ చేశారని పీవీ రమేష్ తెలిపారు. ఈ భూమి పూర్తిగా వారి జీవనోపాధి కోసమే కానీ అమ్మకానికి కాదన్నారు.అయితే ప్రస్తుత ప్రభుత్వం 2023లో అసైన్డ్ ల్యాండ్స్ చట్టానికి సవరణ చేసిందని తెలిపారు. ఈ చట్టం వల్ల పేద ఎస్సీ, ఎస్టీ, బీసీల అసైన్డ్ ల్యాండ్స్ ను పెద్ద ఎత్తున ధనవంతులు, అధికార బలం ఉన్న వారు లాగేసుకునే అవకాశం ఏర్పడిందన్నారు. ఏపీ ప్రభుత్వం 2023లో తీసుకు వచ్చిన చట్టం భూకబ్జాదారులకు ఓ వరంగా మారుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. వేల ఎకరాలు చేతులు మారిపోయే ప్రమదం ఉందన్నారు. తక్షణం ఏపీలో ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ తో పాటు అసైన్డ్ ల్యాండ్స్ చట్టాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. అలాగే విచారణ చేయించాలని .. వీటి వెనకు ఉన్న స్కాముల్ని బయట పెట్టాలని కోరారు. ప్రస్తుతం ఏపీలో అసైన్డ్ ల్యాండ్స్ విషయంలో వివాదం జరుగుతోంది. సీఎస్ జవహర్ రెడ్డి, ఆయన కుమారుడు దాదాపుగా ఎనిమిది వందల ఎకరాల అసైన్డ్ ల్యాండ్స్ భూముల్ని బినామీల పేరుతో కొనుగోలు చేశారని వాటి విషయంలోనే రహస్య పర్యటనలు చేశారని జనసేన కార్పొరేటర్ మూర్తి యాదవ్ ఆరోపించారు. ఆయన పలువురు బినామీ పేర్లను కూడా ప్రకటించారు. అయితే తాను కానీ.. తన కుమారుడు కానీ విశాఖ, బోగాపురం ప్రాంతంలో ఎక్కడా భూములు కొనలేదని.. అసైన్డ్ ల్యాండ్స్ తమ పేరు మీద లేవని అంటున్నారు. మూర్తి యాదవ్ పై న్యాయపరమైన చర్యలు తీసుకుంటానని హెచ్చరించారు. అయితే ఎలాంటి చర్యలు అయినా తీసుకోవచ్చని.. సీబీఐతో విచారణ చేయించాలని మూర్తి యాదవ్ అంటున్నారు.మరో వైపు సీఎస్ పై టీడీపీ కూడా తీవ్రమైె ఆరోపణలు చేస్తోంది. ఈ సమయంలో అసైన్డ్ ల్యాండ్ చట్టం భూకబ్జా దారుల కోసమేనని .. విచారణ చేయించాలని పీవీ రమేష్ చేసిన వ్యాఖ్యలు ఆసక్తికరంగా మారాయి.

# తెలంగాణ రాజముద్ర విడుదల వాయిదా

**హైదరాబాద్,మే 30 (ఆంధ్రపత్రిక):** తెలంగాణ కొత్త లోగో అంటే అధికారిక రాజముద్ర ఖరారు అయ్యిందని, దానిని దశమ వార్షికోత్సవంలో విడుదల చేయాలని భావించిన కాంగ్రెస్ ప్రభుత్వం వెనక్కి తగ్గింది. దీనిని ప్రస్తుతానికి వాయిదా వేయాలని సిఎం రేవంత్ రెడ్డి నిర్ణయించారు. దీనిపై పూర్తిగా చర్చించి, తుదిరూపు ఇవ్వాలని ఆలోచిస్తున్నారు. హడావిడి నిర్ణయం తీసుకోరాదన్న ఆలో చనలో ఉన్నారు. లోగో దాదాపు ఖరారయ్యిందని గత 24 గంటలుగా హడావుడి జరిగింది. వరుసగా సిఎం రేవంత్ సమావేశాలు పెట్టి చర్చించారు. అదిగో ఇదిగో రిలీజ్ అంటూ కాంగ్రెస్ నేతల ప్రచార మడావిడి కనిపించింది. ఇక సోషల్ మీడియాలో అయితే ఇదిగో ఇదే ఫైనల్ లోగో అని ఫొటోలు తెగ వైరల్ అయ్యాయి. అయితే.. తెలంగాణ కొత్త రాజముద్ర ఆవిష్కరణ వాయిదా పడిం ది. తొలుత జూన్– 2 విడుదల చేయాలని భావించిన కాంగ్రెస్ సర్కార్ ఇప్పుడు వాయిదా వేస్తున్నట్లు ప్రకటించింది. జూన్ 2న కాకుండా మరో రోజున ఈ కార్యక్రమం చేపట్టాలని రేవంత్ సర్కార్ నిర్ణయించింది. దీనిపై ఉన్నతాధికారులు సీఎం రేవంత్ రెడ్డితో సంప్రదింపులు జరుపుతున్నారు. అయితే.. తెలంగాణ గీతం మాత్రమే జూన్ 2నే యధావిధిగా విడుదల చేస్తారని తెలుస్తోంది. అయితే ప్రతిపక్షాలు, ప్రజా సంఘాలు, తెలంగాణ ప్రజల్లో ఓ వర్గం నుంచి వస్తున్న వ్యతిరేకతతో ప్రభుత్వం పునరాలోచనలో పడిందనే వాదన కూడా గట్టిగానే నడుస్తోంది. కొత్త లోగోలో కాకతీయ తోరణం, చార్మినార్ స్థానంలో అమరవీరుల స్థూపానికి రేవంత్ రెడ్డి సర్కార్ అవకాశం కల్పించినట్లు తెలుస్తోంది. చట్టానికి, న్యాయానికి, ధర్మానికి ప్రతీకలైన మూడు సింహాల లోగోను పైభాగంలో పొందు పరిచినట్లు కొన్ని చిత్రాలు నెట్టింట్లో వైరల్ అయ్యాయి. ఈ లోగోనే రేవంత్ ప్రభుత్వం దాదాపు ఖరారు చేసిందని వార్తలు వచ్చాయి. మొత్తం 40కిపైగా డిజైన్లను ప్రభుత్వం పరిశీలించగా.. ఒక్కటి మాత్రం ఖరారు చేసిందని టాక్. మరో రెండు రోజుల్లో అవతరణ ఉత్సవాల నేపథ్యంలో రిలీజ్ చేయాలని నిర్ణయించినప్పటికీ వాయిదా వేస్తున్నట్లు అధికారికంగా ప్రకటించడం జరిగింది. పలు రకాల లోగోలు డిజైన్ చేయగా.. రాజముద్రలో మూడు సింహాల జాతీయ చిహ్నం, వ్యవసాయం, తెలంగాణ అమరవీరుల స్తూపం, కాంగ్రెస్ పతాకంలోని రంగులకు చోటు లభించినట్లు తెలుస్తున్నది. ఈ లోగోను దాదాపు ఖరారు చేసినట్లు వార్తలు వచ్చాయి.

# పోస్టల్ బ్యాలెట్లపై ఈసి స్పష్టత

(మొదటిపేజీ తరువాయి)

ఉంటే సరిపోతుందని, సీల్ హోదా లేకున్నా ఓటు చెల్లుబాటు అయ్యే విధంగా గుర్తించాలని రిటర్నింగ్ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఆర్వో ధ్రువీకరణ తర్వాతే అటెస్టేషన్ అధికారి 13ఏ ఫాంపై సంతకం చేశారని, ఈ మేరకు ఏపీ సీఈవోకు కేంద్ర ఎన్నికల సంఘం ప్రిన్సిపల్ సెక్రటరీ అవినాష్ కుమార్ వెల్లడించారు. ఈ నిబంధనలపై వైసీపీ నాయకులు పేర్నినాని, మంత్రి మేరుగు నాగార్జున తదితరులు అభ్యంతరం తెలియజేస్తూ బుధవారం రాష్ట్ర ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేసింది. ఈ ఫిర్యాదు పై ఈసీ మరోసారి స్పష్టతను ఇచ్చింది. గతంలో స్టాంప్ లేకపోయినా, చేతితో రాసినా ఆమోదించాలని ఈసీ ఆదేశించారని గుర్తు చేశారు. కానీ ఇప్పుడు కొత్తగా అలా స్టాంప్ వెయ్యకపోయినా, చేత్తో రాయకపోయినా సరే ఆమోదించమని అంటున్నారని పేర్కొన్నారు. దేశంలో ఏ రాష్ట్రంలో లేని నిబంధన ఇక్కడే ఎందుకు తీసుకొచ్చారని వెల్లడించారు.ఎన్నికల ఫలితాలు మరో నాలుగు రోజులు మాత్రమే ఉన్న పరిస్థితుల్లో అధికార వైసీపీకి ఎన్నికల కమిషన్ ఇలా ఊహించని ఝలక్ ఇచ్చింది. పోస్టల్ బ్యాలెట్ ఓట్లపై వైసీపీ కొన్ని అభ్యంతరాలు వ్యక్తం చేసిన సంగతి తెలిసిందే. దీనిపై అటు హైకోర్టు..ఇటు ఎన్నికల కమిషన్‌ను వైసీపీ నేతలు సంప్రదించారు. అయితే ఈసీ మాత్రం వైసీపీ లేవనెత్తిన విషయాలపై స్పష్టమైన సమాధానం ఇచ్చింది. డిక్లరేషన్‌పై గెజిటెడ్ అధికారి సంతకం మాత్రమే ఉండి.. సీల్, హోదా లేకపోయినా ఆ ఓటు చెల్లుతుందని ఎలక్షన్ కమీషన్ ఆఫ్ ఇండియా తేల్చి చెప్పేసింది. దీంతో వైసీపీకి పెద్ద ఎదురుదెబ్బే తగిలినట్టయ్యింది.ఎన్నికల కౌంటింగ్ సమయంలో రిటర్నింగ్ అధికారి ఇటువంటి పోస్టల్ బ్లలెట్లను వ్యాలిడ్ చేయాలని క్లియర్ కట్‌గా ఈసీ ఆదేశాలు జారీచేసింది. ఈ మేరకు కొద్దిసేపటి క్రితం రాష్ట్ర సీఈఓ ముఖేష్ కుమార్ మీనాకు కేంద్ర ఎన్నికల సంఘం ప్రిన్సిపల్ సెక్రటరీ అవినాష్ కుమార్ లేఖ రాయడం జరిగింది. ఈ అంశంలో సీఈఓ ఇచ్చిన మెమోపై హైకోర్టులో ఈ రోజు వైసీపీ లంచ్ మోషన్ పిటిషన్ దాఖలు చేసింది. పోస్టల్ బ్యాలెట్ ఓట్ల లెక్కింపుపై ఈసీఐ మార్గదర్శకాలకు వ్యతిరేకంగా కొత్త రూల్స్ ఇచ్చిందని.. తద్వారా ఘర్షణలు జరిగే అవకాశం ఉందని పిటిషన్‌లో వైసీపీ పేర్కొంది. ఈ పిటిషన్‌ను అత్యవసరంగా ఇవాళే అత్యవసరంగా విచారించేందుకు న్యాయస్థానం సిద్ధమైంది. ఈలోపే సీఈఓ ఇచ్చిన మెమో సరైనదేనని కేంద్ర ఎన్నికల సంఘం లేఖలో స్పష్టం చేయ డంతో వైసీపీ కంగుతిన్నది.

# యథావిధిగా జవాన్ల నియామకం

(మొదటిపేజీ తరువాయి)

హామీ ఇచ్చారు. దాంతో పాటు వ్యవసాయ రుణాలను మాఫీ చేస్తామని పునరుద్ఘాటించారు. పూరీ జగన్నాథుడు మోదీకి భక్తుడని.. ఇటీవల ఓ బీజేపీ నేత ప్రకటించడం రాహుల్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ వ్యాఖ్యలతో ఒడిశా ప్రజలను అవమానించారని మండిపడ్డారు. ఒడిశాలోని భద్రక్ లోక్‌సభ పరిధిలోని సిములియాలో నిర్వహించిన ఎన్నికల ర్యాలీలో ఇవాళ రాహుల్ పాల్గొని.. మాట్లాడారు. రాజ్యాంగం, ప్రజాస్వామ్యాన్ని కాపాడుతామని ఆయన మాటిచ్చారు. ఆహారధాన్యాలపై ఇండియా కూటమి ఎమ్మెస్పీని చట్టబద్ధం చేస్తుందని చెప్పారు. ఒడిశాలో బీజేడీ, బీజేపీ కలిసే పనిచేస్తున్నాయన్న రాహుల్.. కేంద్రం ప్రభుత్వం తనపై 24 పరువు నష్టం, క్రిమినల్ కేసులు పెట్టిందని మండిపడ్డారు. అయినా కాషాయ పార్టీకి వ్యతిరేకంగా పోరాడుతున్నానని చెప్పారు. ఈ రెండు పార్టీలు పేద ప్రజల కోసం పనిచేయట్లేదని.. కేవలం ధనవంతుల కోసమే పనిచేస్తున్నాయని మండిపడ్డారు.ఇండియా కూటమి ప్రభుత్వం ఏర్పాటైన తరువాత.. రైతులు, నిరుద్యోగులు, యువకులు, మహిళల కోసం ప్రత్యేక పథకాలు ప్రవేశపెడతామని రాహుల్ చెప్పారు. ఉపాధి కూలీల రోజు కూలీని రూ.250 నుంచి రూ.400కి పెంచుతామని తెలిపారు.

# టోల్ ఛార్జీల బాదుడు తప్పదు



(మొదటిపేజీ తరువాయి)

గొప్పలు చెప్పుకుంటోంది. ఈ క్రమంలో అందుకు తగ్గట్లుగానే పెట్రో ధరలను బాగానే పెంచింది. వాహన ఛార్జీలను పెంచారు. తాజాగా మరోమారు టోల్ వలిచేందుకు కేంద్రం సిద్ధంగా ఉంది. వాహనదారులు కూడా అందుకు సిద్ధపడాల్సిందే. దేశ ప్రజానీకంపై మరోమారు టోల్‌ఛార్జీ భారం పడనుంది. ప్రస్తుత ధరలపై ఐదు నుండి ఏడు శాతం పెంచడానికి కసరత్తు జరుగుతోందని సమాచారం. లారీ యజమానుల లెక్కల ప్రకారం అన్ని రోడ్లపై కలిపి ప్రతి ఏడాది టోల్‌గేట్ల రూపంలో రూ.17 వేల కోట్లు వసూలు అవుతోంది. దీని ప్రకారం ఐదుశాతం పెంచితే రూ. 850 కోట్లు, ఏడుశాతం పెంచితే రూ.1190 కోట్లు భారం పడుతుందని లారీ యజమానుల సంఘం నాయకులు తెలిపారు. ఇది లెక్కల్లో కనిపించేదేనని, కనిపించని భారాలు ఇంకా ఉంటాయని వారు తెలిపారు. ఈ ఏడాది ఏప్రిల్‌లోనే టోల్ ఛార్జీలను బాదేయాలని చూసిన కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం సార్వత్రిక ఎన్నికల దరిమిలా ఆ నిర్ణయాన్ని వాయిదా వేసుకుంది. ఈ నేపథ్యంలో జూన్ మొదటి వారంలోనే టోల్ పెంపు నిర్ణయాన్ని అమలులోకి తీసుకువచ్చే అవకాశం ఉన్నట్లు సమాచారం. ప్రస్తుతం రాష్ట్రంలో 55 జాతీయ రహదారుల్లో 8683.15 కిలోమీటర్ల రోడ్లు ఉన్నాయి. వీటిపై సుమారు 72 వరకూ టోల్‌గేట్లు ఉన్నాయి. ఇచ్ఛాపురం నుండి తడ వరకూ ఉన్న 16వ నెంబరు జాతీయ రహదారిపై 16 టోల్‌ప్లాజాలు ఏర్పాటు చేశారు. 1997లో కిలోమీటర్లుకు రూ.1.50 పైసలు మాత్రమే వసూలు చేస్తామని కాంట్రాక్టర్లతో ఒప్పందం చేసుకున్న కేంద్రం లోని జాతీయ రహదారుల విభాగం ఇప్పుడు కిలోమీటరుకు లారీకి అయితే ఆరు నుండి ఎనిమిది రూపాయలు వరకూ వసూలు చేస్తోంది.

# జమ్ము-కశ్మీర్‌లో ఘోర ప్రమాదం

**కశ్మీర్,మే 30 :** జమ్ము-కాశ్మీర్‌లో ఘోర ప్రమాదం చోటు చేసుకుంది. ప్రయాణికులతో వెళ్తున్న బస్సు లోయలో పడింది. ఈ ప్రమాదంలో 22 మంది మృతి చెందగా.. 40 మందికి తీవ్ర గాయాలయ్యాయి. హర్యాణాలోని కురుక్షేత్ర నుంచి ప్రయాణికులను తీసుకెళ్తున్న బస్సు జమ్ములోని అఖ్నూర్ వద్దకు రాగానే అదుపు తప్పి ఒక్కసారిగా లోయలో పడిపోయింది. రోడ్డుపై నుంచి దాదాపు 150 అడుగులో లోయలోకి బస్సు బోల్తా పడింది. ఈ ప్రమాదం కలిధర్ జిల్లాలో చోటు చేసుకుంది. ఉత్తరప్రదేశ్‌లోని హత్రాస్ నుంచి ప్రయాణికులతో వెళ్తున్న బస్సు జమ్మూలోని అఖ్నూర్ తాండా సమీపంలో ప్రమాదానికి గురైంది. ప్రస్తుతం రెస్క్యూ టీం సహాయక చర్యలు చేపడు తోంది. శివ్ ఖోరీ ప్రాంతానికి యాత్రికులను తీసు కువెళుతుండగా ఈ ప్రమాం చోటు చేసుకుంది. ప్రమాదంలో గాయపడిన క్షతగాత్రులను జమ్మూలోని అఖ్నూర్ ప్రభుత్వ మెడికల్ కాలేజీ (జిఎంసి) ఆసుపత్రికి తరలించారు. అఖ్నూర్ సబ్ డిస్ట్రిక్ట్ హాస్పిటల్‌కు మృతదేహాలను తరలించారు. ప్రమాదానికి సంబంధించి పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది. జమ్మూ సమీపంలోని అఖ్నూర్‌లో జరిగిన బస్సు ప్రమాదం పట్ల భారత రాష్ట్రపతి ఎక్స్ వేదికగా తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. గాయపడినవారు త్వరగా కోలుకోవాలని కోరుకుంటున్నట్లు ట్వీట్ చేశారు. అఖ్నూర్ బస్సు ప్రమాదంలో మృతి చెందిన వారి పట్ల ప్రధాని మోదీ ప్రగాఢ సానుభూతి తెలిపారు. మృతుల కుటుంబాలకు రూ.2 లక్షలు, క్షతగాత్రులకు రూ.50 చొప్పున ఎక్స్‌గ్రేషియా ప్రకటించారు.

# గేమింగ్ జోన్స్, ఎగ్జిబిషన్లలో పూర్తి భద్రత



- నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవు
- జిల్లాస్థాయి కమిటీ ఆధ్వర్యంలో విస్తృత తనిఖీలు
- నాణ్యతా ప్రమాణాలతో మాక్‌డ్రిల్స్ నిర్వహణ
- జిల్లా కలెక్టర్ ఎస్.డిల్లీరావు

**విజయవాడ, మే 30 (ఆంధ్రపత్రిక):**ఎన్‌టీఆర్ జిల్లా పరిధిలో విజయవాడతో పాటు వివిధ ప్రాంతాల్లోని గేమింగ్ జోన్స్, ఎగ్జిబిషన్లు తదితరాలు అగ్ని ప్రమాదాలు వంటి విపత్తులు సంభవించకుండా నిబంధనల మేరకు పూర్తిస్థాయిలో భద్రతా ప్రమాణాలు పాటించాల్సిందేనని.. నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవని జిల్లా కలెక్టర్ ఎస్.డిల్లీరావు హెచ్చరించారు. గుజరాత్‌లోని రాజ్‌కోట్‌లో ఈ నెల 25న ఓ గేమింగ్ జోన్‌లో జరిగిన ఘోర అగ్నిప్రమాదంలో అనేక మంది మరణించారు. ఈ నేపథ్యంలో జిల్లాలోని పరిస్థితులను సమీక్షించడంతో పాటు గేమింగ్ జోన్స్, ఎగ్జిబిషన్స్, విద్యా సంస్థలు, షాపింగ్ మాల్స్, ఆసుపత్రులు, మల్టీప్లెక్స్‌లు తదితరాల్లో అగ్ని ప్రమాదాలు జరక్కుండా చేసిన ఏర్పాట్లు, జిల్లాస్థాయి కమిటీ ఆధ్వర్యంలో విస్తృత తనిఖీలు, గుర్తించిన అంశాలతో నివేదికల రూపకల్పన, లోపాలు ఏవైనా ఉంటే యుద్ధప్రాతిపదికన సరిదిద్దుకునేలా చర్యలు తీసుకునేందుకు అనుసరించాల్సిన కార్యాచరణ తదితరాలపై జిల్లా కలెక్టర్ డిల్లీరావు.. జాయింట్ కలెక్టర్ పి.సంపత్ కుమార్, విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ తదితరులతో కలిసి గురువారం క్యాంపు కార్యాలయం నుంచి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. అగ్నిమాపక, రెవెన్యూ, ఆర్ అండ్ బీ, మునిసిపల్, పంచాయతీరాజ్, విద్యుత్ తదితర శాఖల అధికారులతో చర్చించారు. ఈ సందర్భంగా కలెక్టర్ డిల్లీరావు మాట్లాడుతూ భవంతుల్లో అగ్ని ప్రమాదాలు సంభవించకుండా పటిష్ట చర్యలు తీసుకోవడంతో పాటు ఒకవేళ ఏదైనా ప్రమాదం జరిగితే తక్షణ స్పందన ప్రణాళికను అమలుచేయగలిగే సామర్థ్యాన్ని పెంపొందించుకునేలా చర్యలు తీసుకోవాలన్నారు. రెవెన్యూ, పోలీస్, మునిసిపల్, పంచాయతీరాజ్, విద్యుత్, ఆర్ అండ్ బీ, అగ్నిమాపక తదితర శాఖల అధికారులతో ఏర్పాటు చేసిన జిల్లాస్థాయి కమిటీ జిల్లా కలెక్టర్ మార్గనిర్దేశనంతో విస్తృతంగా తనిఖీలు చేపట్టి.. నివేదికలు సమర్పించాలన్నారు. సరైన ప్రణాళిక ప్రకారం అమ్యూజ్‌మెంట్ పార్కులు, గేమింగ్ జోన్స్, ఎగ్జిబిషన్లతో పాటు విద్యా సంస్థలు, ఆసుపత్రులు, థియేటర్లు తదితరాల్లో తనిఖీలు చేపట్టాలన్నారు. నాణ్యతా ప్రమాణాలతో ఎప్పటికప్పుడు మాక్ డ్రిల్స్ నిర్వహించాలని సూచించారు. వాణిజ్య భవంతుల్లో అగ్ని ప్రమాదాల భద్రతా పరికరాలను 100 శాతం ఉండేలా చూడటంతో పాటు వాటిని సరిగా వినియోగించడంపై సిబ్బందికి శిక్షణ ఇవ్వాలన్నారు. అలారమ్ సిస్టమ్, పబ్లిక్ అడ్రెసింగ్ సిస్టమ్, సూచికలు, సరైన విధంగా ఎగ్జిట్ ఏర్పాటు తదితర ప్యాసివ్ ఫైర్ ప్రొటెక్షన్ చర్యలపైనా దృష్టిసారించేలా చూడాలన్నారు. ముఖ్యంగా సెంట్రలైజ్డ్ ఏసీ ఉన్న భవంతులపై దృష్టిసారించాలని జిల్లా కలెక్టర్ ఎస్.డిల్లీరావు సూచించారు. సమావేశంలో విజయవాడ ఆర్‌డీవో బీహెచ్ భవానీ శంకర్, నందిగామ ఆర్‌డీవో ఎ.రవీంద్రరావు, తిరువూరు ఆర్‌డీవో కె.మాధవి, జిల్లా అగ్నిమాపక అధికారి ఏవీ శంకరరావు, మునిసిపల్ కమిషనర్లు, వివిధ శాఖల అధికారులు తదితరులు హాజరయ్యారు.



గవర్నర్‌పేట శ్రీ షిరిడీ నాగసాయిబాబా మందిరంలో శ్రీ నాగమానసాదేవి అమ్మవారికి గురువారం ప్రీతికరమైన రోజు కావటంతో.. ఈ సందర్భంగా మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారికి పసుపు, కుంకుమ, గాజులు హారతులు సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. శ్రీ నాగమానసాదేవి అమ్మవారిని మహాలక్ష్మీదేవిగా పూజించి వేపమండలు, పుష్పమాలలు వేసి అమ్మవారిని మహాలక్ష్మిగా అలంకరించారు. మందిర వ్యవస్థాపకులు సుధాస్వామి మందిరానికి వచ్చిన మహిళలకు, భక్తులకు లక్ష్మీదేవి స్వరూపమైనటువంటి చీపుర్లు పంపిణీ చేశారు.



మాజీ ముఖ్యమంత్రివర్యులు తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడుని మర్యాదపూర్వకంగా కలిసిన ఒంగోలు పార్లమెంటు అభ్యర్థి మాగుంట శ్రీనివాసులు రెడ్డి, యువ నాయకులు మాగుంట రాఘవ రెడ్డి

# హైకోర్టులో పిటిషన్

## దర్యాప్తు అధికారులు తనను టార్గెట్ చేస్తున్నారు: పిన్నెల్లి



**అమరావతి, మే 30 (ఆంధ్రపత్రిక):**ఎన్నికల సందర్భంగా తనపైన నమోదైన కేసుల్లో విచారణ అధికారులను మార్చాలంటూ మాచర్ల వైకాపా ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి హైకోర్టులో లంచ్ మోషన్ పిటిషన్ దాఖలు చేశారు. పిటిషన్‌ను అనుమతించిన న్యాయస్థానం విచారణ జరిపింది. దర్యాప్తు అధికారులు తనను టార్గెట్ చేస్తున్నారని పిన్నెల్లి పేర్కొన్నారు. ఎమ్మెల్యే వినతిపై శుక్రవారానికల్లా నిర్ణయం వెలువరించాలని కేంద్ర ఎన్నికల సంఘానికి హైకోర్టు ఆదేశాలు జారీ చేసింది. ప్రధానంగా దర్యాప్తు అధికారులతో పాటు ఐజీని కూడా మార్చాలని పిన్నెల్లి పిటిషన్లో కోరారు.

# పోస్టల్ బ్యాలెట్‌పై హైకోర్టులో వైసీపీ పిటిషన్

- ఎన్నికల కమిషన్ ఇచ్చిన మెమోలను సవాల్ చేస్తూ వైసీపీ నేత లేళ్ల అప్పిరెడ్డి లంచ్ మోషన్ పిటిషన్ దాఖలు
- ఉద్యోగులంతా కూటమి వైపు మొగ్గు చూపడంతోనే వైసీపీ హైకోర్టుకు వెళ్లిందంటున్న తెదేపా నేతలు



**అమరావతి, మే 30 (ఆంధ్రపత్రిక):** పోస్టల్ బ్యాలెట్ల చెల్లుబాటు అంశంలో హైకోర్టును వైసీపీ ఆశ్రయించింది. ఎన్నికల కమిషన్ ఇచ్చిన మెమోలను సవాల్ చేస్తూ వైసీపీ నేత లేళ్ల అప్పిరెడ్డి లంచ్ మోషన్ పిటిషన్ దాఖలు చేశారు. పోస్టల్ బ్యాలెట్ పేపర్ వెనక రిటర్నింగ్ అధికారి సీల్ వేయకపోయినా చెల్లుబాటు అవుతుందని ఇప్పటికే ఎన్నికల కమిషన్ స్పష్టం చేసింది. డిక్లరేషన్‌పై గెజిటెడ్ అధికారి సంతకం ఉండి సీల్ లేకపోయినా చెల్లుబాటు అవుతుందని చెప్పడంతో ఆయన హైకోర్టుకు వెళ్లారు. ఈ మెమోలు కొట్టివేయాలని లంచ్ మోషన్ పిటిషన్ దాఖలు చేశారు. ఉద్యోగులంతా కూటమి వైపు మొగ్గు చూపడంతోనే వైసీపీ హైకోర్టుకు వెళ్లిందని తెదేపా నేతలు చెప్తున్నారు. పోస్టల్ బ్యాలెట్ ఓట్లు చెల్లుబాబు కాకుండా చూసేందుకు వైసీపీ కుటిల రాజకీయాలు చేస్తోందని మండిపడుతున్నారు. ఉద్యోగులంతా కూటమి మద్దతు తెలుపుతున్నారని, ఆ విషయం వైసీపీ అధిష్ఠానానికీ తెలుసన్నారు. అందుకే ఓట్లు చెల్లుబాటు కాకుండా చేసి తమ ఓటు శాతాన్ని పెంచుకోవాలనే ఉద్దేశంతోనే హైకోర్టును ఆశ్రయించారని మండిపడుతున్నారు.

# పోలీసులకు ధమ్కీ...



దాస్ క దమ్కీ హీరోయిన్ నివేదా పేతురాజ్‌కు సంబంధించిన ఓ వీడియో ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. పోలీసులతో ఆమె గొడవపడుతున్నట్లు ఉన్న ఆ వీడియో చూసినవారంతా తమదైన శైలిలో కామెంట్స్ చేస్తున్నారు. ఇంతకీ అందులో ఏముందంటే.. కారులో ప్రయాణిస్తోన్న నివేదను పోలీసులు ఆపి డిక్కీ ఓపెన్ చేయాలని కోరారు. దీనికి ఆమె అంగీకరించకపోగా కోపంగా మాట్లాడారు. 'రోడ్డు వరకు వెళ్తున్నాను. నా దగ్గర పేపర్స్ అన్నీ కరెక్ట్‌గానే ఉన్నాయి. కావాలంటే చెక్ చేసుకోండి. డిక్కీలో ఏం లేవు. అర్థం చేసుకోండి. ఇది పరువుకు సంబంధించిన విషయం. ఇప్పుడు చెప్పినా మీకు అర్థం కాదు. నేను డిక్కీ ఓపెన్ చేయలేను' అని కోపంగా చెప్పారు. ఇదంతా రికార్డు చేస్తున్న వ్యక్తి ఫోన్ ను ఆమె లాగేసుకున్నారు. అయితే ఇది చూసిన నెటిజన్లు కావాలనే ఇలా చేశా రని కామెంట్స్ చేస్తున్నారు. ఏదైనా ప్రమోషన్స్ కోసం ఇదంతా చేసుండొచ్చని భావిస్తున్నారు.'మెంటల్ మదిలో' అంటూ టాలీవుడ్‌కు ఎంట్రీ ఇచ్చిన నివేద.. చివరిసారి విశ్వక్ సేన్ 'దాస్ కా ధమ్కీ'లో కనిపించారు. ప్రస్తుతం ఏ ప్రాజెక్ట్‌ను ప్రకటించ లేదు. దీంతో తన అప్‌కమింగ్ మూవీ కోసం ఇలా ప్రాంక్ చేసి ఉండొచ్చని కొందరు అభిప్రాయ పడుతున్నారు.

# యోగిబాబు ప్రధాన పాత్రలో 'జోర కైతట్టుంగ'



ప్రముఖ హాస్య నటుడు యోగిబాబు ప్రధాన పాత్ర లో 'జోర కైతట్టుంగ' అనే పేరుతో ఓ కొత్త చిత్రం రూపుదిద్దుకుంది. 'తీకులిక్కుం పచ్చై మరం' అనే చిత్రానికి దర్శకత్వం వహించిన వినీష్ మిలీనియం ఈ సినిమాకు డైరెక్షన్ చేస్తున్నారు. వామా ఎంటర్‌టైన్మెంట్ బ్యానరులో జహీర్ అలీ నిర్మాణంలో ఈ చిత్రం తెరకెక్కుతుంది. ఈ సినిమా ఫస్ట్‌లుక్‌ను మక్కల్ సెల్వన్ విజయ్ సేతుపతి, శక్తి ఫిలిమ్స్ అధినేత శక్తివేలన్ తాజాగా రిలీజ్ చేశారు.జాతీయ అవార్డు గ్రహీత సినిమాటోగ్రాఫర్ మధు అంబాట్ ఛాయాగ్రహణం అందించే ఈ చిత్రానికి ఎడిటింగ్ సాబు జోసెఫ్, నేపథ్య సంగీతం జితన్ రోషన్, సంగీతం ఎస్.ఎన్. అరుణగిరి. యోగిబాబు స్క్రీన్ జర్నీలో ఈ చిత్రం ఒక కీలక మలుపు చిత్రంగా నిలుస్తుందని, చిత్ర నిర్మాణం పూర్తి చేసుకోగా, పోస్ట్ ప్రొడక్షన్ పనులు కూడా దాదాపుగా పూర్తయ్యాయని దర్శకుడు వినీష్ తెలిపారు. ఇందులో హరీష్ ప్యారెడీ, విక్రమ్ ఫేం వాసంతి, జాహీర్ అలీ, మణిమారన్, శాంతిదేవి, మేనక, నైరా అరువి బాలా, మూర్, శ్రీధర్ తదితరులు నటించారు.

# ఆసక్తికరంగా హరోంహర మూవీ ట్రైలర్



'యుద్ధం ఎవరితోనైనా సేయొచ్చు.. ఆయుధాలు సేసేవాడితో కాదు' అంటున్నారు సుధీర్‌బాబు. ఆయన హీరోగా నటించిన చిత్రం 'హరోం హర'. జ్ఞానసాగర్ ద్వారక దర్శకుడు. సుమంత్ జి.నాయుడు నిర్మాత. మాళవిక శర్మ కథానాయిక. సునీల్ ముఖ్య పాత్ర పోషించారు. ఇప్పటికే చిత్రీకరణ పూర్తి చేసుకున్న ఈ మూవీ జూన్ 14న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ సందర్భంగా గురువారం చిత్ర ట్రైలర్ విడుదల చేశారు. సుధీర్‌బాబు తుపాకీ తయారు చేయడంతో మొదలైన ట్రైలర్ ఆద్యంతం అలరించేలా ఉంది. 1989లో చిత్తూరు నేపథ్యంలో సాగే కథ, కథనాలతో ఈ మూవీని తీర్చిదిద్దినట్లు ప్రచార చిత్రాలు చూస్తే అర్థమవుతోంది.

# రిస్క్ తీసుకోలేను



కాజల్ అగర్వాల్ సెకెండ్ ఇన్నింగ్స్‌లోనూ దూసుకుపోతున్న సంగతి తెలిసిందే. సీనియర్ హీరోలకు పర్ఫెక్ట్‌గా ఛాయిస్‌గా కనిపించడంతో సీనియర్లంతా ఆమెకే ఓటేస్తున్నారు. మరోవైపు లేడీ ఓరియేంటెడ్ చిత్రాల్లోనూ అవకాశాలు అందుకుంటుంది. అయితే కాజల్ మాత్రం మునుపటిలా సినిమాలు చేయనంటోంది. ఇప్పు డు ఎంతో సెలక్టివ్‌గా ఎంపిక చేసుకోవాల్సి వస్తోందని...అందులోనూ రిస్క్ తీసుకోవడానికి ఏమాత్రం సిద్ధంగా లేనని తెలిపింది. అందుకు కొన్ని ప్రత్యేక కారణాలు సైతం చెప్పుకొచ్చింది. 'కుటుంబ బాధ్యతలు పెరగడంతో పాటు కంటికి రెప్పలా కాపాడుకునే బేబి కూడా ఉండటంతో మరింత జాగ్రత్తగా ఉండాల్సిన అవసరం ఎంతైనా ఉందంటోంది. ఆన్ సెట్స్‌లో ఎలాంటి సన్నివేశాలైనా చేయడానికి సిద్ధంగా లేను. నీల్ భూమ్మీదకు వచ్చి తర్వాత సినిమా...వ్యక్తిగత జీవితాన్ని చూసే విధానం పూర్తిగా మారిపోయింది. ఇబ్బంది కలిగించే పాత్రల జోలికి అస్సలు వెళ్లడం లేదు. ప్రతీ చిన్న పని కూడా ఎంతో ఆలోచించి చేస్తున్నా. ఈ క్రమంలో నాలో ఓపిక పెరుగు తుంది. ఇతరుల పట్ల సానుభూతి కూడా పెరుగుతుంది. ఇలాంటివి నా కుటుంబంపై ఎలాంటి ప్రతికూలత చూపిస్తుందా? అని సీరియస్ గా ఆలోచన చేస్తున్నా. అందుకే వీలైనంత వరకూ సాహసాలకు దూరంగా ఉండాలనుకున్నా' అని తెలిపింది. అంటే కాజల్ ముందుకు సాహసో పోతమైన కథలు, సన్నివేశాలు వెళ్తే మాత్రం అలాంటి వాటిలో నటించడానికి ఎంత మాత్రం ఛాన్స్ లేదని తెలుస్తోంది. వీలైనంత వరకూ కంఫర్ట్ జోన్‌లోనే సినిమాలు చేసే అవకాశం ఉంది. సీనియర్ హీరో లతో సినిమాలంటే పెద్దగా సాహసాలు కూడా ఉండవు. ఇండస్ట్రీలో ఉన్న సీనియర్లు అంతా 60 ఏళ్లు పైబడిన హీరోలే. వాళ్లతో దర్శకులు ఎలాగూ సాహసాలు చేయించరు. వాళ్లతో నటించే హీరోయిన్లకు సౌకర్యంగానే ఉంటుంది.

# రాక్షసకు బ్రేక్

రణ్‌వీర్‌తో ప్రశాంత్‌వర్మ కొన్ని రోజులుగా ఇండస్ట్రీలో చర్చనీయాంశంగా మారిన ..ప్రశాంత్ వర్మ దర్శకత్వంలో రణ్‌వీర్ సింగ్ హీరోగా తెరకెక్కనున్న 'రాక్షస' ఆగిపోయింది. మైత్రీ మూవీస్ మేకర్స్‌పై రానున్న ఈ చిత్రంపై తాజాగా టీమ్ అధికారిక నోట్ విడుదల చేసింది. ప్రస్తుతానికి వాయిదా పడిందని.. భవిష్యత్తులో వీళ్లిద్దరూ కలిసి పనిచేయనున్నట్లు తెలిపింది.దీని గురించి ప్రశాంత్ వర్మ మాట్లాడుతూ.. 'రణ్‌వీర్ లాంటి ఎనర్జిటిక్ హీరో దొరకడం చాలా కష్టం. ఎంతో టాలెంటెడ్. భవిష్యత్తులో ఆయనతో కలిసి వర్క్ చేస్తాను' అన్నారు.





రణ్‌వీర్ స్పందిస్తూ.. 'ప్రశాంత్ ఆలోచనలు మరోస్థాయిలో ఉంటాయి. మేమిద్దరం కలిసి ప్రాజెక్ట్ చేయాలని చర్చించాం. ఫ్యూచర్‌లో తప్పకుండా చేస్తాం' అన్నారు. మైథలాజికల్ టచ్ ఉన్న పీరియాడికల్ డ్రామాగా రూ.200కోట్లతో పాన్ ఇండియా స్థాయిలో దీన్ని తెరకెక్కించాలని మేకర్స్ భావించిన సంగతి తెలిసిందే. అయితే ఈ చిత్రం ఎందుకు వాయిదా పడిందనే దానిపై స్పష్టత రావాల్సి ఉంది. క్రియేటివ్ డిఫరెన్సెస్ వల్ల ఆగిపోయిందనే రూమర్స్‌ను టీమ్ ఇటీవలే ఖండించడం గమనార్హం.ఇక ప్రస్తుతం ప్రశాంత్ వర్మ 'జై హనుమాన్'తో బిజీగా ఉన్నారు. ఈ ఏడాది ఘన విజయం సాధించిన 'హను-మాన్' కు సీక్వెల్‌గా ఇది రానుంది.'హను-మాన్' కంటే వందరెట్లు భారీ స్థాయిలో 'జై హనుమాన్' ఉండనుంది. దీని కంటే ముందు 'అధీర', 'మహాకాళి' అని రెండు ప్రాజెక్ట్‌లతో పలకరించనున్నారు.



మొగల్రాజపురంలోని పటమట వారి వీధిలో గత మూడు రోజులుగా ఈ ప్రాంతంలో తాగునీటికి ఫిర్యాదులు వస్తున్న కారణంతో పైపులైన్లను మరమ్మతులు చేస్తున్న మున్సిపల్ కార్మికులు

ఆంధ్రపత్రిక ఫొటోలు: సిహెచ్.విజయభాస్కర్




Printed and Published by KANCHARLA RAMAIAH on behalf of Nageswara Rao Estates Private Limited,Printed at Jagati Publications Limited, Sakshi Press, SY.No.481, Phase-2, Jawahar Autonagar, Vijayawada-520007 Andhra Pradesh, and Published from D.NO.29-28-34, Dasari vari street, Suryaraopeta,Vijayawada-520002, KRISHNA DISTRICT-ANDHRA PRADESH, Editor : KANCHARLA RAMAIAH. Excutive editor V.VIJAYALAKSHMI. RNI no. 10721/65 Mobile:9849998069, Email:andhrapatrikadaily@gmail.com